పద్నాలుగు వందల
నలభై రెండు నిమిషాలు
రూ॥100/- పేజీలు:96



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★


'కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేద్దాం రండి'
మహిళా తేజం ఆరుట్ల కమలాదేవి
రజాకార్లను ఎదిరించిన యోధులు మొగిలయ్య గౌడ్
లోపలి పేజీల్లో

సంపుటి 27, సంచిక: 194 | బుధవారం | 01-01-2025 | హైదరాబాద్    Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar    పేజీలు: 12 | వెల రూ. 5.00



## ఈనెల 4న కేబినేట్

ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 2025 జనవరి 4వ తేదీన సా యంత్రం 4 గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో జర గనుంది. సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు. సమావేశంలో కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూమిలేని తరువాయి 2లో

## శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ప్రజాపక్షం' నూతన సంవత్సర శుభాకాంక్షలు

## సెలవు

నూతన సంవత్సరం సందర్భంగా 'ప్రజాపక్షం' కార్యాలయానికి బుధవారం సెలవు. గురువారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.

- ఎడిటర్

## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల
# పునర్వ్యవస్థీకరణ



- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- మొదటి దశలో నాలుగు జిల్లాల్లో నిర్మాణం
- గచ్చిబౌలిలో మోడల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శ కంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు సబ్‌రిజి స్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరిస్తున్నా మని( రీఆర్గనైజేషన్) రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిఎస్ఆర్ నిధులతో కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని ప్రకటిం చారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చేవారు గంటల తర బడి చెట్ల కింద వేచి చూసే పరిస్థితి లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని, ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురామరెడ్డితో కలిసి హైదరాబాద్ లోని సచివాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి పొంగులేటి మంగళ వారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావే శంలో రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగు లేటి శ్రీ నివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, వారికి మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయం గా సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్‌లను నిర్మించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాలు ఉండగా వాటిలో 37 కార్యాలయాలకు మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని, మిగిలిన వన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని వివరించారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మిస్తామన్నారు. మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందు కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజి స్ట్రార్ కార్యాలయం, మూడు సబ్‌రిజిస్ట్రార్ కార్యా లయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజి స్ట్రార్ కార్యాలయం తరువాయి 2లో



ఆస్ట్రేలియాలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి. భారత్ కంటే ఐదున్నర గంటల ముందే ఆ దేశంలో నూతన సంవత్సరం మొదలవుతుంది. కొత్త ఆశలతో సంబరంగా ఆస్ట్రేలియా ప్రజలు 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు.

# మళ్లీ హైడ్రా కొరడా

చెరువులో వెలసిన అక్రమ నిర్మాణాల కూల్చివేత

గచ్చిబౌలిలోని ఖాజాగూడ భగీరథమ్మ, తౌతానికుంట చెరువుల్లో సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

నోటీసులు ఇచ్చాకే కూల్చివేశాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్



ప్రజాపక్షం/హైదరాబాద్

నిబంధనలకు విరుద్ధంగా చెరువులో వెల సిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపించింది. అక్రమ నిర్మాణాల తొల గింపుతో అత్యంత విలువైన సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు రక్షించారు. గచ్చిబౌలిలోని ఖాజాగూడ భగీరథమ్మ, తౌతానికుంట చెరువుల్లోని అక్రమ నిర్మాణాలను మంగళవారం హైడ్రా కూల్చివేసింది. చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లోని అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లు పరిశీలనలో గుర్తించారు. ఖాజాగూడ తరువాయి 2లో



## ఫార్ములా ఈ-రేస్ కేసుపై
# తీర్పు రిజర్వు

తీర్పు వెలువరించే వరకు కెటిఆర్‌ను అరెస్టు చేయొద్దు : హైకోర్టు

గతంలోని మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన న్యాయమూర్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

ఫార్ములా ఈ-రేసు అక్రమాలపై ఎసిబి నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు (కెటిఆర్) వేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. మంగళవారం హైకోర్టులో ఇరు పక్షాల వాదనలు సుదీర్ఘంగా జరిగాయి. అనం తరం తీర్పును తరువాత వెలువరిస్తామని న్యాయ మూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ప్రకటించారు. తీర్పు వెలువడే వరకు పిటిషనర్ కేటీఆర్‌ను అరెస్టు చేయ రాదని ఎసిబిని ఆదేశించారు. ఈ మేరకు గతంలో వెలువడిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తు న్నట్లు ప్రకటించారు. ఎసిబి దర్యాప్తును కొనసా గించవచ్చు. ఆ దర్యాప్తునకు కెటిఆర్ సహకరిం చాలి. అంతేకాకుండా తన వద్ద ఉన్న పత్రాలను ఎసిబికి అందజేయాలి. అని గతంలోని మధ్యం తర ఉత్తర్వులను కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

**వ్యక్తిగత, రాజకీయ కక్షసాధింపు-దవే**

పిటిషనర్ కెటిఆర్ తరఫును సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదిస్తూ, కెటిఆర్‌పై కేసు నమోదు చేయడం రాజకీయ విభేదాలతోపాటు వ్యక్తిగత కక్షసాధింపు చర్యగా అభివర్ణించారు. కెటిఆర్‌పై కేసు నమోదు చేయడానికి ఎలాంటి కారణాలు లేవన్నారు. డిసెంబర్ 18న ఫిర్యాదు చేస్తే ఏ ప్రాథమిక విచారణ చేయకుండానే వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారన్నారు. పిటిష నర్ ఆర్థిక ప్రయోజనం పొందినట్లుగా ఆరోపణలు లేవన్నారు. ఫార్ముల రేస్ నిమిత్తం ప్రభుత్వం, ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య తరువాయి 12లో

# డల్లేవాల్ వైద్యానికి 'ఓకే'

పంజాబ్ ప్రభుత్వ అభ్యర్థన పిటిషన్‌పై మరో 3రోజుల గడువు పొడిగింపునకు 'సుప్రీం' సమ్మతి

2025 జనవరి 2నాటికి తదుపరి విచారణ వాయిదా

కేంద్రం చర్చలకు ఆహ్వానిస్తే వైద్యానికి డల్లేవాల్ రెడీ అని పంజాబ్ ఎజి గుర్మిందర్‌సింగ్ వెల్లడి



**న్యూఢిల్లీ :** రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం నెలరోజులకు పైగా నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న రైతునాయకుడు జగ్‌జిత్‌సింగ్ డల్లేవాల్‌కు వైద్య సహాయం అందించేందుకు అంగీకరించి నట్లు పంజాబ్ ప్రభుత్వం మంగళవారం సుప్రీం కోర్టుకు తెలిపింది.సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, సుధాంశు ధులియాతో కూడిన వెకేషన్ బెంచ్ డిసెంబరు 20న సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేసేందుకు పంజాబ్ ప్రభుత్వం అదనంగా కోరిన మరో మూడు రోజుల గడువు కోరుతూ దాఖలుచేసిన అభ్యర్థన పిటిషన్‌ను పరిగణనలోనికి తీసుకుని సమ్మతించింది. జనవరి 2నాటికి తదుపరి విచార ణను వాయిదా వేస్తూ పంజాబ్ ప్రభుత్వానికి గడు వును ఆమోదించింది. 'సంధానకర్తల ప్రకారం.. రైతులు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన ప్రతిపాదన లపై ఆహ్వానం వస్తే తరువాయి 2లో



కన్యాకుమారిలోని వివేకానంద మెమోరియల్ నుండి తిరువళ్లువార్ భారీ విగ్రహం వరకు 77 మీటర్ల పొడవైన దేశంలోనే తొలి గ్లాస్ బ్రిడ్జ్‌ను మంగళవారం నాడు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ ప్రారంభించారు.

05



బిజెపి పాలిత రాష్ట్రాల్లో
# కుల దురహంకార దాడులు

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శ

**న్యూఢిల్లీ:** కేంద్రంలోనూ, బిజెపి పాలిత రాష్ట్రా ల్లోనూ 'మనువాదం' వల్ల సమాజంలోని పేదలు, అణగారిన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ఆరోపించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానించారని, బిజెపి పాలిత రాష్ట్రాలలో కూడా అణగారిన ప్రజల పట్ల అదే మనస్తత్వం పునరావతమవుతోం దని ఖర్గే విమర్శించారు. గత రెండు రోజుల్లో మధ్యప్రదేశ్‌లోని దేవాస్‌లో పోలీసు కస్టడీలో ఒక దళిత యువకుడిని హత్య చేశారని, ఒడిశాలోని బాలాసోర్‌లో గిరిజన మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారని పేర్కొన్నారు. 'హర్యానాలోని భివానీలో బిఎ పరీక్ష ఫీజు చెల్లించలేక ఒక దళిత బాలిక ఆత్మహత్య చేసుకోవలసి వచ్చింది. మహారాష్ట్ర లోని పాల్ఘర్‌లో గిరిజన గర్భిణీ ఐసియు కోసం 100 కిలోమీటర్లు ప్రయాణించి మరణించింది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో కులపరమైన దాడుల కారణంగా మూడు తరువాయి 12లో

2024లో రూ.77.66 లక్షలకోట్లు లాభపడిన ఇన్వేస్టర్లు 12



యెమెన్‌లో భారతీయ నర్సుకు మరణదండన 2

## ఆధునిక యుగంలో
# పెడధోరణులు



దారితప్పుతున్న విద్యార్థులు, యువత

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి

నానాటికీ పెరిగిపోతున్న సాంకేతిక యుగంలో అదే స్థాయిలో ఈనాటి ఆధునిక యుగంలో యువత, విద్యార్థులు పెడతోవ పడుతున్నారు. ప్రభుత్వంతో పాటు సమాజం, పరిసర ప్రాంతాలు, స్నేహితులు, బంధువులు, తోటి విద్యా ర్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తీరుతోనే నేటి తరం విద్యార్థులు దారి తప్పుతుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఏజాజ్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడికి తాను పనిచేసే పాఠశాల తరగతి గదిలో విద్యా ర్థుల మధ్య జరిగిన కొట్లాటను అడ్డుకోవడమే తన ప్రాణానికి ముప్పుగా మారింది. ఈ వార్త ఉపా ధ్యాయ లోకంలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి విద్యార్థుల మధ్య గొడవలు, ఘర్షణలు, కొట్లాటలు జరుగుతున్న బడులు చాలా ఉన్నవి. ఇటువంటి బడుల్లో పనిచేస్తున్న పంతుళ్ళ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇప్పటికే చాలా మంది పంతుళ్ళు తీవ్ర అనారోగ్యాలకు గురై వైద్య చికిత్సలు పొందుతున్నారు.

**క్రమశిక్షణను పాటించని విద్యార్థులు..**

నేటి తరం వారిలో చాలా మంది విద్యార్థులు క్రమ శిక్షణను పాటించడం లేదు. బడులకు సంబంధిం చిన నియమ, నిబంధనలను పాటించకుండా ఎదు రుతిరుగుతున్నారు. ప్రధానంగా కటింగ్ విష యంలో విద్యార్థులు బడుల్లో పనిచేసే పంతుళ్ళ సూచనలను పట్టించుకోవడం లేదు. ఈ కటింగ్ విషయంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదం డ్రులు కూడా తరువాయి 2లో



హైదరాబాద్ నాగోల్‌లోని గిరిప్రసాద్ భవన్‌పై నవచేతన విజ్ఞాన సమితి ఏర్పాటు చేసిన సోలార్ పలకలను ప్రారంభించిన విజ్ఞాన సమితి గవర్నింగ్ బాడీ సభ్యులు

# యెమెన్‌లో భారతీయ నర్సుకు మరణదండన

## శిక్ష అమలు వాయిదాకు భారత్ యత్నాలు



**సనా :** దక్షిణ అరేబియా ప్రాంత దేశం యెమెన్‌లో ఒక భారతీయ నర్సు నిమిషా ప్రియాకు మరణశిక్ష విధించారు. 36 ఏళ్ళ వయసుగల ప్రియా కేరళ పాలక్కాడ్‌కు చెందిన శిక్షణ పొందిన నర్సు. అనేక సంవత్సరాలుగా ఆమె యెమెన్ లోని పలు ప్రైవేటు ఆసుపత్రులలో నర్సుగా పని చేస్తున్నారు. 2014లో ఆమె భర్త, అతిచిన్న వయసు గల కుమార్తె ఇద్దరూ భారత్ సందర్శనకు వచ్చారు. అదేసమయంలో యెమెన్‌లో అంతర్యుద్ధం ప్రారంభం కావడంతో వారిద్దరు తిరిగి యెమెన్‌కు వెళ్ళలేకపోయారు. మృతుడు మెహ్దీ మద్దతుతో ప్రియా యెమెన్‌లో ఒక క్లినిక్ ప్రారంభించారు. నెలరోజుల సెలవుల కోసం 2015లో ప్రియా భారత్‌కు వచ్చినప్పుడు మెహ్దీకూడా వెంట వచ్చాడు. ఆమె ఫోటోలు మార్ఫింగ్ చేసి తనే భర్తనని ప్రకటించుకుని ఆమె డబ్బంతా కాజేశాడు. ఆమెను తీవ్రంగా కొట్టి హింసించేవాడు. ప్రియా యెమెన్‌లో పోలీసులను ఆశ్రయించినా గానీ ఆమెకు న్యాయం జరగలేదు సరికదా, ఆమెనే పోలీసులు అరెస్టు చేశారన్నది వార్తాసంస్థల కథనాలు. ప్రియాకు మరణశిక్ష విధించాలని యెమెన్ న్యాయస్థానం నిర్ణ యంతో ఆమె కుటుంబం దిగ్భ్రాంతిలో, విషాదంలో మునిగిపోయింది. 2017లో యెమెన్ జాతీయుడి మృతికి ఆమె కారణమని నిర్ధారించారు. యెమెన్ జాతీయుడు తలాల్ అబ్దో మహ్దీ మరణానికి నర్సు కారణమని చెప్పినపన్పటికి ఆ దేశంలో దీనిని హత్యగా పరిగణిస్తారు. ఆమెను నెల రోజుల వ్యవధిలో ఉరి తీయాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై భారత ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ మరణశిక్ష గురించి తమకు ముందుగానే తెలుసుననీ, ఐతే ఆమె మరణ శిక్షను వాయిదా వేసేందుకు శాయశక్తులా ప్రయత్నాలు చేస్తామని స్పష్టం చేసింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతి నిధి రణధీర్ జైస్వాల్ ఈ ప్రకటన విడుదల చేశారు. ప్రియా కుటుంబ సభ్యుల మనోవేదనను తాము అర్థం చేసుకున్నామని, అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి సరైన దౌత్య మార్గాలను ఎంచుకుని ఒక పరిష్కారానికి యోచిస్తామని జైస్వాల్ చెప్పారు. కాగా నిమిషా ప్రియా తల్లి ప్రేరణ్ కుమారి 2024లోనే యెమెన్‌కు చేరుకుని తన కుమార్తెను కనీసం మరణ శిక్ష నుండైనా కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రియా ఎంతో కష్టపడి కూడబెట్టిన సొమ్మును మృతుడు తలాల్ అబ్దో మహ్దీ కుటుంబం కాజేసింది. ఈ విషయంలో కేసు వాపసుకు రాజీ ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో 2023లో ప్రియా కుటుంబం యెమెన్‌లో అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్ర యించింది. అక్కడి సుప్రీంకోర్టు కూడా క్షమాభిక్ష పెట్టి శిక్ష తగ్గించేందుకు తిరస్కరించడంతో ప్రియాకు నెలరోజుల వ్యవధిలో ఉరిశిక్ష అమలు చేయాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# యుఎస్ ట్రెజరీపై చైనా సైబర్ దాడి!

## అమెరికా ఆరోపణలకు ఖండన



**వాషింగ్టన్ :** అమెరికా ప్రభుత్వ ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌పై చైనా ప్రభుత్వం మద్దతుతో సైబర్ నేరగాళ్ళు దాడులు చేశారని, తమ సమాచారాన్ని తస్కరించారని వైట్‌హౌస్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఐతే ఈ ఆరోపణలను అమెరికా రాజధానిలో ఉన్న చైనా దౌత్య కార్యాలయం వెంటనే ఖండించింది. కానీ వాషింగ్టన్ అధికారులు మాత్రం, చైనా ప్రభుత్వం మద్దతుతో సైబర్ నేరగాళ్ళు తమ వర్క్ స్టేషన్లలోకి చొచ్చుకు వచ్చారని, రహస్యాలను ఛేదించి, కీలక పత్రాలను తస్కరించారని, దీనిపై ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు తెలియజేశామని అమెరికా ఉన్నతాధికారులు తెలియజేశారు. దీనిని అమెరికాలో ''అతి పెద్ద సంఘటన'' పరిగణించిన ఉన్నతాధికారులు కాంగ్రెస్ ఉభయ సభల్లో ఉన్న సభ్యులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ సైబర్ నేరగాళ్ళ దాడి తీవ్రత ఏ స్థాయిలో ఉందో తెలుసుకునేందుకు, అంచనాలు వేసేందుకు ఎఫ్‌బిఐ, ఇతర ఏజన్సీలతో కలిసి దర్యాప్తు ప్రారంభించినట్లు వైట్‌హౌస్ అధికారులు తెలియజేశారు. చైనా ప్రభుత్వ మద్దతుతోనే సైబర్ నేరగాళ్ళు ఈ దాడి చేశారనీ, ఇటీవలికాలంలో చైనా సైబర్ నేరగాళ్ళ దాడులు, వారి జోక్యం విపరీతంగా పెరిగిపోయాయని ఆ లేఖలో చట్టసభ సభ్యుల దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువచ్చారు. ఎంతమేరకు ఈ నేరగాళ్ళు ట్రెజరీ రహస్యాలను చేజిక్కించుకున్నారో పరిశీలిస్తున్నామని చెప్పారు.

దీనిపై చైనా ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ఈ విషయంలో తమ జోక్యం ఎంతమాత్రం లేదని, ఇప్పటికే తాము పదే పదే స్పష్టత ఇచ్చామని చైనా విదేశాంగమంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ చెప్పారు. దీనిని ''అతిపెద్ద ఘటన''గా అమెరికా పేర్కొంటున్నదని, కానీ ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని ఆమె స్పష్టం చేశారు. ప్రపంచంలో సైబర్ దాడులు ఏ రూపంలో జరిగినా, ఎక్కడ జరిగినా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని తమ వైఖరి అనేకసార్లు వెల్లడించామని గుర్తు చేశారు.

# 339 మంది ఖైదీలను ఇచ్చిపుచ్చుకున్న ఉక్రేన్–రష్యా



## యుద్ధానికి 1,041 రోజులు పూర్తి

**కీవ్ :** ఉక్రేన్ – రష్యా మధ్య యుద్ధం ప్రారంభమై 2024 డిసెంబరు 31వ తేదీ నాటికి 1,041 రోజులు పూర్తయ్యాయి. 2025 జనవరి ఒకటో తేదీ కొత్త సంవత్సరం ప్రారంభం కావడానికి ముందుగా ఈ రెండు దేశాలూ దాదాపు 339 మంది ఖైదీలను ఇచ్చిపుచ్చుకున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్యవర్తిత్వం ద్వారా ఉక్రేన్‌కు 189 మంది ఖైదీలను రష్యా అప్పగించింది. ఉక్రేన్ కూడా రష్యాకు 150 మంది ఖైదీలను అప్పగించిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అదేవిధంగా ఉక్రేన్‌కు చెందిన 189 మంది ఖైదీలు తిరిగి తమ దేశానికి చేరుకున్నారని ఉక్రేన్ అధ్యక్షుడు వ్లదమీర్ జెలెన్స్కీ మంగళ వారం ప్రకటించారు. అదేవిధంగా సోమవారం రాత్రి ఉక్రేన్ డ్రోన్లతో దాడులు చేసిందని, మొత్తం 68 డ్రోన్లను కూల్చివేశామని, వీటిల్లో పది డ్రోన్లను స్మోలెన్స్క్ రీజియన్‌లో తమ సైన్యం కూల్చివేసిందని రష్యా రక్షణశాఖ చెప్పింది.

ప్రపంచం

# చైనాలో కొత్త కౌంటీగా అక్సాయ్‌చిన్

స్పందన లేని కేంద్ర ప్రభుత్వం

**బీజింగ్ :** భారతదేశ సరిహద్దుల్లో చైనా రెండు కొత్త కౌంటీలను సృష్టించింది. వీటిలో ఒకటి హెయాన్ కౌంటీ, మరొకటి హెకాంగ్ కౌంటీ. ఈ కౌంటీల ఆవిర్భావానికి చైనా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీలు ఆమోదముద్ర వేశాయి. వాయువ్య చైనా గ్జిన్‌జియాంగ్ ఉగర్ అటానమస్ రీజియన్‌లో కొత్తగా రెండు కౌంటీలను సృష్టించినట్లు చైనా ప్రకటించింది. ఐదు సంవత్సరాల తర్వాత పది రోజుల క్రితం మొదటి సారి భారత్–చైనా ప్రతినిధులు సరిహద్దుల సమస్యపై సంప్రదింపులు ప్రారంభించిన తదుపరి ఈ కొత్త కౌంటీ ఆవిర్భావాన్ని చైనా ప్రకటించింది. ఇకమీదట హెయాన్, హెకాంగ్ కౌంటీలలో ఎన్నికలు కూడా జరుగుతాయి. భారతదేశానికి చెందిన ఆక్సాయ్‌చిన్ ప్రాంతానికి హెయాన్ కౌంటీగా చైనా నామకరణం చేసింది. మొత్తం 38,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని చైనా ఆక్రమించిందని భారత్ ఆరోపిస్తున్నది. ఈ కొత్త కౌంటీ ఆవిర్భావంపై భారత ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందనా లేదు. 2024 డిసెంబరు నెలారంభంలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ బీజింగ్‌లో 23వ విడత సరిహద్దు సమస్యలపై చర్చలు జరిపారు.





# ఇక యోల్ అరెస్టే : విచారణకు ధర్మాసనం రెడీ

**సియోల్ :** దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అరెస్టు చేయాలని ఆ దేశ న్యాయస్థానం వారెంటు జారీ చేసింది. దీంతో ఇక ఆయన అరెస్టు మాత్రమే మిగిలింది. తొమ్మిది మంది న్యాయమూర్తులతో యోల్‌పై వచ్చిన ఆరోపణలను విచారణ చేయాలని 65 శాతం ప్రజలు అభిప్రాయపడుతున్నారని సర్వే నివేదిక పేర్కొంది. ప్రస్తుతం న్యాయస్థానంలో ఆరుగురు న్యాయమూర్తుల ధర్మాసనం మాత్రమే ఉంది. దీంతో తాత్కాలిక అధ్యక్షుడు ఛోయి శాంగ్ మోక్ మంగళవారం కొత్తగా ఇద్దరు న్యాయ మూర్తులను నియమించారు. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ కొరియా ప్రతిపాదించిన న్యాయమూర్తి జియోంగ్ గై సియోన్‌ను, అధికార పీపుల్స్ పవర్ పార్టీ ప్రతిపాదించిన న్యాయమూర్తి ఛో హాంగ్ ఛాన్‌ను తాత్కాలిక అధ్యక్షుడు ధర్మా సనంలో సభ్యులుగా నియమించారు. మూడో న్యాయ మూర్తిని నియమించకుండా పెండింగ్‌లో ఉంచారు. దేశంలో రాజకీయ అనిశ్చితిని, సామా జిక కల్లోలాన్నీ నివారించేందుకే తాను వెంటనే ఈ న్యాయమూర్తుల నియామకం చేశారని ఛోయి శాంగ్ మోక్ చెప్పారు. మంత్రివర్గ సభ్యులు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నందువల్లనే మార్షల్ లా నాటకానికి తెర తీశారని 61 శాతం ప్రజలు అభిప్రాయపడినట్లు కొరియా టైమ్స్ పత్రిక పేర్కొంది.

న్యాయస్థానం ద్వారా యోల్‌ను శిక్షించే ప్రయత్నాలను వమ్ము చేసేందుకు అధికారపార్టీ సిద్ధపడింది. దర్యాప్తుకు సహకరించాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ యూన్ సుక్ యోల్ నిరాకరించడంతో దర్యాప్తు అధికారులు న్యాయస్థానాన్ని



ఆశ్రయించి అరెస్టుకు అనుమతించాలని కోరారు. డిసెంబరు మూడో తేదీన యూన్ సుక్ యోల్ దేశంలో విధించిన మార్షల్ లాపై తీవ్ర వ్యతిరేకత రావడంతో గంటల వ్యవధిలో ఆ ఉత్తర్వును వెనక్కు తీసుకున్నారు.

**విమాన మృతులకు స్మారకచిహ్నం**

దక్షిణ కొరియాలో గడచిన ఆదివారం (డిసెంబరు 29) జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన 179 మందికి ఒక స్మృతి చిహ్నం నిర్మిం చాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఘటన జరిగిన మూడు రోజులు దాటి పోయినప్పటికీ విమాన ప్రమాదం ఎందుకు జరిగిందనే విషయంపై ఎవరికీ స్పష్టత రాలేదు. నిర్ణీత ప్రకారం రన్‌వేపై విమానం దిగేముందుగానే అక్కడ దిగవద్దని, పక్షుల బెడద ఉందనీ సిగ్నల్ టవర్ నుండి ఆదేశాలు పైలట్‌కు వెళ్ళాయి. దాంతో సిగ్నల్ టవర్ అధికారులు సూచించిన విధంగానే పైలట్ ప్రత్యామ్నాయ రన్ వే దిగేందుకు ప్రయత్నం చేశారు. కానీ చక్రాలు తెరచుకోలేదు. దాంతో విమానం రన్ వేపై జారుకుంటూ నిప్పులు చిమ్ముకుంటూ దూసుకుపోయి డెడ్ ఎండ్‌లో ఉన్న గోడను ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో విమానం ఒక అగ్నిగోళంలాగా మండిపోయింది. కానీ ఇద్దరు పైలట్లు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. విమానంలో మొత్తం 181 మంది ఉండగా, 179 మంది మరణించారు. వీరిలో ఇప్పటివరకూ 141 మంది మృతదేహాలను గుర్తించారు.



# ఈనెల 4న కేబినేట్

(మొదటి పేజీ తరువాయి)

నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేల సహాయం, స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్ల కోసం డెడికేటెడ్ కమిషన్ నివేదిక, షెడ్యుల్డ్ కులాల (ఎస్‌సి) వర్గీకరణ, యాదగిరిగుట్ట ఆలయ బోర్డు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో సంతాప దినాలను ప్రకటించడం, ఆయనకు సంతాపం తెలియజేసేందుకు తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం వల్ల డిసెంబర్ 30వ తేదీన జరగాల్సిన మంత్రివర్గ సమావేశం జనవరి 4వ తేదీకి వాయిదా పడింది.

# మళ్లీ హైడ్రా కొరడా

(మొదటి పేజీ తరువాయి)



సర్వే నెంబరు 18 ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో తొమ్మిది ఎకరాలు, ఏడు గుంటల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. రెండు చెరువుల ఆక్రమణలు తొలగించి, 10 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు తనఖీలు జరిపారు. చెరువును పరిశీలించిన అనంతరం అక్రమంగా నిర్మించారని నిర్ధారించిన అనంతరం 20కి పైగా దుకాణాలను తొలగించామని అధికారులు ప్రకటించారు. కూల్చివేతల నేపథ్యంలో స్థానికంగా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలు కూల్చేయడంపై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత తక్కువ సమయంలో ఎలా ఖాళీ చేయాలని ప్రశ్నించారు. భగీరథమ్మ, తౌతానికుంట చెరువుల్లోని అక్రమ నిర్మాణాలు కూల్చివేతలపై హైడ్రా స్పందించింది. నోటీసులు ఇచ్చాక కూల్చివేతలు జరిపినట్లు స్పష్టం చేసింది. ఆ రెండు చెరువుల్లోని 10 అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం ద్వారా 10 ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నట్లు హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ వెల్లడించారు.

# పునర్ వ్యవస్థీకరణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్మిస్తున్నామని, ఈ నెలలోనే దీనికి శంఖుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మోడల్‌గా ఉంటుందన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారా హిల్స్, ఎస్‌ఆర్ నగర్, గోల్కొండ మూడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్ పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించాలని నిర్ణయించామన్నారు.

మొదటి దశలో నిర్మించే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు కనీసం మూడు ఎకరాల్లో ఉంటుందని, పది నుండి పదిహేను వేల చదరపు గజాలలో భవన నిర్మాణం ఉంటుందని, ఇందులో వెయిటింగ్ హాలు, తాగునీటి సదుపాయము, విశాలమైన పార్కింగ్ వంటి వసతులు ప్రధానంగా ఉండేలా డిజైన్ రూపొందించాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు.

**అవినీతిని నిర్మూలించేందుకు సాంకేతికతను విరివిగా వాడండి**

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్‌వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సమర్థవంతమైన సేవలు లభిస్తాయి. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడంతో పాటు పర్యవేక్షణ సులభమవుతుందని, అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందని చెప్పారు.

# పూర్తయిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్

**2200 కిలోమీటర్ల పైపులైన్‌లు**

**1.75 లక్షల మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు**

**అధికారులు, సిబ్బందికి సిఎం రేవంత్ రెడ్డి అభినందన**

**మరో 90 రోజులు డ్రైవ్ పొడిగించాలని ఆదేశం**

**సమష్టి కృషి వల్లే మంచి ఫలితాలు జలమండలి ఎం.డి. అశోక్ రెడ్డి**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్, ఇంకుడు గుంతల నిర్మాణమే లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజులు స్పెషల్ డ్రైవ్ మంగళవారంతో పూర్తయింది. గాంధీ జయంతిన రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ డ్రైవ్ ప్రారంభమైంది. అప్పటి నుంచి మంగళవారం వరకు నగరంలోని ప్రాంతాల్లో నిర్విరామంగా డీసిల్టింగ్ పనులు నిర్వహించారు. ఫలితంగా ఇప్పటి వరకు ఈ డ్రైవ్ ద్వారా 17050 ప్రాంతాల్లో 2,200 కిలోమీటర్ల సీవరేజ్ పైపులైన్, 1.75 లక్షల మ్యాన్ హోళ్లలో డీసిల్టింగ్ పనులు పూర్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఫలితంగా రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు 30 శాతానికి తగ్గాయి. ఈ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కావడంతో సిఎం రేవంత్ రెడ్డి జలమండలి అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ 90 రోజుల్లో మంచి ఫలితాలు రావడంతో ఈ డ్రైవ్‌ను మరో 90 రోజులు పొడిగించాలని ఆదేశించారు. ఇదే ఊపును రానున్న రోజుల్లో కొనసాగించి, మిగిలిన పైపులైన్లు, మ్యాన్ హోళ్లలో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం నాటికి సీవరేజ్ పైపులైన్లు, మ్యాన్ హోళ్లలో వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు.

**సమష్టి కష్టంతో స్పెషల్ డ్రైవ్ విజయవంతం : ఎం.డి. అశోక్ రెడ్డి**

ఈ సందర్భంగా ఎం.డి. అశోక్ రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ విజయవంతం కావడంలో జలమండలి అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందని అభినందించారు. అందరి సమష్టి కష్టం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ డ్రైవ్‌పై సిఎం నుంచి ప్రశంసలు రావడం హర్షణీయమన్నారు. రాబోయే రోజుల్లో ఇంతకు మించి సామర్థ్యంతో కష్టపడతామని తెలిపారు.

**రోజూ వారీ పర్యవేక్షణకు డాష్ బోర్డ్**

స్పెషల్ డ్రైవ్ పనులను రోజూవారీగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక డాష్ బోర్డ్ ఏర్పాటు చేశారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో, కలుషిత నీరు, రోడ్లపై సిల్ట్ తదితర వాటిపై ఎంసిసికి వచ్చే ఫిర్యాదులను ఆయా క్యాన్ నెంబర్లను జిపిఎస్ ఆధారంగా గూగుల్ మ్యాప్‌లో నమోదు చేశారు. ఈ నమోదు ఒక్కో ప్రాంతంలో ఎన్ని సార్లు ఫిర్యాదులు అందినవి, ఎన్నిసార్లు పరిష్కరించిన వివరాలను ఆ మ్యాప్‌లో ఒక బబుల్ (బుడగ)లా కనిపించేలాగా ఏర్పాటు చేశారు. వచ్చిన ఫిర్యాదుల సంఖ్యకు అనుగుణంగా ఆ బబుల్ పరిమాణం మారేలా ఏర్పాటు చేశారు. దీని వల్ల సమస్య తీవ్రతను బట్టి దాన్ని పరిష్కరించారు. ఈ డాష్ బోర్డును ఇప్పటి వరకు శుభ్రం చేసిన పైపు లైన్ల పొడవు, మ్యాన్ హోళ్ల సంఖ్య వివరాలు ఫొటోలతో సహా అప్‌లోడ్ చేసేలా రూపకల్పన చేశానరు. సిల్ట్ కార్టింగ్ వాహనాలు తిరిగే ప్రాంతాలు జిపిఎస్ సహకారంతో తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ఎక్కడైనా కొత్త పైపులైన్ల నిర్మాణ ప్రతిపాదనను సైతం నమోదు చేసేలా రూపొందించడం విశేషం. అన్ని రకాల రిపోర్టులను తయారు చేసి, వాటిని విశ్లేషించుకునే సౌకర్యం సైతం కల్పించారు.

**మూడేళ్ల ఫిర్యాదుల విశ్లేషణ..**

ఈ స్పెషల్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేసేందుకు గత మూడేళ్లలో వచ్చిన సీవరేజ్ ఫిర్యాదులను విశ్లేషించారు. ప్రధానంగా వినియోగదారుల ఇళ్లల్లో చోకేజీ, రోడ్లపై సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యలను గుర్తించారు. రోజూ వచ్చే ఫిర్యాదుల్లో 60 శాతం ఇవే రావడంతో వాటిపై దృష్టి సారించారు. దీంతో త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు వీలైందని అధికారులు తెలిపారు.

# డల్లేవాల్ వైద్యానికి 'ఓకే'

(మొదటి పేజీ తరువాయి)

కోరుకున్న విధంగా వైద్యం పొందడానికి రైతునాయకుడు డల్లేవాల్ సిద్ధంగా ఉన్నారు' అని పంజాబ్ అడ్వకేట్ జనరల్ (ఎజి)గుర్మీందర్ సింగ్ అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం మరి కొంత సమయం తీసుకుంటున్నదని, అందుకు అనుగుణంగా సానుకూలంగా పని చేస్తుందని అడ్వకేట్ జనరల్ చెప్పారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ 'చర్చలు లేదా మీ శాంతిభద్రతలకు సంబంధించి ఏమి జరుగుతుందనేది మేం వ్యాఖ్యానించం. ఒకవేళ ఏదైనా జరిగితే ఇరు పక్షాలకు, సంబంధిత వాటాదారులు అందరికీ ఆమోదయోగ్యమైనది, మేము సమానంగా సంతోషిస్తాం. ప్రస్తుతానికి మీకు మరింత సమయం కావాలంటే మేం మా ఆదేశాలను పాటించడం గురించి మాత్రమే మేము ఆందోళన చెందుతున్నాం' అని తెలిపింది. ఈ దశలో చర్చలపై ఎలాంటివ్యాఖ్యలు చేయకూడదన్న అంశంపై ధర్మాసనంతో ఏకీభవించిన పంజాబ్ అడ్వకేట్ జనరల్ గుర్మీందర్‌సింగ్ మాట్లాడుతూ ఈ దశలో కొంత సమయం కావాలని కోరా రు. కేంద్ర ప్రభుత్వం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ సింగ్ మాట్లాడుతూ 'ఈ అంశంపై తనకు ఎలాంటి ఆదేశాలు లేవు' అని స్పష్టం చేశారు. రైతులతో చర్చలు జరపడం ద్వారా న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా జోక్యంచేసుకునేవారు, సంధానకర్తలు ప్రయత్నించారని అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ తెలియజేశారు. అదనంగా ప్రభుత్వం నిరసన ప్రదేశంలో 7,000 మంది సిబ్బందిని మోహరింపజేసిందన్నారు. కానీ, డిసెంబరు 30న రైతు సంఘాలు ఇచ్చిన పంజాబ్ బంద్ పిలుపును అడ్డుకునేందుకు ప్రభుత్వం రహస్యంగా ఎన్నో ప్రయత్నాలు చేసిందన్నారు. బెంచ్ సమర్పణలను రికార్డు చేసింది. రైతునేత డల్లేవాల్‌ను హాస్పిటల్‌కు మార్చడంపై తన ఆర్డర్‌ను పాటించడానికి కేసు విచారణను 2025 జనవరి 2నాటికి వాయిదా వేసింది. 'కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించడానికి మరికొంత సమయం ఇవ్వాలన్న పంజాబ్ ప్రభుత్వ అభ్యర్థనను అంగీకరించడానికి మేము మొగ్గు చూపుతున్నాం' అని ధర్మాసనం తెలిపింది. పంజాబ్ ప్రభుత్వ కార్యదర్శి, పంజాబ్ డైరెక్టర జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) ఇరువురూ విచారణ సందర్భంగా వర్చువల్‌గా హాజరుకావాలని బెంచ్ ఆదేశించింది. డిసెంబరు 20న రైతునాయకుడు డల్లేవాల్ ఆసుపత్రిలో చేరడంపై నిర్ణయం తీసుకునే బాధ్యతను సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వ అధికారులు, వైద్యులపై ఉంచింది. డిసెంబరు 28న పంజాబ్ ప్రభుత్వం డల్లేవాల్‌ను ఆసుపత్రిలో చేర్పించనందుకు సుప్రీంకోర్టు మండిపడింది. రైతు నాయకుడు జగ్‌జిత్‌సింగ్ డల్లేవాల్‌కు వైద్యచికిత్స అందకుండా అడ్డుపడుతూ ఆందోళన చేస్తున్న నాయకుల ఉద్దేశంపై అనుమానాలు వ్యక్తం చేసింది. అయితే పరిస్థితి దిగజారడానికి అనుమతించినందుకు, పరిస్థితిని అదుపుచేయడానికి తగినంతగా కృషిచేయక పోయినందుకు సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వాన్ని తప్పు పట్టింది. ఆమరణనిరాహారదీక్ష చేస్తున్న రైతు నాయకుడు డల్లేవాల్‌ను ఆసుపత్రికి తరలించకుండా రైతులు తమను చుట్టుముట్టి నిరసన తెలుపడం ద్వారా వారి నుంచి భారీ ప్రతిఘటన ఎదురైందని పంజాబ్ ప్రభుత్వం ధర్మాసనానికి విన్నవించింది.

# పెడధోరణులు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే దారిలో పయనిస్తున్నారు. చెడు అలవాట్లకు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాన్ని దెబ్బ తీసుకుంటున్నా పట్టించుకునే వారే కరువైనారు. ప్రధానంగా విద్యార్థి వయస్సులోనే దూమపానమైన సిగరెట్లు, మద్యపానమైన మద్యా న్ని సేవించే దురలవాట్లకు అలవాటు పడుతుండడం ఆందోళన రేకెత్తిస్తుంది.

**హీరోయిజమనే భావనలో..**

విద్యార్థుల ప్రవర్తనపై సెల్‌ఫోన్ తీవ్ర ప్రభావం చూపెడుతుంది. సోషల్ మీడియాలో ప్రసారమయ్యే రీల్స్‌ను చూస్తూ తాము అదేబాటలో పయనించడానికి చాలా మంది విద్యార్థులు ఇష్టపడుతున్నారు. కుటుంబపోషణ భారంగా మారి తినడానికి తిండి లేని అనేక కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు తమ తమ పిల్లలు స్మార్ట్ ఫోన్ కొనాలని పట్టుబడుతున్నారంటూ పంతుళ్ళకు ఫిర్యాదులు చేయడం గమనార్హం. హైస్కూల్ స్థాయిలోనే అనేక మంది విద్యార్థులు రీల్స్ చేస్తూ యూట్యూబ్‌లో పోస్టు చేస్తు కాలం గడుపుతున్నారు. బడుల నుంచి ఇళ్ళకు వెళ్ళిన విద్యార్థులు హోంవర్క్‌ను చేయకుండా సెల్‌ఫోన్‌తో కుస్తీపడుతున్నారంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రీల్స్‌లో ఉన్న విధంగా హీరోయిజం చేయాలనే నేపంతో తాను నివసించే ప్రాంతాలతో పాటు చదువుకునే బడుల్లో అల్లర్లు చేస్తుండడం గమనార్హం.

**ఏమి చేయలేని పరిస్థితుల్లో..**

విద్యార్థులు క్రమశిక్షణ లోపాల నివారణ బాధ్యత అటు తల్లిదండ్రులది.. ఇటు ఉపాధ్యాయులదని పేర్కొంటుంటారు. అయితే ఇందులో ప్రభుత్వం బాధ్యత లేదా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బడుల్లో క్రమశిక్షణ లోపం నేపంతో దండించలేని పరిస్థితి నెలకొంది. తమ తమ పిల్లలకు గట్టిగా చెప్పలేక పోతున్నాం.. ఏమి చేయాలి..? సార్ అంటూ తల్లిదండ్రులు బడుల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రుల సమ్మతితో విద్యార్థుల క్రమశిక్షణ పట్ల శ్రద్ద తీసుకునే పంతుళ్ళకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

**వామ్మో.. బోధన..**

నాడు ఉపాధ్యాయులను సమాజం గౌరవంగా చూసేది. కానీ నేటి పంతుళ్ళు ఆ గౌరవాన్ని పొందలేకపోతున్నారు. అటు ప్రభుత్వం.. ఇటు తల్లిదండ్రులు, విద్యార్థుల వ్యవహార శైలితో ఉపాధ్యాయులు భయం.. భయంగా తమ తమ విధులను కొనసాగిస్తున్నారు. తన పాఠం, తన క్లాస్, క్రమశిక్షణ చూడడం నాకేం సంబంధం అంటూ చూసిచూడనట్లుగా ఉన్న కొంత మంది స్టాఫ్ ఉంటారు. మరికొంత మంది స్టాఫ్ తరగతి గదుల్లో క్రమశిక్షణ కోసం చొరవ చూపెడుతుంటారు.. అయితే ఇలా క్రమశిక్షణ పేరుతో మందలించడం.. కొప్పడడం.. హెచ్చరికలు జారీ చేయడం.. తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడం వంటి వాటివి చేస్తున్న వారిపై విద్యార్థులు కోపం పెంచుకుంటున్నారు.. స్నేహితులతో కలిసి తిరగబడుతున్నారు. తమకు పాఠం బోధించే పంతుళ్ళు కాకుండా స్నేహితుల మాటలకే ప్రాధాన్యత ఇచ్చే విధంగా విద్యార్థులు తయారైనారు.

**టెన్త్ ఉత్తీర్ణత కోసం..**

క్రమశిక్షణ లోపం.. చెడు అలవాట్లతో బడులకు వస్తున్న విద్యార్థుల పరంగా పంతుళ్ళు పడరాని పాట్లు పడుతున్నారు. టెన్త్ క్లాస్ చదువుతున్నామనే భావన లేకుండా చాలా మంది విద్యార్థులు బడులకు తప్పించడం.. ఇష్టమున్నపుడు రావడం .. టీచర్లు చెప్పినట్లు వినకపోవడం.. వంటి వాటి ప్రభావం టెన్త్ ఉత్తీర్ణతపై చూపెడుతుంది. ప్రధానంగా టెన్త్ క్లాస్‌లో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచుకోవడానికి ఉపాధ్యాయులు శాయశక్తుల ప్రయత్నిస్తున్నారు. టెన్త్ క్లాస్ ఉత్తీర్ణతా శాతాన్ని పెంచడం కోసం సాయంత్రం వేళల్లో గంట సేపు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సూచనలను విద్యార్థులు, వారి వారి తల్లిదండ్రులు పట్టించుకోవం లేదు.

సాయంత్రం వేళ నిర్వహించే ప్రత్యేక తరగతుల నిర్వహణ పంతుళ్ళకు సవాల్‌గా మారింది. పాఠం చెబితే వినే పరిస్థితిలో లేరు... నచ్చ చెబుదామంటే మీరేంది మాకు చెప్పేది అని హీరోయిజం చేసే వారు ఎక్కువైనారు. ఏమి చేయాలో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నాం.. తమ కళ్ళ ముందు విద్యార్థులు తమ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటుంటే చూస్తూ నిస్సహాయ స్థితిలో ఉన్నామంటూ పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా దారితప్పుతున్న విద్యార్థి లోకాన్ని క్రమశిక్షణ పాటించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా కలదు.




హైదరాబాద్ నాగోల్‌లోని గిరిప్రసాద్ భవన్‌లో మంగళవారం సాయంత్రం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. నవచేతన విజ్ఞానసమితి అధ్యక్షుడు పల్లా వెంకట్‌రెడ్డి కేక్ కట్‌చేశారు. వేడుకల్లో నవచేతన విజ్ఞానసమితి గవర్నింగ్‌బాడీ సభ్యులు, ప్రజాపక్షం సిబ్బంది, ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసంపై అవగాహన

## మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాప క్షం/హైదరాబాద్ :** రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జనవరి 1 నుండి జనవరి 31వరకు నిర్వహించనున్న జాతీయా రోడ్డు భద్రతా మాసాన్ని విజయవంతం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. రవాణా శాఖ ఆర్టీసీలో తాజా పరిస్థితి గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఎంత వరకు అమలయ్యాయి, రేపటి నుండి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసం కార్యక్రమాన్ని గ్రామగ్రామాన విజయవంతం చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న 97 ఆర్‌టిసి డిపోలు, 62 రవాణా కార్యాలయాల్లో భద్రతా నియమాలుతో అవగాహన కల్పిస్తూ బ్యానర్ ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా ప్రతి నియోజక వర్గంలో ప్రజాప్రతినిధులు ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు, ఐఎఎస్, ఐపిఎస్‌లు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్‌పై అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతపై ఆర్టీసీ రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోడ్డు భద్రతపై స్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ, ట్రైనింగ్ క్లాస్‌లు, వర్క్ షాప్‌లు, సెమినార్‌లు, కంటి చెకప్ క్యాంప్‌లు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో కార్యక్రమాలు చేపట్టాలని డిజిపి జితేందర్‌కు మంత్రి విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో కూడా గ్రామీణ స్థాయి నుండి ఈ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల మరణాలను తగ్గించడానికి ఇప్పటికే రవాణా శాఖ పలు కార్యక్రమాలను చేపట్టిందని వెల్లడించారు. ఆర్టీసీలో కొత్తగా నియామకం కానున్న ఉద్యోగాల భర్తీ, ఇప్పటికే పెద్దపల్లి ఏటూరు నాగారంలకి మంజూరు చేసి ఆర్టీసీ బస్సు డిపోల పురోగతిపై అధికారులను ఆరా తీశారు. అలాగే ఆర్‌టిసిలో కారుణ్య నియామకాలు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జెటిసిలు, డిటిసిలు, ఆర్‌టిఓలు, ఆర్‌టిసి ఇడిలు, ఆర్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో 2024 ప్రత్యేక అధ్యాయనం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో 2024 సంవత్సరానిది ప్రత్యేక అధ్యాయనమని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆయన వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌధలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదే పారదర్శకతతో 2025 సంవత్సరంలో మరింత పురోగతి సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిసంక్షేమం కలగలిపి సమపాళ్లలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.10లక్షల ఆరోగ్యశ్రీ లతో పాటు తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక అధ్యాయాలుగా చరిత్రలో నిలిచిపోనున్నాయని తెలిపారు. అంతే గాకుండా అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ముందెన్నడూ లేని రీతిలో సన్నాలకు రూ.500ల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలుగా ఆయన అభివర్ణించారు. అంతే గాకుండా రూ.2 లక్షల రైతు రుణమాఫీ ఈ ప్రభుత్వంలో సువర్ణాధ్యాయమని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో దిగుబడి అయిన ధాన్యం యావత్ భారతదేశంలోనే రికార్డ్ సృష్టించడం రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల తీసుకున్న విధానాలకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి కింది స్థాయి కార్యకర్త వరకు సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పునను సరించి ఎస్‌సి వర్గీకరణ ఉంటుందని, కులగణన చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. తద్వారా వెనుకబడిన తరగతుల వారందరికీ మేలు జరుగుతుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయాకట్టను సేద్యంలోకి తెచ్చే విధంగా నీటిపారుదల శాఖా ప్రణాళికలు రూపొందించుకుందని చెప్పారు. అన్నింటికీ మించి రూ.5000 కోట్లతో 119 నియోజకవర్గ కేంద్రాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చెయ్యడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని ఆయన కొనియాడారు.

# ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తలు మృతి

## అనాథలైన ఇద్దరు కుమారులు

## కమలాపూర్‌లో సంఘటన



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కుటుంబంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధతో ఇబ్బందులు తట్టుకోలేక భూపాలపల్లి మండలం, కమలాపూర్, మంజూనాయక్ తండాలో బానోత్ చందన దేవేందర్ దంపతులు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రాస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపూర్ మంజునాయక్ తండాకు చెందిన బానోతు చందన దేవెందర్ ఆర్థిక సమస్యలు తట్టుకోలేక డిసెంబర్ 6న చందన గడ్డిమందు సేవించి ఎంజిఎంలో గత 24 రోజులుగా చికిత్స పొందుతు మంగళవారం మృతి చెందింది. ఈ తరుణంతో భార్య గడ్డి మందు తాగి చికిత్స పొందుతన్న తరుణంలో భర్త దేవేందర్ మనోవేదనకు గుర్తై డిసెంబర్ 20న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి ఆర్థిక ఇబ్బందులు, అప్పులు ఎక్కువై మనోవేదనతో ఇద్దరూ బలవన్మరణం చెందారు. వీరికి ఇద్దరు కుమారులు ఉండగా, ఒకరు తొమ్మిదవ తరగతి, రెండవ కుమారుడు 6వ తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలారు. తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టురట్టు

* నిందితులు రిమాండ్‌కు తరలింపు
* నకిలీ సర్టిఫికెట్లు, స్టాంపులు, ఇతర సామాగ్రి స్వాధీనం
* జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ వెల్లడి



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను సిరిసిల్ల పట్టణ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని గుట్టురట్టు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ వెల్లడించారు. మంగళవారం జంక్‌ఫుడ్ ఆట పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇటీవల కాలంలో నకిలీ షూరిటీ సర్టిఫికెట్ పెట్టుకుని రిమాండ్ అయిన కేసులో బెయిల్ వచ్చేలా చేయగా, దానిపై విచారణ చేపట్టి సిరిసిల్ల పట్టణ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన సిరిపురం చంద్రమౌళి, రిటైర్డ్ టీచర్ కొన్ని నకిలీ స్టాంపులు తహశీల్దార్ బోయినిపల్లి, సివిల్ అసిస్టెంట్ సర్జన్, గ్రామ పంచాయతీ సెక్రటరీ పేరుతో కొంత మంది విఐపిల పేరుతో ప్రభుత్వ ఆఫీసుల నుండి జారీ చేసే సర్టిఫికెట్లు కోర్టులో బెయిల్ కొరకు ష్యూరిటీ ఇచ్చే విధంగా ప్రాపర్టీ వాల్యుయేషన్ సర్టిఫికెట్లు, ప్రభుత్వ ఆఫీసుల నుండి ఇచ్చే వయస్సు ధృవీకరణ సర్టిఫికెట్లు, ప్రభుత్వ స్కూళ్ల నుండి ఇచ్చే పుట్టిన రోజు సర్టిఫికెట్లు, ఆసుపత్రుల నుండి వచ్చే వివిధ మెడికల్ సర్టిఫికెట్లు, కల్యాణ లక్ష్మి పొందడానికి నకిలీ అర్హత పత్రాలు, విఐపిలు ఇచ్చే లెటర్ ప్యాడ్‌లు, అర్హత లేని వారికి, సంబంధిత పత్రాలను సమర్పించలేని వారికి, పై ఆఫీసులలో నుండి సర్టిపికెట్లు పొందలేనివారికి నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి, వాటిని సంబంధిత ప్రభుత్వ ఆఫీసులలో సమర్పించి ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ సమాచారం తెలుసుకుని చంద్రమౌళిని అదుపులోకి తీసుకుని విచారించగా ప్రకాష్, శివాజీ, రాజేష్ సహకరిస్తున్నారని వెల్లడించారు. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ వీరి వద్ద నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్ పొంది లబ్ధి పొందారని విష్ణు అనే వ్యక్తి వీరి వద్ద నకిలీ వాల్యుయేషన్ సర్టిపికెట్ తీసుకుని ఇతరులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి కేసుపై లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిందితులు సిరిపురం చంద్రమౌళి, పోలు ప్రకాష్, బొడ్డు శివాజీ, చిలుక బాబు, బిట్ల విష్ణు, శీలం రాజేష్‌లను రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. వీరి వద్ద నుండి నకిలీ సర్టిఫికెట్లు స్టాంపులు, పెన్నులు భూతద్దం ప్యాడ్, సెల్‌ఫోన్లు, స్టాంపులు తయారు చేసే మిషన్, స్టాంప్ ముట్టీలు, కెమికల్, ఇతర సామాగ్రి స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ కృష్ణ, టాస్క్‌పోర్స్ సిఐ సదన్ కుమార్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# 223 కేసుల్లో 159మంది ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) 2024లో రాష్ట్ర వ్యాప్తంగా 223 కేసులు నమోదు చేసింది. ఇందులో ఆదాయానికి మించిన ఆస్తులు, లంచం తీసుకుంటూ పట్టుబడిన కేసులు ఉన్నాయి. ఇందులో ఆయా ప్రభుత్వ విభాగాలకు చెందిన 159 మంది ప్రభుత్వ ఉద్యోగులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎసిబి డిజి విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అవినీతి ఆరోపణలపై ఎసిబి 11 సాధారణ విచారణలు నిర్వహించిందన్నారు. వివిధ కార్యాలయాల్లో 29 ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరిగిందన్నారు. నమోదైన కేసులలో 105 ఛార్జ్‌షీట్లు దాఖలు చేశామన్నారు. ఇక కోర్టులలో 16 కేసులలో నిందితులకు శిక్ష పడిందని తెలిపారు. 2024లో బుక్ చేసిన 129 ట్రాప్ కేసుల్లో తెలంగాణ ఎసిబి మొత్తం రూ.82,78,000నగదును సీజ్ చేసిందని, ఇందులో రూ.64,80,000 ఫిర్యాదుదారులకు తిరిగి చెల్లించబడిందన్నారు. అక్రమాస్తులకు సంబంధించి 11కేసుల్లో నిందితులకు చెందిన రూ.97,42,67,000 విలువైన ఆస్తులను సీజ్ చేశామని తెలిపారు. 2024లో ఎసిబి సిబ్బందికి శిక్షణ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. 29 మంది పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఇద్దరు ఇంజనీర్లతో సహా 32 మంది అధికారులకు ప్రాథమిక ఇండక్షన్ శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. డ్రాఫ్టింగ్ నైపుణ్యాలను మెరుగుపరచడం, ఆర్థిక లావాదేవీల ట్రేసింగ్లో దర్యాప్తు, ఆర్థిక లావాదేవీల డిజిటల్ పాదముద్రలు, ట్రాప్, డిఎ కేసుల్లో చట్టపరమైన స్థానం, అరెస్టులు, బెయిల్, ముందస్తు బెయిల్, కేసుల రద్దు మొదలైన వాటిపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. డిసెంబర్ మాసంలో వారం రోజులపాటు ఎసిబి 'అవినీతి నిరోధక వారోత్సవం'ని నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రజలను చైతన్యపరిచేందుకు అన్ని జిల్లాల్లో కరపత్రాలు, పోస్టర్లు విడుదల చేశామన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామన్నారు. వివిధ జిల్లాల్లో ప్రజలను కలుపుకొని పలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు దోషులుగా తేలిన కేసుల్లోని ఫిర్యాదులను సత్కరించి వారికి సర్టిఫికెట్లు అందజేశామని తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకులపెన క్షణాల్లో కేసులు : హరీశ్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్ఎస్ నాయకులపై క్షణాల్లో కేసులు నమోదు చేస్తున్నారని, తాము కాంగ్రెస్ నాయకులపైన ఫిర్యాదు చేస్తే మాత్రం పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు చెప్పిందే పోలీసులు అమలు చేస్తున్నారని, సిఎంకు ఢిల్లీ పర్యటనల ధ్యాసే తప్ప, గల్లీల్లో ఉన్న గురుకులాల పైన పట్టింపులేదని అన్నారు. అప్పులు, హామీల అమలుపైన రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపిల స్నేహం ఏడాదిలో మరింత బలపడిందన్నారు. రాజకీయ కక్షలు మాని, రాష్ట్రం అభివృద్ధి కక్ష్యలో పరిభ్రమించేలా పాలన సాగించాలని హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రజలకు దేశ విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ బిడ్డలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణిలో 354 దరఖాస్తులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 354 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజలను స్వయంగా దరఖాస్తులు స్వీకరించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 141, విద్యుత్ శాఖ 71, రెవెన్యూపరమైన సమస్యలకు సంబంధించి 42, ఇతర శాఖలకు సంబంధించి 100 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు.

# తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

## కాసం వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలు గంపెడాశలతో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఆ పార్టీ ప్రజలను పూర్తిగా మోసం చేసిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పూరై మరో సంవత్సరంలోకి అడుగుపెడుతున్నా ఏ ఒక్క హామీని కూడ నేరవేర్చలేదన్నారు. అదేవిధంగా 75వ రాజ్యాంగ సవరణలో పార్లమెంటుకు ఎంత అధికారం ఉంటుందో గ్రామపంచాయతీకి కూడా అంతే అధికారం ఉంటుందని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అన్న మాటలకు కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణలో విలువలేకుండా పోయిందన్నారు. రాజీవ్ గాంధీ బతికుంటే రేవంత్ రెడ్డి పాలనను చూసి కన్నీరుమున్నీరు అయ్యేవారని ఆయన పేర్కొన్నారు.

# 3 నుంచి తెలుగు ఎన్నారైల గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** మొట్టమొదటి తెలుగు ఎన్నారైల గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్ ఈనెల 3 నుంచి 5 వరకు హైదరాబాద్ హైటెక్స్ కన్వెన్షన్‌లో జరగనున్నట్టు కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ సుబుకోట తెలిపారు. అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఎపిటిఎ) కాటలిస్ట్‌గా పిలువబడే ఈ కాన్ఫరెన్స్‌కు ముఖ్యఅతిథులుగా మొదటిరోజు 3న ఎపి సిఎం ఎన్.చంద్రబాబునాయుడు, 4న సాయంత్రం రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి, 5న ముగింపు వేడుకకు మెగాస్టార్ చిరంజీవి హాజరవుతారని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్‌లో జరిగిన సమావేశంలో సుబుకోటతో పాటు కాన్ఫరెన్స్ కన్వీనర్ సాగర్, సెక్రటరీ చంద్రశేఖర్, కోశాధికారి తేజ, ఎపిటిఎ అధ్యక్షులు మధు మీడియాతో మాట్లాడారు. అప్టా కాటలిస్ట్– గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్–25 అని పిలువబడే ఈ సమావేశం 'కనెక్ట్ చేయండి, సహకరించండి సృష్టించండి' అనే నినాదంతో జరుగనున్నట్టు తెలిపారు. భారతదేశంతో సహా ఉత్తర అమెరికా, యూరప్, మిడిల్ ఈస్ట్, ఆసియాతో సహా 20 దేశాల నుండి వేలాది మంది భారతీయ సంతతికి చెందిన పారిశ్రామికవేత్తలను కలిసి ఈ సమావేశంలో బిజినెస్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించుకొంటారని వివరించారు. 100 మంది ప్రముఖులు, ప్యానలిస్టులు 42ప్లస్ సెషన్‌లలో ప్రసంగిస్తారని వారు పేర్కొన్నారు.

# 2024లో బిజెపికి మధురస్మృతులు

## కిషన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గడిచిన 2024 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి మధురస్మృతులను మిగిల్చిందని, గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో 8 పార్లమెంట్ స్థానాలను దక్కించుకున్నదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బిజెపిని తెలంగాణ ప్రజలు ఒక ప్రత్యామ్నాయ శక్తిగా చూస్తున్నారని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ముక్కోటి అధ్యయనోత్సవాలు ప్రారంభం

## అంతరాలయంలో శాస్త్రోక్త పూజలు

## తొలిరోజు మత్స్య అవతారంలో దర్శనమిచ్చిన స్వామివారు

## చూసి తరించిన భక్తులు

## పరిసరాలు శోభాయమానం




**ప్రజాపక్షం/భద్రాచలం :** ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా అధ్యయనోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలను శాస్త్రీయపద్ధతిలో నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించి ఉత్సవాల వేడుకను ప్రారంభించారు.

ఈ సందర్భంగా అంతరాలయంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి నూతన వస్త్రాలు ధరింపజేశారు. ప్రత్యేక పల్లకీలో మిథిలా స్టేడియం వరకు ఉత్సవమూర్తులను మేళతాళాల నడుమ సిద్ధం చేసిన ప్రత్యేక వేదిక వద్దకు తోడ్కొనివచ్చారు. దారిపొడవునా జై శ్రీరాం అంటూ పెద్దపెట్టున నినాదాలు, భజన కోలాట నృత్యాలు చేశారు. స్వామివారి పల్లకీని తాకేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. అనంతరం వేదికపై స్వామివారిని ఆశీనులను చేసి పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు స్వామివారు భక్తులకు మత్స్యావతారంలో దర్శనమిచ్చారు. ఈ అవతారంలో ఉన్న స్వామిని దర్శించుకుంటే సకల బాధలు తొలగిపోతాయని భక్తుల అపారనమ్మకం. వేదిక వద్ద స్వామివారి మత్స్యరూపాన్ని కనులారా చూసిన భక్తులు జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. దీంతో మిథిలా స్టేడియం ప్రాంగణం భక్తిభావంతో తొణికిసలాడింది. అనంతరం స్వామివారి అవతార రూపంపై అర్చకులు భక్తులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

**పరిసరాలు శోభాయమానం :** ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకుని రామాలయ పరిసరాలు శోభాయమానంగా మారాయి. పట్టణంలో ఎటుచూసినా విద్యుత్ దీప కాంతులు కనిపిస్తున్నాయి. రామాలయం గాలిగోపురంతో పాటు చుట్టూ ప్రాకారాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలకంరించారు. స్వామివారి ప్రతిమలు సైతం దర్శనిమిచ్చేలా రంగురంగుల దీపాలు వెలుతురులు విరజిమ్ముతున్నాయి.

ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. గోదావరి తీరంలో సైతం భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే విధంగా ఏర్పాట్లు చేశారు. భక్తులు లోతుకు వెళ్లి ప్రమాదంలో పడకుండా బారికేడ్లతో పాటు ప్రమాదసూచిక బోర్డులు అమర్చారు. నదీతీరంలో అపరిశుభ్ర వాతావరణం లేకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు ముమ్మరం చేస్తున్నారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ వేగవంతం చేయాలి

## సిఎంకు రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల తప్పుడు విధానాల కారణంగా తొమ్మిదేళ్ళ క్రితం బోధన్ (నిజామాబాద్ జిల్లా), ముత్యంపేట (జగిత్యాల జిల్లా), ముంభోజిపల్లి (మెదక్ జిల్లా)లలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలను మూసివేయడంతో చెరుకు రైతులతో పాటు షుగర్ ఫ్యాక్టరీలపై ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. మూసివేసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలని కోరుతూ ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ కోచైర్మన్ గా, సభ్యులుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌లను సభ్యులుగా నియమిస్తూ నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీని నియమించిందని, ఈమేరకు కమిటీ నిజాం షుగర్ ఫ్యాక్టరీలను సందర్శించగా చెరుకు రైతులు, కార్మికుల నుంచి అభిప్రాయాలు, సలహాలను స్వీకరించి సమగ్ర నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిందని పేర్కొన్నారు. ఈమేరకు సిఫార్సుల కమిటీ నివేదిక మేరకు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు బడ్జెట్‌లో రూ.160కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడంతో చెరుకు రైతుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయన్నారు.

ప్రజాపక్షం
బుధవారం, జనవరి 01

## నూతన సంవత్సరానికి ఆవాహన

కాలగమనంలో మరో సంవత్సరం పుట మారింది. 2024 ముగిసి 2025 ఆగమనాన్ని యావత్ ప్రపంచం కదువేడుకగా స్వాగతిస్తున్నది. కొత్త సంవత్సరమైనా తమ జీవితాల్లో ఎంతో కొంత వెలుగు నింపక పోతుందా, ఆనందం వెల్లివిరియక పోతుందా అని మనిషిలో నిక్షిప్తమై ఉన్న ఆశాభావమే ఈ ఆశలు నింపుతోంది. అయితే ప్రపంచ గమనాన్ని, నేటి చోదకశక్తులను గమనిస్తే పచ్ఛిమితవాదశక్తులు పైచేయిగా ఉండటాన్ని గమనించవచ్చు. ప్రపంచ పెట్టుబడిదారీ దుర్గాలు అధిక లాభాలకోసం వర్ధమాన ప్రపంచంపై పెత్తనం చేస్తున్నాయి, సైనిక బలోన్మత్తతతో బెదిరిస్తున్నాయి. పశ్చిమాసియా రావణకాష్టం రగులుతూనే ఉంది. సిరియా పతనంతో యూదు దురహంకార ఇజ్రాయిల్ పడగవిప్పిన భుజంగంలా బుసలు కొడుతోంది. ఉక్రేన్–రష్యా యుద్ధంతో ఐరోపా ఖండం దిక్కుతోచని స్థితిలో ఉంది. జనవరి 20న రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టనున్న రిపబ్లికన్ డోనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' ప్రపంచ దేశాలను ఎటుతోస్తుందో తోచకుంది. పనామా కాల్వ స్వాధీనం చేసుకుంటామని, కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేస్తానని విస్తరణవాద కాంక్షలు వ్యక్తపరుస్తున్నాడు. అమెరికాలోకి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు పెంచుతానని వాణిజ్య యుద్ధానికి కాలుదువ్వుతున్నాడు. చైనా సముద్రం, తైవాన్ సమస్యలపై చైనాతో కజ్జాకోరుతనం ప్రదర్శిస్తున్నాడు. జిడిపి వృద్ధిలో ప్రపంచంలో మూడవ స్థానానికి చేరుకోవాలని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలకమైన పాత్ర పోషించాలని, భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం పొందాలని ఆశపడుతున్న భారత్ పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్నట్లుగా ఉంది. మరోవైపున ఇరుగుపొరుగు దేశాలతో సఖ్యతలేకపోవటం పెద్ద బలహీనతగా కొనసాగుతోంది. కొత్తగా బంగ్లాదేశ్ సంక్షోభం తలనొప్పిగా మారింది. ఆఫ్రికాలో తిరుగుబాట్లు, అంతర్యుద్ధాలకు ముగింపు దొరకటం లేదు. లాటిన్ అమెరికాలో ప్రగతిశీలశక్తులు పురోగతిలో ఉన్నా అవి నిరంతరం అమెరికన్ సామ్రాజ్యవాదులు కుట్రలు, కుహకాలకు గురవుతూనే ఉన్నాయి. కాబట్టి అంతర్జాతీయ పరిణామాలు కొత్త సంవత్సరంలో ఆశాజనకంగా ఉండే అవకాశాలు కనిపించటం లేదు.

దేశీయంగా చూస్తే, కొత్త సంవత్సరంలో 'భిన్నత్వంలో ఏకత్వం' పరిరక్షణ మెరుగుపడుతుందని భావించలేము. పాలకపక్షంగా ఉన్న బిజెపి–ఆర్ఎస్ఎస్‌లు సమాజంలో మతసామరస్యం వృద్ధిచేస్తూ, ద్వేషాన్ని విసర్జించే వాతావరణం సృష్టించే దిశలో ప్రయాణించకపోగా, అవి సమాజంపైకి వదిలిన హిందూత్వ శక్తులు మైనారిటీలను అణచివేసే ప్రయత్నాలు కొనసాగిస్తాయనేది నిర్వివాదం. ఇప్పటికే 17 మందిర్–మసీదు కేసులతో మతోన్మాద అగ్గి రాజేస్తున్నారు. ప్రభుత్వం ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాన్ని పట్టుదలతో ముందుకు తీసుకెళుతున్నది. ప్రధాని నరేంద్రమోదీగారి ప్రియమిత్రుడు గౌతం అదానీ అవినీతిపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేస్తే, ఇది మోదీపై దాడి, భారత ఆర్థిక వ్యవస్థను కుంటుపరిచే కుట్ర అంటూ బిజెపి వారు అడ్డుపడటం తమ కుమ్మక్కును కప్పిపుచ్చుకోవటం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటమే. మరో వైపు మహిళా రిజర్వేషన్ బిల్లులాగే ఇప్పట్లో అమలుకు నోచుకోని జమిలి ఎన్నికలు లాంటి అప్రజాస్వామిక, సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకమైన అంశాలు ముందుకు తెచ్చి ప్రజలను పక్కదారిపట్టించటంలోనే వారి నిరంకుశ పోకడ విదితమవుతున్నది. కీలకమైన జనాభా లెక్కల సేకరణ కార్యక్రమాన్ని ఇంతవరకు ప్రకటించ లేదు. జనగణన డిమాండ్‌పై నీళ్లు నములుతోంది. సెన్సెస్ పూర్తిఅయి పూర్తిడేటా వస్తేగాని నియోజకవర్గాల హద్దుల పునర్నిర్ణయం జరగదు. అది ముగిస్తేగాని మహిళా బిల్లు అమలులోకి రాదు. ఇదే పదేళ్ల కార్యక్రమం. పాతికేళ్లుగా నానుతున్న బిల్లును చట్టంగా మార్చామని గొప్పలు చెప్పుకుంటూ మహిళల్ని మోసగిస్తున్నారు.

రాజ్యాంగ ఉల్లంఘనలు, దాన్ని దెబ్బతీయటానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ మౌలిక విలువల పరిరక్షణకై ప్రతిపక్షాల పోరాటం కొత్త సంవత్సరంలో కొనసాగుతుంది. మరోవైపున నాలుగు కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా ట్రేడ్‌యూనియన్‌ల పోరాటాలు, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధరలకు లీగల్ గ్యారంటీకోసం రైతు పోరాటాలు, ఉమ్మడి సమస్యలపై కార్మిక–కర్షక పోరాటాలు కొత్త సంవత్సరంలో కొనసాగుతాయి. అధిక ధరలు, నిరుద్యోగం, నిజవేతనాల పతనంతో సతమతమవుతున్న సామాన్య ప్రజలకు కొత్త సంవత్సరంలో ఉపశమనం దొరకదు. కారల్ మార్క్స్ అన్నట్లు, 'పోరాడితే పోయేదేముంది – బానిస సంకెళ్లు తప్ప'. శ్రమజీవులు, ఇతర పేదలు కొత్త సంవత్సరంలో పోరాటాలకు కార్యోన్ముఖులు కావలసిందే – ప్రభుత్వం మెడలు వంచటానికి ప్రతిపక్షాల ఐక్య ఉద్యమాలు, ఎన్నికల్లో బిజెపిని ఓడించటం అవసరం.

## థాయిలాండ్ ఇక బ్రిక్స్ భాగస్వామి

**బ్యాంకాక్:** థాయిలాండ్ బ్రిక్స్ భాగస్వామ్య దేశం కానుంది. జనవరి ఒకటో తేదీ నుంచి బ్రిక్స్ భాగస్వామిగా థాయిలాండ్ ఉంటుందని ఆ దేశ విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బ్రిక్స్‌కు అధ్యక్షత వహించిన రష్యా నుంచి డిసెంబరు 28న తమకు ధ్రువీకరణ లభించినట్లు ప్రకటన పేర్కొంది. బ్రిక్స్ సభ్య దేశాలతో ఆర్థిక సంబంధాల మెరుగుదలకు ఈ సహకారం దోహదమవుతుందని థాయిలాండ్ ఆకాంక్షించింది. వాణిజ్యం, పెట్టుబడులు, పర్యాటక రంగాల్లో పురోగతిని ఆశించింది. థాయిలాండ్‌తో పాటు మరో ఎనిమిది దేశాలు... బెలారస్, బొలీవియా, ఇండోనేసియా, కజకిస్థాన్, క్యూబా, ఉగాండా, మేసియా, ఉజ్బెకిస్థాన్ కూడా జనవరి 1 నుంచి అధికారికంగా బ్రిక్స్ భాగస్వామ్య దేశాలవుతాయి.

# 'కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేద్దాం రండి'

## కాన్పూర్ మహాసభ నిర్వహణపై సత్యభక్త పత్రికా ప్రకటన

సత్యభక్త అసలు పేరు చకన్ లాల్. ఆయన 1897 ఏప్రిల్ 2న రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాలో జన్మించాడు. అతని తండ్రి కుందన్‌లాల్ రాజ సంస్థానం నిర్వహించే మిడిల్ స్కూలులో ప్రిన్సిపాల్. ఆయన కలకత్తానుండి వెలువడే 'భారత్ మిత్ర' పత్రిక తెప్పించేవాడు. అది సత్యభక్తను ప్రభావితం చేసింది. అతడు విప్లవ పత్రికలు చదువుతూ పెరిగాడు. ఖుదీరాంబోస్, బరీంద్రఘోష్, అరవిందో ఘోష్ గూర్చి తెలుసుకున్నాడు. 'సత్య సనాతన్ ధర్మ' వారపత్రిక కూడా తెప్పించుకునేవాడు. దళిత స్త్రీని వివాహమాడారు. అతను గణేశ్ శంకర్ విద్యార్థి, అతని పత్రిక 'ప్రతాప్' ప్రభావం కిందకు వచ్చాడు. సత్యభక్త 1912–13లో పిన్నవయస్సులోనే రహస్యంగా పనిచేసే విప్లవోద్యమంలో చేరాడు. బాంబుల తయారీకి పేలుడు పదార్థాలు సేకరించేవాడు. వాటితో కొన్ని ప్రయోగాలు చేస్తూ చేతివేలు పోగొట్టుకున్నాడు. ఆ తదుపరి 20 సంవత్సరాలు పోలీసుల నిఘాలో ఉన్నాడు. శఖారాం గణేశ్ దేస్కర్‌గారి 'దేశర్ కథ', బంకించంద్ర 'ఆనంద్ మఠ్', 'జపాన్ కా ఉదయ్' వగైరా ఆయన్ను ఆకట్టుకున్నాయి.

### గాంధేయవాదిగా

1916లో హరిద్వార్ కుంభ మేళాలో భారత్ సేవక్ సమాజ్ వలంటీరుగా పనిచేశాడు. గాంధీజీని కలుసుకునే అవకాశం లభించింది. అప్పటికి సబర్మతీ ఆశ్రమం ఉనికిలోకి రాలేదు. అయితే దాని మూలం అహ్మదాబాద్‌లో అలైస్ బ్రిడ్జికి మైలుదూరంలో అద్దె ఇంట్లో పనిచేస్తున్నది. సత్యభక్త అక్కడికి వెళ్లాడు. చెట్లకు నీళ్లుపోయటం, పిండిమర తిప్పటం వంటి చిన్నచిన్న పనులు చేస్తూ, అదే సమయంలో బెంగాలీ, గుజరాతీ నేర్చుకున్నాడు. అక్కడ గాంధీజీ 'సర్వోదయ', 'జైల్ కె అనుభవ్'లను హిందీలోకి తర్జుమా చేశాడు. కాకా కాలేల్కర్, వినోబా భావే, మహదేవ్ దేశాయ్ తదితర గాంధేయవాదులతో సంబంధం ఏర్పడింది. శాశ్వతంగా ఆశ్రమంలోనే ఉండమని అతన్ని గాంధీజీ కోరారు. అయితే సత్యభక్తకు కొన్ని సొంత ఆలోచనలున్నాయి, అహింసా సిద్ధాంతంతో పూర్తిగా ఏకీభావం లేదు. 1918 నుండి 1920 వరకు అక్కడున్న సత్యభక్త కాంగ్రెస్ బొంబాయి సభకు హాజరైనారు.



సత్యభక్త విప్లవకారుడు, కమ్యూనిస్టు..విప్లవ సాహిత్య ప్రచురణ కర్త. 1925లో కాన్పూర్‌లో జరిగిన తొలి కమ్యూనిస్టు (వ్యవస్థాపక) మహాసభ కన్వీనర్. అతడు వివాదాస్పదుడు కూడా. ఉత్తరోత్తరా ఉద్యమం నుండి పక్కకు తొలిగాడు. అయితే చరిత్రలో అతని గొప్ప ప్రాముఖ్యత ఏ విధంగానూ తగ్గించదగింది కాదు. డాక్టర్ వింబిలాస్ శర్మ ఇలా అంటారు – సిపిఐ వ్యవస్థాపన ఖ్యాతిని ఏ ఒక్కరికైనా ఇవ్వాల్సివస్తే – అతడు సత్యభక్త మాత్రమే.

1925 సెప్టెంబర్‌లో సత్యభక్త, 4 పేజీల కరపత్రాలు రెండింటిని హిందీ, ఇంగ్లీషు భాషల్లో ప్రచురించి వాటి చివర పార్టీ సభ్యత్వ ఫారం జతచేశారు. ''సంపూర్ణ స్వరాజ్య స్థాపన, ఉత్పత్తి సాధనాలు, పంపిణీపై సార్వత్రిక ఓనర్‌షిప్...'' కమ్యూనిస్టు పార్టీ ధ్యేయాలుగా నిర్వచించారు. జమీందారీ వ్యవస్థ రద్దును కోరారు. శ్రమజీవులు తమకు తాముగా సంఘటితం కావాలని కోరారు. ప్రస్తుత వ్యవస్థను మార్చటానికి పార్టీ కృషి చేస్తుంది అన్నారు.

### కమ్యూనిజంతో సంబంధం

కృష్ణకాంత్ మాలవీయగారి 'మర్యాద' పత్రికలో పనిచేస్తుండగా సత్యభక్త 1921లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నాడు. కాంగ్రెస్ రాజకీయాల్లో త్వరలోనే అసంతృప్తి చెందిన ఆయన రాజస్థాన్ సేవాసంఘ్‌లో చేరాడు. అప్పుడు కమ్యూనిస్టు భావాలతో సంబంధం ఏర్పడింది; ఆ సాహిత్యం చదవటం మొదలుపెట్టారు, రష్యన్ విప్లవాన్ని మెచ్చుకున్నాడు.

గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'వర్కర్స్ డ్రెడ్‌నాట్' ఎడిటర్ సిల్వియా పాన్‌ఖుస్ట్‌తో ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా సంబంధం ఏర్పరచుకున్నాడు సత్యభక్త. ఆమె ద్వారా ఎంతో మార్క్సిస్టు సాహిత్యం పొందారు. 1923 ప్రారంభంలో, నాగపూర్ నుండి అతివాద వారపత్రిక 'ప్రాణ్‌వీర్' నడుపుతున్న రాధామోహన్ గోకుల్‌జీని అతడు కలుసుకున్నాడు. అతడు 8మాసాలు దాన్ని ఎడిట్ చేశాడు. ఎస్.ఎ. డాంగే గురించి రాసి విలేకరిగా కూడా పలువురి దృష్టిని ఆకర్షించాడు.

1923 చివర్లో సత్యభక్త కాన్పూర్ తిరిగివచ్చి కార్మికుల్లో పనిచేయటం ఆరంభించాడు. 1924 ఆరంభంలో విక్టోరియా కాటన్ మిల్స్‌లో నెలన్నరపాటు జరిగిన సమ్మె గూర్చి వివిధ పత్రికలకు రాశాడు. 'కమ్యూనిస్టు లేదా బోల్షివిక్ సిద్ధాంతాలను విశ్వసించేవారు. కాన్పూర్ కార్మికుల ఉద్యమంలో ఉండవచ్చునని'' కూడా రాశాడు. బ్రిటీష్ ప్రభుత్వం కాన్పూర్ కుట్రకేసు వంటి తమ కమ్యూనిస్టు వ్యతిరేక చర్యలు కప్పిపుచ్చుకోవటానికై బోల్షివిజం బూచిని లేవనెత్తింది.

### సిపిఐ ఏర్పాటు చేయాలన్న ఆలోచన

కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేయటం, కమ్యూనిస్టుల అఖిల భారత మహాసభను పిలవటం గూర్చి సత్యభక్త ఆలోచించసాగారు. భారతదేశంలోని అనేకమంది, బాంబే గ్రూపు సహా ఆ రీతిగా ఆలోచిస్తున్నారు. ఆయన 1924 జులై 12న హిందీ దినపత్రిక ఆజ్‌లో, 'ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ'ని ఏర్పాటు చేసే తన ఉద్దేశాన్ని ప్రకటించారు. అందులో రష్యాను, కమ్యూనిస్టు పాలనను ప్రస్తావించాడు. అసంతృప్తులుగా ఉన్న, దోపిడీకి గురవుతున్న ప్రజలను ఉద్ధరించే ఏకైక మార్గం కమ్యూనిజం అని ఆయన వక్కాణించారు. పార్టీలో చేరాల్సిందిగా వేతన ఆర్జనపరులు, రైతులు, కార్మికులు, గుమాస్తాలు, స్కూలు మాస్టర్లు, రైల్వే, పోస్టల్ ఉద్యోగులు, ఆఫీసు బంట్రోతులు వగైరాలకు ఆయన విజ్ఞప్తి చేశాడు. 'భారతీయ సామ్యవాది దళ్' కార్యదర్శిగా ఆ లేఖపై ఆయన సంతకం చేశారు. ఇంగ్లీషు పత్రిక 'ఇండియన్ వరల్డ్'లో కూడా ఆయన ప్రకటన ప్రచురితమైంది.

1925 సెప్టెంబర్‌లో సత్యభక్త, 4 పేజీల కరపత్రాలు రెండింటిని హిందీ, ఇంగ్లీషు భాషల్లో ప్రచురించి వాటి చివర పార్టీ సభ్యత్వ ఫారం జతచేశారు. ''సంపూర్ణ స్వరాజ్య స్థాపన, ఉత్పత్తి సాధనాలు, పంపిణీపై సార్వత్రిక ఓనర్‌షిప్...'' కమ్యూనిస్టు పార్టీ ధ్యేయాలుగా నిర్వచించారు. జమీందారీ వ్యవస్థ రద్దును కోరారు. శ్రమజీవులు తమకు తాముగా సంఘటితం కావాలని కోరారు. ప్రస్తుత వ్యవస్థను మార్చటానికి పార్టీ కృషి చేస్తుంది అన్నారు.

యునైటెడ్ ప్రావిన్సుల ప్రభుత్వం 1924 అక్టోబర్ 11న ఈ రెండు కరపత్రాలను నిషేధిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. సత్యభక్త ఈ చర్యను నిరసిస్తూ 'వర్తమాన్' (కాన్పూర్) పత్రికలో 1924 అక్టోబర్ 20న ఒక లేఖ రాశారు. ''పార్టీని చట్టవిరుద్ధంగా ప్రకటించకుండా దాని రూల్స్‌ను నిషేధించటం ప్రభుత్వ పిరికి చర్య''అన్నారు.

''కమ్యూనిస్టుపార్టీని ఆర్గనైజ్ చేసే హక్కు మాకుంది'' అని 1924 నవంబర్ 5న, ఆయన ఆజ్ పత్రికలో రాశారు. 'కాంగ్రెస్ స్వరాజ్‌ను నిర్వచించలేదు. సామాజిక వ్యవస్థలో మార్పులపై వివరణ ఇవ్వలేదు. జాతీయ కాంగ్రెస్ సంపన్నుల బలమైన ప్రభావం కింద ఉంది. కమ్యూనిస్టులు సంపన్నులు – పేదల మధ్య వ్యత్యాసాన్ని రూపుమాపాలని కోరుకుంటున్నారు' అంటూ ఈ అంశంపై లెనిన్‌ను ఉట్టంకించారు.

బ్రిటీష్ ప్రభుత్వం అతని కార్యకలాపాలను జాగ్రత్తగా గమనిస్తున్నది. ఆయన ఇంటిపైన, సోషలిస్టు బుక్ షాప్ పైన పలుమార్లు దాడులు చేసింది; ప్రచురణలు స్వాధీనం చేసుకుంది. కాన్పూర్ కుట్ర కేసులో తొలుత సత్యభక్త పేరు చేర్చింది. అయితే సాక్ష్యాధారాలు లేనందున మినహాయించింది.

'ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ' తొలి త్రైమాసిక రిపోర్టును కార్యదర్శిగా సత్యభక్త సంతకంతో 'ప్రాణ్‌వీర్' ప్రచురించింది. అప్పటికి, ప్రధానంగా కాన్పూర్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో పార్టీకి 78 మంది సభ్యులున్నట్లు ఆ సంక్షిప్త లేఖ తెలిపింది. వారిలో ప్రముఖులు – మౌలానా హస్రత్ మొహానీ, నారాయణ్ ప్రసాద్ అరోరా (ఎంఎల్‌సి), రామశంకర్ అవాస్థి (ఎడిటర్, వర్తమాన్), రాధా మోహన్ గోకుల్‌జీ, రాంగోపాల్ విద్యాలంకార్(ఎడిటర్, ప్రాణ్‌వీర్) వగైరా.

ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ రెండవ త్రైమాసిక రిపోర్టు 1925 మార్చిలో ప్రచురించబడింది. సభ్యుల సంఖ్య 215గా తెలిపింది. వారిలో 139 మంది యుపినుంచే ఉన్నారు. అదే నెలలో, బ్రిటిష్ కమ్యూనిస్టు ఎంపి సకలత్‌వాలా సత్యభక్తతో మాట్లాడారు.

'ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ భవిష్యత్ కార్యక్రమం' శీర్షికతో (1925 జూన్ 18) సత్యభక్త విడుదల చేసిన కరపత్రంలో, 1925 చివర్లో కాన్పూర్‌లో కాంగ్రెస్ సభలు జరిగే సమయంలో భారత కమ్యూనిస్టుల మహాసభ జరుగుతుందని తొలిసారి ప్రస్తావించటం జరిగింది. పోలీసులు 1925 జులై 7న అతని బుక్‌షాపుపై మళ్లీ దాడి చేశారు. గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టుపార్టీ ప్రచురణలు స్వాధీనం చేసుకున్నారు. భారతదేశం ఒక జైలు స్థితికి దిగజార్చబడిందని సత్యభక్త వ్యాఖ్యానించారు.

### సత్యభక్త పిలుపుకు స్పందన

కాన్పూర్ కుట్రకేసు తదుపరి 'బొంబాయి సోషలిస్టు గ్రూపు' ఒక పార్టీని ఏర్పాటు చేయాలని ఆలోచించినట్లు ఎస్‌వి. ఘాటే తన రచనల్లో రికార్డు చేశారు. ఈ లోపు వారు సత్యభక్త ప్రకటనను చూశారు; కాన్పూర్ మహాసభలో పాల్గొనాలని నిర్ణయించారు. జెపి బగెర్‌హట్ట కూడా అలాగే నిర్ణయించుకున్నారు.

కాన్పూర్ జైల్లో ఉన్న డాంగేను కలుసుకోవటానికి వెళుతున్న విహెచ్ జోషి ద్వారా కాన్పూర్ కమ్యూనిస్టు సభ గూర్చి బొంబాయి గ్రూపుకు తెలిసిందని కెవిన్ జోగ్లేకర్ రాశారు. ''ఆ ఆలోచనను మా బొంబాయి గ్రూపు బలపరిచింది. సాధ్యమైనంత ఎక్కువ మంది పాల్గొనాలని నిర్ణయించాం''. కాన్పూర్ కుట్ర కేసులో డిఫెన్స్‌కు సత్యభక్త సహాయపడుతున్నట్లు జోగ్లేకర్ చెప్పారు.

కాన్పూర్ మహాసభకు హాజరు కావలసిందిగా తనను కోరుతూ సత్యభక్త లేఖ రాసినట్లు ముజఫర్ అహ్మద్ రాశారు. కాన్పూర్ వచ్చిన అహ్మద్ అక్కడ ఘాటే, జోగ్లేకర్, నింబ్‌కార్ తదితరులను కలుసుకున్నారు.

సత్యభక్త చొరవకు బొంబాయి, బెంగాల్ గ్రూపుల నుండేగాక పంజాబ్, మద్రాసు గ్రూపులనుండి కూడా సానుకూల స్పందన లభించింది. ఘాటే చెప్పిన ప్రకారం, కమ్యూనిస్టు గ్రూపులను కాన్పూర్ తీసుకువచ్చే పనిని సత్యభక్త చేశారు. సత్యభక్త ఒక కమిటీ ఏర్పాటు చేసి గణేశ్ శంకర్ విద్యార్థి నుండి, ఆయన 'ప్రతాప్' పత్రికనుండీ సహాయం పొందారు. విద్యార్థి వామపక్షవాది, కమ్యూనిస్టులకు తోడ్పడ్డారు.

కాన్పూర్‌లో సిపిఐ వ్యవస్థాపక మహాసభ ఘనంగా విజయవంతం కావటం తెలిసిందే. సత్యభక్త 'ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ' రద్దుచేయబడింది. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) లాంఛనంగా ఏర్పడింది. దీనిగూర్చి తనకెట్టి అసంతృప్తి లేదని సత్యభక్త రాశారు.

### సత్యభక్త భేదాభిప్రాయాలు – నిష్క్రమణ

కాన్పూర్ మహాసభలో ఏర్పాటైన కేంద్ర కార్యవర్గ కమిటీకి సత్యభక్త ఎన్నికైనారు. అయితే త్వరలోనే ఆయనకు పార్టీతో ముఖ్యంగా అంతర్జాతీయతపై భేదాభిప్రాయాలు తలెత్తాయి, అతను సిఇసి నుండి రాజీనామా చేశారు. ఆ తర్వాత పార్టీనుండి వైదొలిగారు; సానుభూతిపరుడైన జాతీయవాదిగా కొనసాగారు.

వాస్తవానికి పార్టీ స్వభావంపై కాన్పూర్ సభలోనే ఆయనకు, పార్టీకి మధ్య కొన్ని విరుద్ధ అభిప్రాయాలు వ్యక్తమైనాయి. ఇది ఆయన క్రమంగా కమ్యూనిస్టు ఉద్యమానికి దూరం కావటానికి దారితీసింది. సత్యభక్త అభిప్రాయంలో పార్టీ 'కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా'గా కాకుండా 'ఇండియన్ కమ్యూనిస్టు పార్టీగా ఉండాలి. అది పేరు సమస్య కాదు – మొత్తం దృక్పథానికి సంబంధించింది. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ (కొమింటర్న్)కు తాను వ్యతిరేకం కాదని, దానితో స్నేహ సంబంధాలు కోరుకుంటున్నానని, అయితే దానితో ముడివేసుకోరాదన్నది ఆయన అభిప్రాయం.

సత్యభక్త తన హిందీ పక్షపత్రిక 'సామ్యవాది'ని 1926 జనవరి 1న ప్రచురించారు. కాన్పూర్ మహాసభ సమయంలో ప్రచురించాలనుకున్నారు – సాధ్యపడలేదు. సింగారవేలు, మౌలానా అజాద్ సుభానీ, రాధామోహన్ గోకుల్‌జీ రచనలతోపాటు రష్యా, లెనిన్ గూర్చిన వ్యాసాలు అందులో ఉన్నాయి. దాని ప్రారంభ సంచికలను బ్రిటీష్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతని పుస్తకం 'అగలే సాత్ సాల్' (రానున్న ఏడు సంవత్సరాలు)ను కూడా ప్రభుత్వం నిషేధించింది, స్వాధీనం చేసుకుంది. అటు తర్వాత ఆయన 'చాంద్', 'ప్రాణ్‌వీర్' తదితర హిందీ పత్రికల్లో పనిచేశారు, వాటిని విడిచిపెట్టారు. అతడు క్రమంగా అనాధ అయినాడు; 1914లో మధురలో ఒక ఆధ్యాత్మిక ఆశ్రమంలో చేరారు. అయితే రచనలు కొనసాగించారు.

సత్యభక్త చొరవకు బొంబాయి, బెంగాల్ గ్రూపుల నుండే గాక పంజాబ్, మద్రాసు గ్రూపులనుండి కూడా సానుకూల స్పందన లభించింది. ఘాటే చెప్పిన ప్రకారం, కమ్యూనిస్టు గ్రూపులను కాన్పూర్ తీసుకువచ్చే పనిని సత్యభక్త చేశారు. సత్యభక్త ఒక కమిటీ ఏర్పాటు చేసి గణేశ్ శంకర్ విద్యార్థి నుండి, ఆయన 'ప్రతాప్' పత్రికనుండీ సహాయం పొందారు. విద్యార్థి వామపక్షవాది, కమ్యూనిస్టులకు తోడ్పడ్డారు.కాన్పూర్‌లో సిపిఐ వ్యవస్థాపక మహాసభ ఘనంగా విజయవంతం కావటం తెలిసిందే. సత్యభక్త 'ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ' రద్దుచేయబడింది. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) లాంఛనంగా ఏర్పడింది. దీనిగూర్చి తనకెట్టి అసంతృప్తి లేదని సత్యభక్త రాశారు.

ప్రముఖ భారత, విదేశీ చరితార్థులగూర్చి సుమారు 100 జీవిత చరిత్రలు సంక్షిప్తంగా రాశారు.

1857 నుండి 1947 వరకు భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచించారు. అఖండ జ్యోతి ఆశ్రమంలో చేరారు. అయితే వారి నిత్య ప్రార్థనలు, ఆరతి వగైరా కార్యక్రమాల్లో పాల్గొనేవారు కాదు. కమ్యూనిజం పట్ల తన సొంత భాష్యాల్లో విశ్వాసం కొనసాగించారు.

46 సంవత్సరాల ఘటనల అనంతరం సైతం, సిపిఐ కార్యకర్తలతో తనకెట్టి తగాయిదా లేదని ఆయన స్పష్టం చేశారు.

సత్యభక్త 1985 డిసెంబర్ 3న దాదాపు 90 ఏళ్ల వయస్సులో అనాధలాగా ఆశ్రమంలో కన్నుమూశారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో తగు పాత్రకు ఆయన అర్హుడు.

**అనిల్ రాజింవాలె**

## రజాకార్లను ఎదిరించిన యోధులు మొగిలయ్య గౌడ్

అతను ఒంటిచేత్తో కత్తిపట్టిన వీరుడు. రజాకార్లను ఉచకోత కోసిన ధీశాలి. వీర తెలంగాణ విప్లవ పోరాటంలో వీరి స్థానం గొప్పది. తెలంగాణ గడ్డ మీద కత్తి పట్టిన బహుజన వీరుడు మొగిలయ్య గౌడ్. ఆర్య సమాజంలో చేరి దొరలకు వ్యతిరేకంగా ఉద్యమించిన, ఆరడుగుల తెలంగాణ పౌరుషం మొగిలయ్య గౌడ్. వరంగల్‌కు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు. రజాకార్లను ఎదిరించి పోరాడాడు. ఆయన వరంగల్ తూర్పు కోటలో 1918 జనవరి 2న జన్మించాడు. తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్యలు, అన్న బత్తిని రామస్వామి గౌడ్. మొగిలయ్య కోట బడిలో 4వ తరగతి వరకు చదివాడు. అన్నదమ్ములిద్దరు ఆర్యసమాజ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు.అన్న రామస్వామి భూపతి కృష్ణమూర్తి, ఇతర కాంగ్రెస్ వాదులతో కలిసి కాంగ్రెస్, ఆర్యసమాజ్ మీటింగ్ లకు వెళ్లేవాడు, తమ్ముడు అన్ని విషయాలలో అన్నకు తోడుగా ఉంటూ, గౌడ్ కుల వృత్తి అయిన తాళ్లు ఎక్కుతూ వ్యవసాయం చేసేవాడు. స్వతంత్ర అభిలాషను సమాజంలో విస్తృత పరిచే దిశగా పన్నెండవ జాతీయాంధ్ర మహాసభలు 1946లో వరంగల్‌లోని మడికొండలో జరిగాయి. రహస్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండా ఎగురవేయాలనేది దాని ఉద్దేశం. నిజాం రాష్ట్రంలో త్రివర్ణ పతాకావిష్కరణ అధికారికంగా నిషేధించబడింది. జెండా ఎత్తడం అంటే దెబ్బలకు, జైలుశిక్షకు, మరణానికి వెరవకుండా చేసే సాహసోపేత కార్యము. వరంగల్ కోటలో నిగూఢమైన దేశభక్తి కలిగిన యువకులు బత్తిని రామస్వామి గౌడ్, మొగిలయ్య గౌడ్ , సంగరబోయిన కనకయ్య, సంగరబోయిన మల్లయ్య,



నరిమెట్ల రామస్వామి, వడ్లకొండ ముత్తయ్య, పోశాల కనుకయ్య, ఆరెల్లి బుచ్చయ్యలు. ఈ జెండా వందన కార్యక్రమాలను కోట ప్రజల సమక్షంలో నిర్వహించే వారు. స్టేట్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం వరంగల్ లోని చైతన్యం కలిగిన యువకులు వరంగల్ కోటలో జెండా ఎగుర వేసేవారు. 11 ఆగస్టు 1946 ఆదివారం వరంగల్ తూర్పు కోటలో జెండా ఎగుర వేయడానికి వరంగల్, హన్మకొండ నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు యం.యస్. రాజలింగం, టి. హయగ్రీవాచారి, భూపతి కృష్ణమూర్తి, మదూరి రాజలింగం, బత్తిని సోదరులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హయగ్రీవచారి జెండాను ఎగురవేయగా, పిల్లలు పెద్దలంతా జై కొడుతుండగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.అప్పుడే సుమారు రెండు వందల మంది రజాకార్లు, వారి అనుయాయులు మారణాయుధాల తో ఖాసీం షరీఫ్ అనే రజాకార్ నాయకుని అధ్వర్యంలో, జెండా ఎత్తిన నాయకులను చంపడానికి నిజాం అనుకూల నినాదాలను చేస్తూ అక్కడికి చేరుకున్నారు. జెండాను దించి కాళ్ళతో తొక్కి, తగలబెట్టి, అంతా కలిసి బత్తిని రామస్వామి గౌడ ఇంటి వైపు అరుస్తూ, తిడుతూ వచ్చారు. శనిగరం పుల్లయ్య అనే ఆర్యసమాజ్ కార్యకర్త తాటివనంలో ఉన్న మొగిలయ్యను కలిసి రజాకార్ల దాడి గురించి చెప్పాడు. మొగిలయ్య ఒక్క క్షణం నిశ్చేష్టుడై, మరుక్షణం తన ఇంటివైపు పరుగుతీసాడు. రజాకార్ల దాడి బీభత్సంగా సాగుతుంది. ఏ క్షణమైన ఆ ఇంట్లో ఉన్న వాళ్లంతా వందల మంది రజాకార్ల చేతుల్లో చనిపోయేట్టుగా ఉందని భావించి, తన ఇంటి వెనుక దర్వా జా నుండి రజాకార్ల కంటబడకుండ ఇంట్లోకి వెళ్ళి, మెరుపు వేగంతో ఇంటి సూరు లోని తల్వార్ ను సర్రున గుంజి, మెరుపులా రజాకార్ల సమూహం మధ్య ప్రత్యక్ష మయ్యాడు. మొగిలయ్య అరుస్తూ రజాకార్ల మూకపై పడి నరకడం మొదలుపెట్టాడు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో సహా, పచ్చి నెత్తురు తాగే రజాకార్లంతా చీమల పుట్ట చెదిరినట్లుగా చెదిరిపోయారు. దూరంగా చెదిరిపోయిన రజాకార్లు తిరిగి మొగిలయ్య పై మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. జెండా ఎత్తిన నాయకులకు ప్రాణ భిక్ష పెట్టి, 25సంవత్సరాల వయస్సులోనే అమరుడైన నిష్కళంక దేశభక్తుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అమరత్వం చిరస్మరణీయంగా మిగిలిపోవాలని వరంగల్ నడిబొడ్డున గల జెపిఎన్ రోడ్ లో 1954 లో మొగిలయ్య స్మారక భవనాన్ని ప్రజలు ఏర్పాటు చేసా రు. వారిపోరాటం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాలి. వారి జయంతిని స్మరించుకుందాం.

**కామిడి సతీష్ రెడ్డి**, 9848445134.

## మహిళా తేజం ఆరుట్ల కమలాదేవి



తెలంగాణ సాయుధ పోరాట నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు ఉన్నత ఆశయాలు కలిగిన కమ్యూనిస్టు, ఆంధ్ర రాష్ట్ర మహిళా ఉద్యమ నిర్మాణంలో నిరంతర కృషి చేసిన 'ధీర వనిత', నిజాం పాలనను అంతమొందించుటకు జరిగిన పోరాటంలో నిస్వార్థంగా, అంకితభావంతో పోరాటంలో పాల్గొన్న వీర వనిత ఆరుట్ల కమలాదేవి. ఆరుట్ల కమలాదేవి యాదాద్రి జిల్లా, ఆలేరు మండలం, మంతపురి గ్రామంలో పుట్టింది. తల్లిదండ్రులు ఆమెకు రుక్మిణి అని పేరు పెట్టారు. మధ్యతరగతి రైతు కుటుంబం వారిది. అది నిజం పాలనలో పౌర హక్కులకు స్వేచ్ఛ లేని కాలం. మూఢవిశ్వాసాలు, కులం మతతత్వం, అంటరానితనం వ్యవస్థని శాసిస్తున్న రోజులవి, పల్లెటూర్లలో పాఠశాలలు ఉండేవి కావు, ఊహించడం కూడా తప్పే, అటువంటి కాలంలో భర్త ఆరుట్ల రామచంద్ర రెడ్డి, కమలాదేవిని చదివించాలని అనుకున్నాడు. కమలాదేవి మాడపాటి హనుమంతరావు నెలకొల్పిన బాలికల పాఠశాలలో చేరింది. అక్కడే బాలికల హాస్టల్‌లో కమలాదేవి ప్రథమ విద్యార్థిగా ప్రవేశించింది. పట్టుదలతో చదివి మెట్రిక్ పూర్తి చేసింది. విద్యతో పాటు రాజకీయాలు అర్థం చేసుకుని మహిళా ఉద్యమాలలో పాల్గొన్నారు. అప్పుడు తెలంగాణలో నిజాం పాలన ఉండేది, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఆలోచనల ప్రకారం నిజాం పాలన సాగేది. సంస్థానాధీశులు, దేశ్ ముఖ్‌లు లక్షల ఎకరాల భూమిని తాము ఆధీనంలో ఉంచుకునేవారు, భూస్వాములు. గ్రామీణ పెత్తందార్ల కింద గ్రామ ప్రజలు, రైతులు కష్టాలు పడ్డారు. అన్ని కులాల వారు అణిగి ఉండాల్సిందే. వెట్టిచాకిరి పేరుతో ప్రతిఫలం లేకుండా భూస్వాములు ఇండ్లలో పని చేయాలి. తెలుగు భాషలో చదువుకునే అవకాశాలు లేవు పాఠశాలలు, గ్రంథాలయాలు స్థాపనకు అడ్డంకులు ఉండేవి. ఇట్లాంటి గోసను కమలాదేవి సహించలేకపోయింది. వంటశాల పేరుతో తలుపులు, కిటికీలూ లేని స్థలంలో విద్యార్థులను పోగుచేసి కమలాదేవి బడిని, గ్రంథాలయాన్ని నడిపింది. తెలంగాణలో ప్రజోద్యమజ్వాలాలు. ఆంధ్ర మహాసభ ఒక ఉద్యమంగా రూపొందుతున్న సందర్భం. ఇటువంటి సమయంలో స్త్రీలకు ఆత్మ రక్షణ అవసరమని భావించింది కమలాదేవి. 'మహిళా ఆత్మ రక్షణ' శిబిరంలో సైనిక శిక్షణ పొందింది. భర్తతోపాటు తెలంగాణ సాయుధ సమరంలో అడుగు పెట్టింది. పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నది. చల్లూరు గుట్టలో జరిగిన చారిత్రాత్మక పోరాటంలో అపరాకాళివలె విజృంభించింది. కమలాదేవికి పోరాటంలో జబ్బు చేసింది, ఆసుపత్రికి తీసుకెళ్తుండగా నిజాం పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. వరంగల్, ఔరంగాబాద్,సికింద్రాబాద్ లో జైలు శిక్షను అనుభవించింది. జైలులోను హక్కుల కోసం పోరాడిన ధీశాలి , భూస్వాముల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ యోధురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎగిసిన అగ్నిజ్వాల. 1952 మొదటి సాధారణ ఎన్నికల్లో ఆలేరు నుండి అత్యధిక ఓట్లు మెజారిటీతో శాసనసభకు ఎన్నికయింది. స్వతంత్ర భారత దేశంలోని రాష్ట్రంలో మొట్టమొదటి ప్రతిపక్ష ఉపనాయకురాలుగా చరిత్ర సృష్టించింది. ప్రజల దైనందిన సమస్యలపై అసెంబ్లీ లోపల బయట క్రియాశీలకంగా పోరాడింది. కమలాదేవిని 1998లో కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. కమలాదేవిది సహృదయం సత్యాన్వేషి ఆమె. కష్టాల నుండి శాశ్వత విముక్తిని సాధించే వరకు నిద్రపోని వ్యక్తిత్వం ఆమెది, తెలుగు మహిళలకు వెలుగు బాట చూపిన పుణ్యమూర్తి, గొప్ప మానవత వాది కమలాదేవి జనవరి 1వ తేది 2001న కన్నుమూశారు.

**దేవులపల్లి రమేశ్**, 9963701294

# తమిళనాట తొలి గాజు వంతెన ప్రారంభం



**చెన్నై:** దేశంలోని మొట్టమొదటి గాజు వంతెన ప్రారంభమైంది. తమిళనాడులో దీనిని లాంఛనంగా ప్రారంభించారు. తమిళనాడు ప్రభుత్వం రూ.37 కోట్లతో కన్యాకుమారిలో ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. నూతన గాజు వంతెనను ముఖ్యమంత్రి ఎంకే స్టాలి న్ ప్రారంభించారు. వివేకానంద మెమోరియల్ నుంచి కన్యాకుమారిలో తిరువల్లూర్ విగ్రహం వరకు ఈ వంతెన ఏర్పాటు చేశారు. గాజుతో తయారు కావడం తో వంతెనపై నుంచి కింద సముద్ర అందాలను వీక్షించే అద్భుత అనుభవం ప ర్యాటకులకు కలుగుతుంది. విల్లు ఆకారంలో నిర్మించిన ఈ వంతెన వీడియోను స్టాలిన్ ఎక్స్‌లో పంచుకున్నారు. వంతెన అద్భుత నిర్మాణం, డిజైన్, చుట్టుపక్కల అందమైన దృశ్యాలతో ఆ వీడియో ఉంది. ప్రారంభోత్సవం సందర్భంగా వంతెనపై ముఖ్యమంత్రి నడిచారు. ఈ గాజు వంతెన పొడవు 77 మీటర్లు (252 అడుగులు), వెడల్పు 10 మీటర్లు. వివేకానంద రాక్ మెమోరియల్‌ను 133 అడుగుల ఎత్తైన తిరువల్లూవర్ విగ్రహంతో కలుపుతుంది. గతంలో ఈ రెండు క్షేత్రాల మధ్య ప్రయాణానికి జెట్టీలు వాడేవారు. ఇప్పుడు వంతెన అందుబాటులోకి వచ్చింది. దీనిపై నడుచుకుంటూ ప్రకృతి అందాలను వీక్షిస్తూ గమ్యస్థానానికి చేరుకోవచ్చు. అంతేకాకుండా ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది.

# కేరళపై విద్వేష ప్రచారం

## బిజెపి నేత వ్యాఖ్యలను ఖండించిన సిఎం విజయన్

**తిరువనంతపురం :** దక్షిణాది రాష్ట్రం కేరళ 'మినీ పాకిస్తా న్' అంటూ మహారాష్ట్ర మంత్రి నితేశ్ రాణే చేసిన వ్యాఖ్యలను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా ఖండించారు. కేరళపై ద్వేషపూరిత ప్రచారాలను ప్రతిబింబిస్తుందని అన్నారు. 'కేరళను 'మినీ పాకిస్తాన్' గా పేర్కొం టూ మహా రాష్ట్ర మత్స్య, ఓడరేవుల మంత్రి నితేశ్ రాణే చేసిన అవమానకరమైన వ్యాఖ్యలు తీవ్రంగా దురుద్దేశం తో కూడినవి. పూర్తిగా ఖండించదగినవి. లౌకికవాదం, మ త సామరస్యానికి నిలయమైన కేరళపై సంఘ్ పరివార్ నిర్వహిస్తున్న ద్వేషపూరిత ప్రచారాలను ఇటువంటి వా క్యాతుర్యం ప్రతిబింబిస్తుంది. కేరళపై జరిగిన ఈ దుష్ట దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. సంఘ్ పరివార్ ద్వేషపూరిత ప్రచారానికి వ్యతిరేకంగా అన్ని ప్రజాస్వా మ్య, లౌకిక శక్తులు ఐక్యంగా ఉండాలని పిలుపునిస్తు న్నాం' అని సీఎం విజయన్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయకుడు నారాయణ్ రాణే కుమారుడు, 42 ఏళ్ల నితీశ్ రాణే దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో మత్స్య, ఓడరేవుల అభివృద్ధి శాఖను నిర్వహిస్తున్నారు. ఇటీవల ఒక బహిరంగ సభలో... కేరళ మినీ పాకిస్తాన్. అందుకే రాహుల్ గాంధీ, అతని సోదరి అక్కడ నుంచి ఎన్నికయ్యారు. ఉగ్రవాదులందరూ వారికి ఓటు వేస్తారు. ఇది నిజామా అని మీరు అడగవచ్చు. ఉగ్రవాదులను తమతో తీసుకెళ్లి వారు ఎంపీలుగా మారారు' అని రాణే వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర స్పందన వచ్చింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి అతుల్ లోండే మాట్లాడుతూ 'నితేశ్ రాణే నుంచి ఇంకేం ఆశించవచ్చు? ఆయన దీన్ని చేయడానికి మాత్రమే ఎన్నికయ్యారు. అయితే నేను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, దేవేంద్ర ఫడ్నవీస్‌ను అడగాలనుకుంటున్నాను. ఆ వ్యక్తి (రాణే) ఒక మంత్రి, భారతదేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడటానికి రాజ్యాంగ ప్రమాణం చేశారు. ఇప్పుడు ఆయన దేశంలోని ఒక రాష్ట్రాన్ని పాకిస్తాన్ అని ముద్ర వేస్తున్నారు. అక్కడి ఓటర్లను 'ఉగ్రవాదులు' అని పిలుస్తున్నారు. మంత్రి పదవిలో ఉండే హక్కు ఆయనకు ఉందా?' అని ప్రశ్నించారు. 'ప్రధాని మోదీ కేవలం లక్ష ఓట్ల తేడాతో గెలిచినందున బీజేపీ నాయకులు ఆందోళన చెందుతున్నారు, ప్రియాంక గాంధీ వాద్రా గెలుపును (4 లక్షల ఓట్ల తేడాతో) వారు జీర్ణించుకోలేకపోతున్నారు' అని శివసేన (యూబీటీ) నాయకుడు ఆనంద్ దూబే అన్నారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ (ఎస్‌పీ) ప్రతినిధి క్లైడ్ క్రాస్టో మాట్లాడుతూ 'నితేశ్ రాణే ఎప్పుడూ ఇలాగే మాట్లాడుతుంటాడు. ఈ ప్రకటనలతో వారు ఏకీభవిస్తున్నారో లేదో బీజేపీ నేతల స్పష్టం చేయాలి. బీజేపీ కేరళ, భారతదేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ ప్రకటనలు బుద్ధిహీనుల నుంచి మాత్రమే వస్తాయి. ఇది అవమానం లాంటిది' అని విమర్శించారు.



### మంత్రి నితీశ్‌రాణేపై వెంటనే చర్యలు

కేరళ వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర మంత్రి నితీశ్ రాణేపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ రాజ్య సభపక్షనేత పి.సంధోష్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగ ళవారం నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఒక లేఖ రాశారు. కేరళ మినీ పాకిస్తాన్ అంటూ మంత్రి నితీశ్‌రాణే బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేశారని, ఈ వ్యాఖ్యలు లక్షలాది కేరళ ప్రజల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. ఈ వ్యాఖ్యలు విభజన రాజకీయలను రెచ్చగొట్టడమే అవుతోంది అని, ఇది రాజ్యాంగ వ్యతిరేకం అని, వెంటనే మహారాష్ట్ర మంత్రివర్గం నుంచి నితీశ్‌రాణేను డిస్మిస్‌చేయాలని ఆయన మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్‌కు విజ్ఞప్తి చేశారు.

# నన్ను తిట్టి ప్రయోజనం లేదు

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో పూజారి సమ్మాన్ అమలు చేయండి :కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:** 'నన్ను తిట్టి ప్రయోజనం లేదు. నన్ను విమర్శిస్తే దేశానికి ఎలాంటి మేలు జరగదు. మేము తెచ్చే కొత్త పథకాన్ని విమర్శించడం మానేసి మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ దీనిని అమలు చేసేందుకు ప్రయత్నించడం. తద్వారా నలుగురికి మంచి చేసినవారు కాగలరు' అని బీజేపీ నేతలకు ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ హితవు పలికారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ పూజారి గ్రంథి సమ్మాన్ యోజనపై బీజేపీ విమర్శలను కేజ్రీవాల్ తప్పు పట్టారు. 'నన్ను ఎందుకు దూషిస్తున్నారు? ఎందుకు విమర్శిస్తున్నారు. దీంతో ఎవరికి ప్రయోజనం? అని ఎక్స్ మాధ్యమంగా బీజేపీని ప్రశ్నించారు. ఈ విమర్శలతో దేశానికి ప్రయోజనం ఉంటుందా అని నిలదీశారు. '20 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. 30ఏళ్లుగా గుజరాత్‌ను ఏలుతోంది. కానీ పూజారులకు, గ్రంథిలకు గౌరవమిచ్చిన దాఖలాలు లేవు. ఢిల్లీలోని మా ప్రభుత్వం 'పూజారిగ్రంథి సమ్మాన్ యోజన'ను తీసుకొచ్చి ఆదర్శంగా నిలిచింది. బీజేపీ విమర్శలు మానేసి, ఈ పథకాన్ని తమ పార్టీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయడం మేలు' అని కేజ్రీవాల్ అన్నారు. అయితే ఆప్ కొత్త పథకాన్ని రాజకీయ గిమ్మిక్కుగా బీజేపీ పేర్కొంది. 17 నెలలుగా బకాయి పడిన వేతనాలు చెల్లించాలంటూ కేజ్రీవాల్ నివాసం వద్ద ఇమామ్‌లు నిరసనలు తెలుపుతున్నారని, కేజ్రీవాల్ మాత్రం కొత్త స్కీమ్ అంటూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించింది. వరుసగా నాలుగోసారి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆప్ విశ్వ ప్రయత్నం చేస్తోంది. వర్గాల వారీగా హామీలు కుమ్మరిస్తోంది. తిరిగి అధికారంలోకి వస్తే ఆలయాల్లోని పూజారులు, గురుద్వారాలోని గ్రంథిలకు నెలకు రూ.18 వేల గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించింది. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. దీనికి ముందు 'మరగత్ వాలే బాబా టెంపుల్'ను కేజ్రీవాల్, ఆయన భార్య సునీత దర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. 'పూజారిగ్రంథి సమ్మాన్ యోజన' పథకం కింద ఆలయ మహంత్ పేరును స్వయంగా కేజ్రీవాల్ రిజిస్టర్ చేశారు. కేజీవాల్ మాట్లాడుతూ సమాజంలో పూజారులు, గ్రంథీలు కీలక పాత్ర పోషిస్తున్నారని, అయితే తరచూ వారు నిర్లక్ష్యానికి గురవుతున్నారని అన్నారు. వారికి సహాయంగా నిలబడేందుకు దేశంలోనే తొలిసారి ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నామని చెప్పారు.



# 'ఈశాన్యం' హింస...

## మణిపూర్‌లోనే 77 శాతం !

**న్యూఢిల్లీ :** 2023లో ఈశాన్యభారతంలో జరిగిన మొత్తం హింసలో 77 శా తం మణిపూర్‌లోనే జరిగిందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజా వార్షిక నివేదిక పేర్కొంది. ఆ ఏడాది నుంచి మెజారిటీ మెయితీ, గిరిజన కుకీ తెగల మధ్య దీర్ఘ కాలంగా జాతి హింసకు సంబంధించిన ఘటనలు పెరిగాయి. అంతకుముందు ఏడాది 2022తో పోలిస్తే పౌరులు, భద్రతా దళాల సిబ్బంది మరణాలు పెరిగాయి. ఎంహెచ్‌ఏ వార్షిక నివేదిక ప్రకారం 2023లో ఈశాన్య ప్రాంతంలో జరిగిన మొత్తం హింసాత్మక సంఘటనల్లో రాష్ట్రం 77 శాతంగా ఉంది. ఈశాన్య ప్రాంతంలో జరిగిన మొత్తం 243 హింసాత్మక ఘటనల్లో 187 మణిపూర్‌లోనే జరిగాయి. మణిపూర్‌లో చొరబాటు వ్యతిరేక స్క్వాడ్స్ 33 మంది చొరబాటుదారులను హతమార్చాయి , అలాగే 184 మంది చొరబాటుదారులను అరెస్టు చేయడంతో పాటు 49 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. 31 ఆయుధాలతో 80 మంది చొరబాటు దారుల సంస్థల సభ్యులు లొంగిపోయారు. 2023 మే 3న మణిపూర్‌లో మెయితీ, కుకీ జాతుల మధ్య పెద్ద ఎత్తున జాతి హింస చెలరేగింది. హింస ఫలితంగా అనేక మంది ప్రాణ నష్టం, గాయాలు , దహన సంఘటనలు చోటు చేసుకున్నాయి. హింసాకాండ సమస్య ప్రధానంగా రాష్ట్ర పరిధిలోని పబ్లిక్ ఆర్డర్ నిర్వహణకు సంబంధించినది అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన విధంగా కేంద్ర ప్రభుత్వం తన మద్దతును నిలకడగా అందిస్తోంది. ఈ పరిస్థితిని పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ , స్థిరమైన చర్యలను తీసుకుందని వార్షిక నివేదిక పేర్కొంది. మణిపూర్‌లోని ఉన్నత అధికారులతో నిమగ్నమై, సెంట్రల్ సాయుధ పోలీస్ బలగాలు, ఆర్మీ, అస్సాం రైఫిల్స్ కాలమ్స్ అదనపు కంపెనీలను క్రమంగా మోహరించడం, హెలికాప్టర్లు, డ్రోన్లను మోహరించడం,ఏకీకృత కమాండ్ సిస్టమ్‌ను అమలు చేయడం ద్వారా తక్షణ చర్య ప్రారంభించబడింది. రాష్ట్రంలో జరిగిన హింసలో ఇప్పటివరకు 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు.



### నన్ను క్షమించండి

### ప్రజలకు మణిపూర్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

మణిపూర్‌లో జాతుల మధ్య సంఘర్షణ కారణంగా 250 మంది ప్రాణాలు కోల్పోవడం, వేలాది మంది నిరాశ్రయులుగా మారడం పట్ల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరెన్ సింగ్ క్షమాపణ చెప్పారు. అన్ని జాతుల ప్రజలు గతంలో జరిగిన తప్పులను మరిచిపోయి, క్షమించి, తిరిగి అంతా కలిసి శాంతియుత, జీవితం గడపాలని, మణిపూర్ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఇంఫాల్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గడిచిన మూడు నాలుగు నెలలో రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులు తనకు నూతన సంవత్సరంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయనే నమ్మకాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగిన దానికి తాను క్షమాపక్షణ చెప్పాలనుకుంటున్నానని, అనేక మంది ప్రజలు తమకు ప్రియమైన వారిని కోల్పోయారని, మూడు నాలుగు నెలలుగా నిలకడగా శాంతియుత పరిస్థితులు ఉన్నాయని, ఇది నూతన సంవత్సరంలో సాధారణ పరిస్థితికి తీసుకువస్తుందనే నమ్మకం కలిగించిందన్నారు. 2023 మే నుంచి ప్రారంభమైన జాతుల సంఘర్షణల్లో భాగంగా ఇటీవల కాల్పుల ఘటనలు తగ్గిపోయాయని చెప్పారు. 2023 మే నుంచి అక్టోబర్ వరకు 408, నవంబర్ నుంచి 2024 ఏప్రిల్ వరకు 345 కాల్పుల ఘటనలు నమోదయ్యాయని, ఈ ఏడాది మే నుంచి ఇప్పటి వరకు 112 మాత్రమే అలాంటి ఘటనలు నమోదైనట్లు వెల్లడించారు. లూటీ అయిన ఆయుధాలలో 3,112ను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు, 2,511 పేలుడు పదార్థాలను పట్టుకున్నట్టు బీరెన్ తెలిపారు. అంతే కాకుండా 625 మందిని అరెస్టు చేసినట్లు, 12.047 ఎఫ్ఐఆర్‌లు ఇప్పటి వరకు నమోదైనట్లు పేర్కొన్నారు. ఇంఫాల్ లోయకు చెందిన మెయితీలు, పక్కనే ఉండే పర్వత ప్రాంత కుకీ – జో జాతులకు మధ్య జరిగిన ఘర్షణలలో 250 మంది చనిపోగా, అనేక మంది నిరాశ్రయులయ్యారు.

### ప్రధాని క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్

మణిపూర్‌లో జాతుల ఘర్షణ పట్ల ఆ రాష్ట్ర సిఎం బీరెన్ సింగ్ క్షమాపణ చెప్పిన నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఎందుకు మణిపూర్‌కు వెళ్ళి క్షమాపణ చెప్పరని కాంగ్రెస్ ప్రశ్నించింది. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచమంతా చుట్టేస్తున్న మోదీ 2023 మే 4 నుంచి మణిపూర్‌కు మాత్రం ఉద్దేశ్యపూర్వకంగా వెళ్ళడం లేదన్నారు. ఇంతటి నిర్లక్ష్యం ఎందుకనేది మణిపూర్ ప్రజలకు అర్థం కావడం లేదని అన్నారు.

# సమష్టి ప్రయత్నంతో మార్పు సాధించాం: మోదీ



**న్యూఢిల్లీ:** మరికొన్ని గంటల్లో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టనున్న సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ ఓ పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయత్నించి... 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఈ ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

# యుపి ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ

## శిరోమణి గురుద్వారా పర్బందక్ కమిటీ డిమాండ్



**చండీగఢ్:** ఉత్తరప్రదేశ్‌లో ముగ్గురు సిక్కు యువకులను ఖలిస్థానీ ఉగ్రవాదులని ఎన్ కౌంటర్ చేయడంపై జ్యుడిషియల్ విచా రణకు శిరోమణి గురుద్వారా పర్బందక్ కమిటీ (ఎస్‌జీపీసీ) డిమాండ్ చేసింది. పం జాబ్ యువకులే లక్ష్యంగా కుట్రపూరి తంగా ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని ఆరోపిం చింది. 'ఇది తీవ్రంగా పరిగణించాల్సిన అంశం. పంజాబ్ యువతే లక్ష్యంగా జరిగిన కుట్ర. ఈ ఎన్‌కౌంటర్‌పై జ్యుడిషియల్ విచారణ జరిపించాల్సిందే' అం టూ ఎస్‌జీపీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంగళవారం తీర్మానించింది. కాగా, ముగ్గురు యువకుల హత్యపై ఫిలిభిత్‌లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఖాలిస్థానీ జిందాబాద్ దళం (కేజెడ్ఎఫ్) తీవ్రవాదులు వరింద్ సింగ్ అలియాస్ రవి, గుర్విందర్ సింగ్, జషన్‌ప్రీత్ సింగ్ అలియాస్ ప్రతాప్ సింగ్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేయడానికి సంబంధించి డిసెంబరు 23న ఫిలిభిత్‌లో మొదటి కేసు నమోదైంది. ఆ మరుసటి రోజు అనగా 24వ తేదీన పురన్‌పూర్ పోలీసు అవుట్‌పోస్టు ఇన్‌చార్జి అమిత్ కుమార్ ఫిర్యాదుకు వ్యతిరేకంగా రెండవ కేసు, 25వ తేదీన సిక్స్ ఫర్ జస్టిస్‌కు చెందిన గుర్‌పత్‌వంత్ సింగ్ పన్నున్‌పై ఫిలిభిత్ పోలీస్ సైబర్ సెల్‌లో మూడవ కేసు నమోదైంది.

# జనవరిలో ఇస్రో 100వ మిషన్..

## నింగిలోకి దూసుకెళ్లనున్న జిఎస్ఎల్‌వి



**న్యూఢిల్లీ :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) జనవరి 2025లో జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి) ఎన్‌విఎస్02 ప్రయోగం చేపట్టనున్నది. ఈ మిషన్ కోసం సన్నాహాలు చేస్తుంది. వచ్చే ఏడాది ప్లాన్ చేసిన పలు మిషన్‌లో జిఎస్ఎల్‌వి మిషన్ ఒకటని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ తెలిపారు. ఇస్రో సోమవారం రాత్రి విజయవంతంగా స్పాడెక్స్ మిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సోమ్‌నాథ్ ఈ ప్రకటన చేశారు. మే 29, 2023న జిఎస్ఎల్‌వివిఎఫ్12 రాకెట్ ఎన్ఎస్‌వి01 ఉపగ్రహాన్ని జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జిటిఐ)లోకి విజయవంతంగా ప్రవేశపెట్టిందని సోమ్‌నాథ్ పేర్కొన్నారు. ఎన్‌విఎస్04 ఉపగ్రహంలో స్వదేశీ అటామిక్ క్లాక్ ఉంటుందన్నారు. ఇది ఇండియన్ కాన్స్టెలేషన్‌తో నావిగేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. కవరేజ్ కోసం ఎల్1 బ్యాండ్ సిగ్నల్ కలిగి ఉంటుందన్నారు. ఎన్‌విఎస్2 మిషన్‌తో మరింత పురోగతి సాధించాలని భావిస్తున్నామన్నారు. అధునాతన ఫీచర్స్‌తో నావిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు.



### చంద్రయాన్–4పై కీలక సమాచారం..

ఇస్రో చీఫ్ ఈ సందర్భంగా చంద్రయాన్4 మిషన్‌పై కీలక సమాచారాన్ని వెల్లడించారు. మిషన్‌లో వివిధ మాడ్యూల్స్ ఉంటాయని.. వేర్వేరు సమయాల్లో ప్రయోగించనున్నట్లు తెలిపారు. రెండు వేర్వేరు మాడ్యూల్స్‌లో ఒకేసారి కలుపనున్నట్లు తెలిపారు. ఈ మాడ్యూల్స్ కక్షలోకి చేరుకోవాల్సి ఉంటుందని.. ఆ తర్వాత భూమి కక్ష్య, చంద్రుడి కక్ష్యలో రెండింటిలోనూ డాక్ చేయాల్సి ఉంటుందన్నారు. చంద్రుడిపై దిగి విజయవంతంగా తిరిగి రావడమే చంద్రయాన్4 లక్ష్యమని సోమ్‌నాథ్ స్పష్టం చేశారు. స్పాడెక్స్ మిషన్‌లో పంపిన రెండు ఉపగ్రహాల డాకింగ్ జనవరి 7 వరకు పూర్తవుతుందన్నారు. చంద్రయాన్4కి ఇది పరీక్ష లాంటిదన్నారు. డాకింగ్ ప్రక్రియ సోమవారం మొదలవుతుందని.. ఇందులో అనేక ప్రక్రియలుంటాయన్న ఆయన.. డాకింగ్ తుది ప్రక్రియ జనవరి 7వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఇస్రోకి స్పాడెక్స్ మిషన్ కీలక మైలురాయి అని ఇస్రో చైర్మన్ తెలిపారు. వచ్చే ఏడాది 100వ ప్రయోగానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

# బచ్ వ్యక్తిగత సమాచారం ఇవ్వలేం: సెబీ



**న్యూఢిల్లీ:** సెబీ చైర్‌పర్సన్ మాధవి పూరి బచ్‌తో పాటు ఆమె కుటుంబ సభ్యుల ఆస్తుల డిక్లరేషన్ల తేదీలను వెల్లడించేందుకు సెబీ నిరాకరించింది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కార్యకర్త లో కేశ్ బత్రా (రిటైర్డ్) ఈ వివరాలు కోరారు. ఆస్తుల వివరాలు కాదు కేవలం డిక్లరేషన్ తేదీలను కోరుతున్నట్లు బత్రా స్పష్టంచేశారు. అలాగే, స్వప్రయోజనాలకు విఘాతం కలగవచ్చన్న కారణంగా ఏ యే వ్యవహారాల నుంచి బచ్ తప్పుకున్నారో వెల్లడించాలన్నారు. బత్రా ప్రశ్నలకు సెబీ సమాధానా న్ని నిరాకరించింది. విశ్వసనీయ వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయలేమని పేర్కొంది. ఇందుకోసం ఆర్టీఐ చట్టం, 2005లోని సెక్షన్ 8(1)(ఇ) కింద మినహాయింపు ఉన్నట్లు తెలిపింది. తమ నుంచి ఈ మేరకు విశ్వసనీయ వ్యక్తిగత సమాచారాన్ని కోరడంతో కలిగే ప్రజాప్రయోజనాన్ని ప్రశ్నించింది. అదానీ గ్రూపుతో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో బచ్ వివాదంలో చిక్కుకున్నారు. సెబీ తీరును బత్రా తప్పుపట్టారు. ప్రభుత్వానికి బచ్ ఇచ్చిన డిక్లరేషన్ల ప్రతులు ఇచ్చేందుకూ సెబీ నిరాకరించిందని చెప్పారు. డిక్లరేషన్ల తేదీలనూ వెల్లడించడం లేదన్నారు. వేర్వేరు కారణాలతో సమాచారాన్ని నిరాకరించే సెబీని ఎలా నమ్మగలమని ప్రశ్నించారు. 'సెబీ సమర్థ పనితీరు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా పన్ను చెల్లింపుదారుల డబ్బుపై ప్రభావం చూపుతుంది. నేను కోరిన సమాచారం ఇవ్వకపోవడానికి గత మూడు నెలలుగా సెబీ వేర్వేరు కారణాలు చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సెబీ విశ్వసనీయతపై సందేహాలు వస్తాయి. ఈ సంస్థను నమ్మగలమా' అని బత్రా వ్యాఖ్యానించారు.

# ఒకేసారి 50 వాహనాలు పంక్చర్



**ముంబై:** రాత్రివేళ ఒకేసారి 50 వాహనాలు పంక్చర్‌కు గురైన ఘటన మహారాష్ట్రలో చోటుచేసుకొంది. ముంబై నాగపూర్ సమృద్ధి హైవేపై జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల రాత్రి 10 గంటల ప్రాంతంలో వాషిం జిల్లాలోని మాలెగావ్ మీదుగా వెళుతున్న కార్లు, ట్రక్కులు వరుసగా పంక్చర్ అయ్యాయి. దీంతో రహదారిపై కొన్ని గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయింది. ఎలాంటి సాయం అందకపోవడంతో రాత్రంతా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే... ఇనుప బోర్డు రోడ్డుపై పడి ఉండడంతోనే ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన దశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు... ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేదా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా ఈ చర్యకు పాల్పడ్డారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో జల్నా జిల్లాలోని ఇదే హైవేపై రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా... నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

# ప్రకృతి విలయాలు... మానవ ప్రేరేపిత విషాదాలు



**న్యూఢిల్లీ:** ప్రతి సంవత్సరం కొన్ని తీపి గుర్తులను, విషాద జ్ఞాపకాలను వదిలి వెళ్తుంది. 12 నెలల కాలంలో మర్చిపోలేని అనుభూతులు కొన్ని కాగా... మరపురాని భయంకర క్షణాలు మరికొన్ని ఉంటాయి. ప్రకృతి ప్రకోపిస్తే... వినాశనం తప్పదనడానికి 2024లో ప్రపంచ వ్యాప్తంగా జరిగిన కొన్ని సంఘటనలే నిదర్శనం. 2024లో సంభవించిన ప్రధాన ప్రకృతి వైపరీత్యాలు, కొన్ని మానవ ప్రేరేపిత విషాదాల గురించి తెలుసుకుందాం... 2024 సంవత్సరం ప్రారంభం రోజునే జపాన్ గడగడలాడిపోయింది. 'నోటో' ద్వీపంలో జనవరి 1న భారీ భూకంపం సంభవించింది. చాలా కట్టడాలు భూస్థాపితమయ్యాయి. ఈ ఘటనలో 280 ప్రాణాలు కోల్పోయినట్లు అధికార గణాంకా లు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో పొంచి ఉన్న ప్రమాదం, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల గురించి చెప్పేందుకు ఈ ఘటన ఓ ఉదాహరణ. ఇథియోపియాలోని గోఫా ప్రాంతంలో జులై 21, 22 తేదీల్లో పెద్ద మొత్తంలో కొండచరియలు విరిగిపడ్డాయి. కెంచో, షాచా, గోజ్డీ తదితర ప్రాంతాల్లో సంభవించిన ఈ ప్రకృతి విపత్తు కారణంగా 250 మంది మరణించారు.

### వయనాడ్ విలయం

కేరళలోని వయనాడ్‌లో జులై 30న సంభవించిన విలయం యావత్ భారతదేశాన్ని కలవరపెట్టింది. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే... ఏం జరుగుతుందో చెప్పేందుకు ఇదే నిదర్శనం. వయనాడ్ జిల్లాలో భారీగా వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడి 254 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది నిరాశ్రయులయ్యారు. అగ్రరాజ్యం అమెరికాను 'హెలెన్ తుపాను' కలవరపరిచింది. సెప్టెంబరులో అమెరికా దక్షిణప్రాంతంలో 'హెలెన్' సష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. 235 మంది మత్యువాత పడినట్లు గణాంకాలు వెల్లడించాయి. 2005 ఆగస్టులో సంభవించిన 'కత్రినా' తుపాను తర్వాత ఇదే అత్యంత భయంకరమైనదని అమెరికా ప్రభుత్వం వెల్లడించింది. ఆఫ్రికా దేశమైన మొజాంబిక్‌లో చిడో తుపాను మరణ శాసనం రాసింది. ఈ జల విలయం కారణంగా 94 మంది ప్రాణాలు కోల్పోగా... సుమారు 6.22 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఆహార పదార్థాలన్నీ గంగపాలు కావడంతో సాయం కోసం అక్కడి ప్రజల ఎదురు చూపులు, ఎక్కడ తలదాచుకోవాలో తెలియక... కుటుంబాలతో కలిసి అక్కడి ప్రజలు పడిన ఆవేదన అంతాఇంతా కాదు. తూర్పు ఆసియాలో యాగీ టైఫూన్ బీభత్సం సష్టించింది. వియత్నాం సహా మైన్మార్, లావోస్ దేశాల్లో బీభత్సం సష్టించింది. సెప్టెంబరులో సంభవించిన ఈ జల విలయం సుమారు 844 మందిని బలి తీసుకుంది. మౌలిక సదుపాయాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. తరచూ తుపానులు సంభవించే ఈ ప్రాంతంలో ఎలాంటి ముందస్తు చర్యలు అవసరమో తెలియజెప్పేందుకు ఈ సంఘటన ఓ ఉదాహరణ.

మాస్కోలోని అతి పెద్ద సంగీత కచేరీ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో వందలాది మంది ఆనందోత్సాహాల మధ్య మునిగితేలుతుండగా... కొందరు దుండగులు అందులోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మార్చి 22న జరిగిన ఈ ఘటనలో 154 మంది ప్రాణాలు కోల్పోయారు. 500 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన యావత్ ప్రపంచాన్ని గగుర్పాటుకు గురి చేసింది. ఉగ్రవాదమే ఈ ఘటనకు కారణమని రష్యా ప్రకటించింది. 2024లో ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద మానవ ప్రేరేపిత విషాదం బంగ్లాదేశ్ అల్లర్లు. రిజర్వేషన్లు రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన నిరసన కార్యక్రమాలు హింసకు దారితీశాయి. ఈ అల్లర్లలో సుమారు 650 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా ఉన్న మహమ్మద్ యూనస్ అధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం నడుస్తోంది. వీటితోపాటు 2022లో ప్రారంభమైన రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధంలో సుమారు 12,340 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ సంస్థల సమాచారం. గతేడాది ఇజ్రాయిల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడితో ప్రారంభమైన యుద్ధం ఇప్పటికీ కొనసాగుతోంది. అది కేవలం గాజాస్ట్రిప్‌లోనే కాకుండా అటు లెబనాన్, ఇరాన్ వరకు వ్యాపించింది.

# ప్రార్థనా మందిరాలను కూల్చొద్దు

## లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఆతిశీ లేఖ



**న్యూఢిల్లీ :** ఆలయాలు, బౌద్ధ కట్టడాలను కూల్చివేయాలన్న ఆదేశాలను లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఉపసంహరించుకోవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ కోరారు. మతపరమైన కట్టడాలను కూల్చివేస్తే ప్రజల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈమేరకు లెఫ్టినెంట్ గవర్నర్‌కు అతిషి మంగళవారంనాడు లేఖ రాశారు. ఢిల్లీ వ్యాప్తంగా పలు మతపరమైన కట్టడాలను కూల్చివేయాలని నవంబర్ 23న జరిగిన సమావేశంలో రెలిజియస్ కమిటీ ఆదేశించిన విషయం తన దృష్టికి వచ్చిందని అతిషి ఆ లేఖలో పేర్కొన్నారు. గత ఏడాది వరకూ రెలిజియస్ కమిటీ నిర్ణయం తమ వద్దకు వచ్చేదని, అయితే ఈసారి ఆ ప్రక్రియను పాటించలేదని అన్నారు. మతపరమైన కట్టకాల కూల్చివేత అంశం 'పబ్లిక్ ఆర్డర్' కిందకు వస్తుందని గత ఏడాది ఎల్జీ కార్యాలయం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. 'పబ్లిక్ ఆర్డర్' అశం ఎన్నికైన ప్రభుత్వం పరిధిలోకి కాకుండా ఎల్జీ పరిధిలోకి వస్తుందంటూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్న విషయాన్ని అతిషి గుర్తు చేశారు. ఆ ప్రకారం రెలిజియస్ కమిటీని నేరుగా ఎల్జీ పరిధిలోకి తీసుకున్నందున మతపరమైన కట్టడాల కూల్చివేతను నిలిపివేయాలని వీకే సక్సేనాను అతిషి కోరారు. మతపరమైన మనోభావాలు గాయపడే అవకాశం ఉన్నందున ఢిల్లీ ప్రజల తరఫున తాను ఈ విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. అతిషి తన లేఖలో ప్రార్థనా స్థలాల జాబితాను ఇస్తూ, వీటిని కూల్చివేయవద్దని కోరారు. అతిషిని తాత్కాలిక ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ పేర్కొనడం తనను బాధించిందని, రాజ్యాంగంలో తాత్కాలిక ముఖ్యమంత్రి ప్రొవిజన్ ఏదీ లేదని పేర్కొంటూ సీఎంకు లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా సోమవారంనాడు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో ఆలయాలను కూల్చివేసే ఉత్తర్వులను ఉపసంహరించు కోవాలంటూ ఎల్జీకి అతిషి మంగళవారం లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ప్రజల గొంతుక 'ప్రజాపక్షం'

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ రమాదేవి



**ప్రజాపక్షం/సుజాతనగర్ :** ప్రజాపక్షం పత్రిక ప్రజల గొంతుకగా పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని సుజాతనగర్ ఎస్ఐ మాలోత్ రమాదేవి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ప్రజాపక్షం రిపోర్టర్ మేకల వెంకటేష్ పోలీస్ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమాదేవిమాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజాపక్షం పత్రిక అతితక్కువ కాలంలోనే ప్రజాధరణ పొందడం గర్వించదగ్గ విషయ మన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, కానిస్టేబుల్స్ డి. రమేష్, మోహన్, నరసింహారావు సిబ్బంది పాల్గొన్నారు.

## 'ప్రజాపక్షం' కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజా పక్షం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను మంగళ వారం ఘనం గా నిర్వహిం చారు. 2025 కు స్వాగతం పలు కుతూ కార్యాలయంలో ప్రజా పక్షం ఎడిషన్ ఇంచార్జి ఏనుగు వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్టాఫ్ రిపోర్టర్ కొర్లపాటి ప్రసాదరావు, రిపోర్టర్ చిట్టూరి నరేష్, సబ్ఎడిటర్ పింగళి రాంబాబు, ఆపరేటర్ గడ్డం రామారావు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో...



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 2025 నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో డైరక్టర్లు ఆర్వి నాగేంద్రకుమార్, నీలిమ పాల్గొని నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్‌లో...



ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు ఆటపాటలతో కేరింతలు కొడుతూ ఆనందంగా గడి పారు. నూతన సంవత్సర సందర్భంగా డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవే ణిలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్మార్ట్‌కిడ్జ్‌లో...



స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో 2025 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ వేడుక లను మంగళవారం ఘనంగా నిర్వహించారు. 2025 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ వేడుకలను నిర్వహిం చారు. పాఠశాల ఆవరణమంతా రంగవల్లులతో తీర్చిదిద్దారు. బెలూన్లతో అందంగా అలంకరించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచై తన్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటిలో...



ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో 2025 నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డా॥ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, డైరె క్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఎక్సలెంట్ స్కూల్లో...



**జూలూరుపాడు :** మండల కేంద్రమైన జూలూరుపాడులో గల సాయి ఎక్స లెంట్ స్కూల్లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ హుస్సేన్ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థినీ విద్యా ర్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు డైరెక్టర్ శివకుమరీ బి. సరిత, సుజాత, వీర భద్రం, అనిత నవీన, దుర్గా భవాని, సాహితి, పద్మ సత్యావతి, నాగలక్ష్మి, సరిత భాను, అఖిల, రజిత, అరుణ, రేష్మ, నందిని, ప్రశాంతి, రాంకుమార్, మృదుల్, రాంబాబు, శాంతమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో భారీ అగ్నిప్రమాదం

రూ.50 లక్షలు ఆస్తినష్టం

ఎనిమిది గంటలు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** జిల్లా కేంద్రంలోని ముస్తాఫానగర్‌లో మంగళ వారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు, అగ్ని మాపక సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముస్తాఫానగర్‌కు చెందిన జాలాది శ్రీనివాసరావు స్థానికంగా టెంటుహౌస్ నిర్వహిస్తున్నాడు. రోజువారిగా శ్రీనివాసరావు సోమవారం రాత్రి షాపు మూసివేసి తన ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో దుకాణంలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెల రేగి పొగలు బయటికి రావడంతో గమనించిన చుట్టు పక్కల వారు సదరు షాపు యజమానికి సమాచారం అందించారు. అతడు వచ్చి చూడగా లోపల సామాగ్రికి నిప్పు అంటుకుని మంటలు ఎగిసిపడుతుండటంతో ఫైర్ స్టేషన్‌కు ఫోన్‌లో సమాచారం ఇచ్చాడు. జిల్లా ఫైర్ అధికారి అజయ్‌కుమార్ సిబ్బంది, అగ్నిమాపక వాహనంతో అక్కడికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చేం దుకు ప్రయత్నించారు. మంటలు భారీగా ఎగిసిపడుతుండటంతో కూసు మంచి, నేలకొండపల్లి, వైరా నుంచి ఫైర్ ఇంజన్‌లలను తెప్పించి తెల్లవారు జామున మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ప్రమాదంలో టెంట్ సామాగ్రి పూర్తిగా దగ్ధమైంద. వన్‌టౌన్ సిఐ ఉదయ్‌కుమార్ బాధిత వ్యాపా రితో మాట్లాడి వివరాలు సేకరించారు. మున్సిపాల్ సిబ్బంది దగ్ధమైన సామాగ్రిని తొలగించారు. ఫైర్ సిబ్బందితో పాటు పోలీసు, మునిసిపల్ సాని టరీ సిబ్బంది సుమారు ఎనిమిది గంటలకు పైగా శ్రమించారు. మంటల దాటికి పరిసర నివాసాల గోడలు బీటలు వారాయి. పొగతో ఆప్రాంతమంతా అంధకారంగా మారింది. రెవిన్యూ సిబ్బంది ప్రమాద సంఘటనపై పంచ నామా చేశారు. సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో సుమారు కోటి రూపా యల వరకూ ఆస్థినష్టం జరిగిందని భాదితుడు బోరున విలపించాడు. ఫైర్‌సి బ్బంది, పోలీసుల సుమారు 50 లక్షల రూపాయలు నష్టం జరిగిఉండవచ్చని అంచనా వేస్తున్నారు. పోలీసులు ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఇతర కారాణాలు ఉన్నాయా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయస్థాయి పోటీలకు త్రివేణి విద్యార్థి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భూపాల్‌లో జరగనున్న జాతీయ స్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ (ఎన్‌సిఎస్‌సి) పోటీలకు త్రివేణి పాఠశాల విద్యార్థి డార్విన్ బాలాజీ ఎంపికయ్యారు. హైదరా బాద్ బేగంపేటలో డిసెంబర్ నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎన్‌సిఎస్‌సి పోటీల్లో డార్విన్ బాలాజీ పాల్గొని ప్రథమ బహుమతి సాధించారు. బాలాజీ రూపొందించిన ప్రాజెక్టు సొల్యూ షన్ టు ద కన్వర్జేషన్ ఆఫ్ బయో డైవర్సిటీ ఫ్రొం ద గ్రానైట్ ఎగ్జాస్టర్స్‌పై చేసిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి జనవరి మూడు నుంచి భూపాల్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ ఆధా రంగా ఉన్నత శిఖరాలను అధిరోహించడం పాఠశాలకు గర్వకారణమన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యా ర్థులు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. విద్యార్థుల విజయం వెనుక త్రివేణి పాఠశాల ఎల్లప్పుడు వెన్నంటే ఉంటుందన్నారు. విద్యార్థి డ్వారిన్ బాలాజీ, గైడ్ టీచర్ ఈవి సుబ్బారావులను అభినందించారు. కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్ఓ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు

డిఎంహెచ్ఓ డాక్టర్ కళావతిబాయి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సిబ్బంది సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పి)తో డిఎంహెచ్ఓ కళా వతి బాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌పి విధులు ఎంతో అమూల్యమైనవని ప్రతి గ్రామంలో వారి సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలని తెలిపారు. రికార్డులు సక్రమంగా నిర్వ హించాలని సూచించారు. గ్రామాల్లో డ్రైడే ఫ్రైడే తప్పక పాటించాలన్నారు. ఉదయం సమయంలో ఓపి విధులు నిర్వహించి మధ్యాహ్నం ఫీల్డ్‌కు తప్ప నిసరిగా వెళ్లాలని, ఫెషియల్ అటెండెన్స్ ఇన్‌టైంలో రెగ్యులర్‌గా ఉండాల న్నారు. డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో సైదులు మాట్లాడుతూ తల్లీ బిడ్డల క్షేమం కొరకు సిబ్బంది కృషి చేయాలన్నారు. గర్భిణీ అయిన దగ్గర నుంచి వైద్య సేవలను అందించాలని తెలిపారు. పుట్టిన బిడ్డలకు అన్ని రకాల ఇమ్యూనైజేషన్‌లు అందించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా ప్రోత్సహించా లన్నారు. పివోలు వైద్యులు రామారావు , చందు లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓపి స్లిప్పులను వినియోగించాలని తెలి పారు. 12 రకాల విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజ లకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డిపిఒ దుర్గ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య





కళాశాల ప్రిన్సిపాల్, హౌస్ మాస్టర్ సస్పెండ్

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని

విద్యార్థి సంఘాల ఆందోళన

**ప్రజాపక్షం/మధిర :** మండల పరిధిలోని కృష్ణాపురం గురుకుల కళాశాలలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. వివరా లిలా ఉన్నాయి. ముదిగొండకు చెందిన మాదుగుల సాయివర్ధన్(17) కృష్ణా పురంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపిసి ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల క్రిస్మస్ సెలవుల సంద ర్భంగా ముదిగొండకు సాయివర్ధన్ వెళ్లి సోమవారం కళాశాలకు వచ్చాడు. అప్పటి వరకు తోటి విద్యార్థులతో ఉన్న సాయివర్ధన్ అర్ధరాత్రి సమయంలో హాస్టల్ పై అంతస్థు ఆవరణలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తెల్లవారుజామున ఫ్యాన్‌కు విఘతజీవిగా వేలాడుతున్న సాయివ ర్ధన్ చూసిన సిబ్బంది వెంటనే స్థానిక పోలీసులకు, కుటుంబసభ్యులకు సమా చారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఏసిపి రెహమాన్, ఆర్ డిఓ జి.నర్సింహారావు సంఘటనాస్థలానికి చేసుకుని విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలను అక్కడి విద్యార్థులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యార్థి ఆత్మహత్య సంఘటనను తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు కళాశాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రేమ వ్యవహార కారణంగానే సాయివర్ధన్ ఆత్మహత్య కారణమని, సాయివర్ధన్ ఆత్మ హత్య చేసుకున్న ముందు ప్రేమ కవితరాసి మృతి చెందినట్లు ఆధారాలు లభిం చాయని పోలీసులు తెలిపారు. విద్యార్థి ఆత్మహత్య ఘటనతో అక్కడికి చేరు కున్న తల్లిదండ్రులు కళాశాల ఎదుట విద్యార్థి సంఘాలతో ఆందోళన నిర్వ హించారు. కళాశాల సిబ్బంది నిర్లక్ష్యమే సాయివర్ధన్ ఆత్మహత్యకు కారణ మని వారు ఆరోపించారు. విద్యార్థి సంఘాల నాయకులు ఇటికాల రామకృష్ణ, సురేష్, సుధాకర్, మస్తాన్, మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ గురుకులాలు విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలాగా మారుతున్న ప్రభుత్వం గురుకుల సంక్షేమ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సాయివర్ధన్ మృతి చెందటం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. బాధిత కుటుంబా నికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే విద్యార్థి ఆత్మహత్య ఘటనలో కళాశాల పిన్సిపాల్ శ్రీనివాస్, హౌస్ మాస్టర్ మోషేను విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఆర్‌డిఓ నర్సింహారావు సస్పెండ్ చేశారు. కుటుంబంలో ఒకరి ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగం, త్వరలోనే ఎక్స్ గ్రేషియా కలెక్టర్ ప్రకటిస్తారని ఆర్‌డిఓ నర్సింహారావు ఇచ్చిన హామీ మేరకు విద్యార్థి సంఘాల నాయకులు, సాయివర్ధన్ తల్లిదండ్రులు ఆందోళన విరమిం చారు. తహసీల్దార్ రాంబాబు, సిఐ మధు, రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి గురుకుల కళాశాలను సందర్శించిన వారిలో ఉన్నారు.

# గిరిజన మ్యూజియం అభివృద్ధికి కృషి



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అందరికీ తెలిసే విధంగా రూపొందించిన గిరిజన మ్యూజ యాన్ని పర్యాటకులు సందర్శించేలా సిబ్బంది ప్రచారం నిర్వహించి అభివృ ద్ధికి కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగ ళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలానికి అనేక మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఐటిడిఎలో ఏర్పాటు చేసిన ఆదివాసీ మ్యూజియం సందర్శనను పురస్కరించుకుని వంటకాలు, ఇతర ఆహార పదా ర్థాలు తయారు చేసే యువతీ యువకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ట్రైబల్ కల్చర్‌కు సంబంధించిన మ్యూజియం అభివృద్ధికి కృషి చేస్తున్నందున వచ్చే పర్యాటకులకు మంచి పౌష్టికాహారంతో పాటు పరిశుభ్రమైన ఆహార పదార్థాలు తయారు చేసి అందించాలన్నారు. వారితో మర్యాదపూర్వకంగా మెలగడంతో పాటు మన్న నలు పొందాలని తెలిపారు. తద్వారా మంచి ప్రచారం, గుర్తింపు లభిస్తుంద న్నారు. సిబ్బంది కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి మ్యూజియం అభివృ ద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఓ డేవిడ్ రాజ్, జెడిఎం హరికృష్ణ, మణికుమారి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



ముక్కోటి భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు

ముక్కోటికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి .రాహుల్ అన్నారు. మంగళవారం గోదావరి తీరంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో గ్రామపంచాయతీ ఇఓతో కలిసి ఆయన పర్యటించారు. భక్తులు బస చేసే ప్రదేశాల్లో నీటి సమస్య తలెత్తకుండా ఉండేలా చూడటంతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానాలు, దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి కరకట్టతీరంలో స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. గిరిజన కల్చ ర్‌కు సంబంధించిన వస్తువులు, ఆహారపదార్థాలు విక్రయించుకునే విధంగా చూడాలన్నారు. అనంతరం ఉత్తర ద్వార ప్రదేశాన్ని పరిశీలించారు. అధ్యనో త్సవాలకు సంబంధించిన అన్ని వివరాలను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్ రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న అనాధశరణాలయం ముందు ఉన్న ఖాళీ ప్రదేశాన్ని పరిశీలిం చారు. ఖాళీ ప్రదేశంలో చుట్టు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని డిఇ హరీష్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఇరిగే షన్ ఇఇ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఇఓ రవీంద్రరావు, డిఇ వెంకటేశ్వర్లు, జిపి ఇఓ శ్రీనివాసరావు, టిఎ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు కొనుగోలు

రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అశ్వాపురం మండల పరిధిలోని మిట్టగూడెంలో డిసి ఎంఎస్ ద్వారా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కొత్వాల సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్ర యించిన ప్రతి రైతుకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు ప్రభుత్వ బోనస్ కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదన్నారు. ఒకే దఫా 2లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసింద న్నారు. రైతులకు ధాన్యం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్న దని, త్వరలోనే రైతు భరోసా పథకం చేపట్టనున్నదన్నారు. కార్యక్రమంలో కేంద్రం ఇంచార్జి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎఎల్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎ ఎల్) క్యాలెండర్‌ను మంగళవారం కోర్టు ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఎల్ గౌరవ అధ్యక్షులు పోట్ల మాధవరావు, ఐఎఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, ఐఎ ఎల్ నాయకులు అమర్‌చంద్, పట్టాభి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై అవగాహన



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండలంలోని మొండికుం టలో సిఐ అశోక్‌రెడ్డి ఆదే శాల మేరకు ఎస్ఐ తిరుప తిరావు తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరి మానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబం ధనలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపూ వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అమరావతి తరహా బౌద్ధక్షేత్రం అభివృద్ధి

పర్యాటకులను ఆకర్షించేలా తగిన సౌకర్యాలు

పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములునాయక్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఫణిగిరి నుంచి నాగా ర్జున సాగర్ వరకు బుద్దిస్ట్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ చేపడుతుందని పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రంను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రె డ్డితో పాటు పురావస్తు టూరిజం అధికారులు మంగళ వారం బౌద్ధ క్షేత్రం సందర్శించారు. పర్యాటకులను ఆకర్షించేలా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. మ్యూజియం ఇతరత్రా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా డిడి రాములు నాయక్ మాట్లాడుతూ బౌద్ధక్షే త్రంను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రూ. 2.50 కోట్లతో మ్యూజియం, తాగునీరు, ఎల్ఈడి లైట్లు, మరుగుదొడ్లు, గ్రీనరీ ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపారు. ఫణిగిరి, గాజులబండ, చాడ, నేల కొండపల్లి నుంచి కారుకొండ మీదుగా నాగార్జున సాగర్ వరకు అన్నింటికి కనె క్టివిటి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపడుతున్నట్లు తెలిపారు. ఇటీవల ఫణిగిరి పక్కన గాజులబండలో కూడ బౌద్ధస్తూపం ఉన్నట్లు తెలిపారు. చాడ అనే గ్రామంలో బుద్దిస్ట్‌కి ఫేమస్ అన్నారు. ఈ మధ్యనే అక్కడ తవ్వకాలు కూడా చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడి బౌద్ధక్షేత్రంను అమరావతి తరహాలో అభివృద్ధి చేయాలని యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బౌద్ధ క్షేత్రం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించి బుద్దిస్టులు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవ సరం ఉందన్నారు. పర్యాటకులకు అనుగుణంగా అభివృద్ధి చేసే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురా వస్తు శాఖ అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్, ఇంజనీర్ నర్సింహారావు, పర్యాటక శాఖ ఎస్ఈ సరిత, జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి, డిఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నాగేశ్వరరావు, నవీన్, బొందయ్య, వి. నాగేశ్వరరావు, బి.నాగరాజు, సత్యనారాయణ, లక్ష్మి నర్సయ్య, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకుగాను విద్యార్థినిలు కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె మిర్యాలగూడలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినిలను పలు ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. పాఠశాలలో విద్యాబోధన ఎలా ఉందని, భోజనం ఎలా ఉందని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గదిని పరిశీలించి వంట గదుల్లోకి బల్లులు, పురుగులు రాకుండా కిటీకీలకు మెష్ ఏర్పాటు చేయాలని హెచ్ఎం విజయకుమారిని ఆదేశించారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌లో ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలన్నారు. పదవ తరగతి అన్నింటికి పునాది వంటిదని, సమయం వృధా చేసుకోకుండా అన్ని అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఆమె వెంట జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఎంఈవో బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపేత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండలంలోని ఆలగడప పీహెచ్‌సీని, పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లోని పట్టణ పీహెచ్‌సీని, మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని ఆమె తనిఖీ చేశారు. ఆలగడప పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండడం, ఈ ప్రాంతంలో అనేక మంది వీధి కుక్కల బారిన పడడం వంటి అంశాలపై పీహెచ్‌సీ వైద్యుడు మోయిన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో గీతావాణిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని ప్రకాశ్ నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయగా ఆసుపత్రి ఇరుకైన గదుల్లో నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ ఎందుకు నిర్మించలేదని కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. తక్షణమే భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ధరణి పెండింగ్ సమస్యలపై ఆమె సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, తహసీల్దార్ హరిబాబుతో సమీక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం అవంతీపురం ఐకెపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించగా తడిసిన ధాన్యం కొనడం లేదని పలువురు రైతులు ఆమె దృష్టికి తీసుకురాగా ఆమె జిల్లా వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి ఏఈవోను అవంతీపురంకు పిలిపించి వివరాలు తెలుసుకొని ధాన్యం నాణ్యత ప్రమాణాల ఆధారంగా వెంటనే కొనుగోలు చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసి వార్డులను పరిశీలించి కాన్పుల విషయంపై ఆసుపత్రి సూపరిం డెంటెంట్ శ్రీనివాసస మరద్‌తో మాట్లాడారు. మాతా, శిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహారం తీసుకోవడం, పరీక్షలను సకాలంలో చేయించుకోవడంపై గర్భిణీలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల న్నారు. ఆసు పత్రిలో వంద డెలివరిలు అవుతున్నాయని తెలుసుకోని వాటిని 400కు పెంచాని ఆదేశించారు. వైద్యులు, వైద్య సిబ్బంది నూరు శాతం విధులకు హాజరు కావాలని, లేనట్లయితే అవసరమైతే బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డిప్యూటీ డీఎంహెచ్‌వో గీతావాణి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభ విజయవంతం చేసినందుకు అభినందనలు



**ప్రజాపక్షం/నల్లగొండ:** సిపిఐ శత వసంతాల సంబరాల సందర్భంగా పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ బహిరంగ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన విజయవంతం చేసిన సిపిఐ శ్రేణులకు,అని వర్గాల ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు.బహిరంగ సభకు ముందు గడియారం సెంటర్ నుంచి ఎన్ జి కాలేజీ మైదానం వరకు యువతి,యువకులు ఎర్రచొక్క దరించి చేతిలో ఎర్ర జెండా తో నిర్వహించిన కవాత్ ప్రదర్శనతో నల్లగొండ పట్టణం అరుణా వర్ణం పులుము కొని నూతన ఉతేజం నింపిందన్నారు.ఈ సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా,మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివ రావు,జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట రెడ్డి తోపాటు జాతీయ,రాష్ట్ర నాయకుల ప్రసంగాలు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపుతూ కమ్యూనిస్టులకు పూర్వ వైభవంతో పాటు ఉద్యమ కార్యచరణకు ఈ వేదిక నాంది పలుకుతుందని తెలిపారు.

## స్ప్రెడ్ ఇండియా సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి స్ప్రెడ్ ఇండియా అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండలంలోని బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు డిజిటల్ క్లాస్ రూం, కంప్యూటర్ పరిజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉన్నారని చెప్పారు. అనంతరం డిజిటల్ క్లాస్‌లో విద్యార్థులకు ఫిజిక్స్‌ను బోధించారు. అనంతరం పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే టీవి, డిజిటల్ క్లాస్ రూం, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, వాటర్ ప్లాంట్, విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా వేర్వేరు మరుగుదొడ్లు నిర్మాణం చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సుధా బ్యాంకుకు ఐఎస్ఒ సర్టిఫికెట్



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆరుశాఖలుతో గత 25 సంవత్సరాలుగా అత్యుత్తమ ప్రమాణాలతో పని చేయసినందుకు ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించినట్లు సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహాదేవ్ అన్నారు. మంగళవారం హెచ్‌వైఎం ప్రాంతీయ డైరెక్టర్ ఆలపాటి శివయ్య చైర్మన్ మీలా మహాదేవ్, ఎండి పెద్దిరెడ్డి గణేష్‌లకు ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను అందజేశారు. అనంతరం హెచ్‌వైఎం ప్రాంతీయ డైరెక్టర్ ఆలపాటి శివయ్య మాట్లాడుతూ ఎండి, సిబ్బంది, పాలకవర్గం పనితీరుతో రిజర్వరు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా అన్ని పాలసీలు పాటిస్తూనందున నిశితంగా పరిశీలించి సర్టిఫికెట్ అందజేస్తున్నట్లు తెలిపారు. అత్యుత్తమ సాంకేతిక, సృజనాత్మకత, నవ్యత కలిగిన శాస్త్ర పరిశోదన, ఫార్మ, హాస్పిటల్స్ సేవారంగాల వారికి ఈ సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. అనంతరం ఎండి పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలు, నూతన సంవత్సర వేడుకల్లో ఐఎస్ఓ సర్టిఫికెట్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్లు భాస్కర్, శంకర్‌లాల్, శ్రవణ్ కుమార్, కక్కిరేణి చంద్రశేఖర్, సుజాత, డాక్టర్ మీలా సందీప్, పెద్దిరెడ్డి రాజా, బోనాల రవీందర్, గాలి శ్రీనివాస్ నాయుడు, వెంకన్న, మధు, గండూరి రమేష్ పాల్గొన్నారు..

## ఎఐవైఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎఐవైఎఫ్ టీజీఎస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ డివిజన్ గౌరవ అధ్యక్షుడు, టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పేదలకు ఉచిత విద్యా, వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో బిల్లులు, వర్కర్లకు జీతాలు వెంటనే చెల్లించాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్ 15శాతం నిధులు ప్రభుత్వ నిధులు విద్యారంగానికి కేటాయించాలని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎం.మణి, టి.సుధాకర్, కబీర్, జాని, రామకృష్ణ, సంతోష్, బాలాజీ, శోభన్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కళాశాలపై చర్యలు



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** జిల్లాలో గుర్తింపు లేకుండా, రెన్యువల్ చేయకుండా నడిపిస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఆఫీసర్ దస్రు నాయక్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో చాలా కళాశాలలు రెన్యువల్ చేయకుండా, గుర్తింపు లేకుండా అక్రమంగా నడిపిస్తున్నారని, కొన్ని ప్రైవేటు కళాశాలలో కమర్షియల్ భవనాలలో నడిపిస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వివరించడం సరైనది కాదని, విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. వెంటనే అటువంటి కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ,సిలువేరు రాము, సతీష్ మహేష్ తదితరులు ఉన్నారు.



## ప్రధాన కూడళ్లలో తనిఖీలు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లాలో శాంతిభద్రత రక్షణలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో బ్యాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సెక్యూరిటి సిబ్బంది జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్, దేవాలయాలు, ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా యువత ఆదర్శవంతమైన వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు.

## సహపంక్తి భోజనం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** జడ్పీహెచ్ఎస్ ఉన్నత సంగెం పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతుల కల్పన , నాణ్యతలను మండల పంచాయతీ అధికారి డి కేదార్ ఈశ్వర్ తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నాణ్యమైన వంట సరుకులను వినియోగించాలని వంటగది , భోజనశాల చుట్టు ప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టిక ఆహారం

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** మెనూ ప్రకారం,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకంలో బాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలో నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేయడం జరిగిందని తెలిపారు. నాణ్యమైన వంట చేసిన ఏజెన్సీ సభ్యురాలు కవితను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ప్రతి రోజూ ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ సభ్యురాలను కోరారు. మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేస్తున్న ఏజెన్సీకి నిధులు త్వరలో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యను ఎలా బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీరు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలో చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే భవిష్యత్ బాగుతుందని విద్యార్థులకు హితబోధ చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జిపిఏలో 10/10 సాధిస్తే ఎమ్మెల్యే తో విద్యార్థుల తల్లి దండ్రుల కు సన్మానం చేస్తూ, వారి సమక్షంలో సైకిళ్ళు బహుమతిగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అండాలు, ఫుడ్ కమిటీ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఇల్లులేని పేదలందరికీ ఐదు లక్షల రూపాయల నిధులతో ఇండ్ల నిర్మాణం , ఖాళీ స్థలం ఉన్న వారికి కూడా రుణం మంజూరు చేయిస్తామని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఎండి జాకీరుద్దీన్ పాల్గొన్నారు.



## ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతి సమీక్షలో ఎంఎల్ఏ బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్లగొండ జిల్లాలో వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి మంగళవారం హైదరాబాద్‌లో దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ప్రాజెక్టుల సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్నటువంటి ఎస్ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్, పెండ్లిపాకల ప్రాజెక్టుతో పాటు కొత్తగా ప్రతిపాదించిన గాజుబేడం, చిత్రియాల, లిఫ్ట్, నేరేడుగొమ్ము, రామనోనిబండ లిఫ్ట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నదని, పనులలో ఆలసత్వం సహించబోమని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎంఎల్ఏలు, బిఎల్ఆర్, మందుల సామేలు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అనిల్, సీఈ అజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## స్వపరిపాలన వేడుకలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్వపరిపాలనలో భాగంగా సిఎంగా డి. జీవన్‌రాజ్, డిప్యూటి సిఎంగా సంజయ్, కలెక్టర్‌గా ధనలక్ష్మీ, డిఈవోగా శివాత్మిక, ప్రిన్సిపాల్‌గా ధానేష్, కరస్పాండెంట్‌గా రవళి లు వ్యవహరించారు. ఒక్క రోజు ఉపాధ్యాయ పాత్రలతో విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆనందంగా గడిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ దామోదర్ రెడ్డి, కరస్పాండెంట్ కట్ట వెంకట్‌రెడ్డి, లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎఎస్‌పిగా మౌనిక

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ అడిషనల్ ఏఎస్పిగా పి.మౌనిక నియామకమయ్యారు. తెలంగాణ ఐపిఎస్ క్యాడర్‌కు చెందిన మౌనిక గ్రేహౌండ్స్ ఏఎస్పిగా విధులు నిర్వహిస్తున్నారు. దేవరకొండ డివిజన్ ఏఎస్పిగా బదిలిపై రానున్నారు. ఇప్పటి వరకు ఉన్న దేవరకొండ సబ్ డివిజన్ (డిఎస్పి) స్థాయిని పెంచి ఐపిఎస్ హోదా కలిగిన అడిషనల్ ఎస్పిని దేవరకొండకు కేటాయించడం పట్ల దేవరకొండ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ శాఖలో 40 ఏళ్లు సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** గత 40 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో వివిధ హోదాలో సేవలు అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కుశలవ ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ ఉద్యోగంలో చేరిన రోజునే ఖరారవుతుందన్నారు. విధి నిర్వహణలో ఉన్న అనుభవాన్ని కొత్తగా విధుల్లో చేరే వారికి అందుబాటులో ఉండి అందించాలని కోరారు. ఉద్యోగ విరమణ రోజునే పుట్టిన రోజు కావడంతో ఎస్ఐ కుశలవ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి ఎస్‌పి, బంధువులు, స్నేహితులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విరమణ పొందిన ఎస్ఐ కుశలవ మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన ఉన్నతాధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, డిఎస్‌పి రవి, ఎఆర్ డిఎస్‌పి నరసింహ చారి, ఎఒ మంజు భార్గవి, సిఐలు రాజశేఖర్, వీర రాఘవులు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నాగభూషణం, డిసిఆర్‌బి సిఐ హరిబాబు, విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం నాయకులు కృష్ణారెడ్డి, రంగారెడ్డి, అబ్దుల్లా, గాలి శ్రీను పాల్గొన్నారు.




## 'అంబుజా'పరిశ్రమను పారదోలడానికి ఉద్యమంలో పాల్గొనండి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** అంబుజా సిమెంట్ పరిశ్రమను పారద్రోలడానికి ఉద్యమంలో పాల్గొనాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావుకు రామన్నపేట సీపీఐ నాయకులు వినతి పత్రం అందచేశారు. లాజిస్టిక్ పేరుతో భూములను కొనుగోలు చేసిన అదాని వారు ఇప్పుడు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెడ్తామని అక్టోబర్ 23న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని, అసలు ప్రాథమిక విచారణలోనే రిజెక్ట్ కావాల్సిన సిమెంట్ ప్రాజెక్టు అధికారుల అలసత్వం వల్ల, ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల స్థాపించాలనే ఆలోచన వరకు వచ్చిందని, అయినా కూడా అఖిలపక్షాల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో ముక్తకంఠంతో వ్యతిరేకించినా, మళ్లీ వారు సిమెంట్ పరిశ్రమను నెలకొల్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించడం జరిగిందన్నారు. దానికి ఎమ్మెల్యే స్పందించి జనావాసాలు ఉండే ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీ ఎలా పెడ్తారని, ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేఇంచిన తరువాత వారు ఎలాం టి నిర్మాణాలు చేపట్టరాదని, నేను ప్రత్యక్షంగా వచ్చి పాల్గొంటానని, తాను అసెంబ్లీలో కూడా ప్రస్తావించి సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్, మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, నాయకులు బాలగోని మల్లయ్య, భగవంత, గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, రచ్చ యాదగిరి, నరసింహాచారి, మల్లేశం, సుదర్శన్, రామచంద్రం, జగన్నాధం, గాలయ్య, ఎర్ర భిక్షపతి పాల్గొన్నారు.

## సామాజిక విజ్ఞాన కేంద్రాలు శాస్త్రీయవిజ్ఞానం పంచాలి

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఎసిఎఫ్) గౌరవ అధ్యక్షురాలు విమలక్క



**ప్రజాపక్షం/భువనగిరి:** చదువుల తల్లి త్యాగాల కల్పవల్లి అయినా రంగవల్లి స్మృతిలో ఇలాంటి విజ్ఞాన కేంద్రాలు ప్రజలకు శాస్త్రీయ పరిజ్ఞానం పంచాలని సాంస్కృతిక సమాఖ్య (ఏసిఎఫ్ ) గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. ప్రజా ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన కామ్రేడ్ రంగవల్లి 65వ జయంతి భువనగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రల గౌరవ అధ్యక్షురాలు విమలక్క కామ్రేడ్ రంగవల్లి చిత్రపటానికి పూలుచల్లి శ్రద్ధాంజలి ఘటించారు. సామాజిక న్యాయం సాధించడంలో దళిత బహుజన శక్తులు కలిసికట్టుగా పయనించాలని చెప్పారు. సామాజిక కాలచక్రంలో అణచబడ్డ కులాలన్నీ సజాతీయులు అయినప్పటికీ వారంతా ఒకటి కాదని అందులో ఉన్న వర్గాలకు ఫలితాలు దక్కడానికి జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రంగాల్లో ఉన్న రిజర్వేషన్లను పంచుకోవడం న్యాయమైనదని విమలక్క అన్నారు. అందుకే మాల మాదిగలు వర్గీకరణను అంగీకరించి మాల మాదిగల మధ్య వైశ్యామ్యాలు మానుకొని అంటరానితనం భూమి పంపిణీ లాంటి ఉమ్మడి అంశాలపై కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అరుణోదయ రాష్ట్ర కోశాధికారి భాస్కర్ నాయక్ సమన్వయం చేశాడు. దళిత ఐక్యవేదిక కన్వీనర్ బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురపంగా శివలింగం, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవేందర్ మాదిగ, బసవపురం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దాములూరి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 5,6.7తేదీల్లో అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి జాతీయ మహాసభలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 5,6.7 తేదీల్లో హైద్రాబాద్‌లోని ఖైరతాబాద్ మోక్షగుంగం విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగే అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి వల్లంపట్ల వెంకన్న, సీపీఐ మండల కార్యదర్శి ఎండి.సయ్యద్, జిల్లా యాదగిరిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సంఘం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు పూర్తి చేసుకున్నా అట్టడుగు వర్గాలైన దళితులు అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను నేటికీ దళితుల దరికి చేరడం లేదన్నారు. తరతరాలుగా అణిచివేతకు అంటరానితనం, వివక్షతకు, దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న దళితుల అభ్యుదయమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్యా, వైద్యం వ్యాపారాన్ని రద్దు చేయాలన్నారు. దళితుల వాటా కోసం సమర శంఖారావం పూరించడానికి జనవరి 5,6,7 తేదీల్లో జరిగే రెండవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్వాయి సుందర్, సైదులు, వల్లంపట్ల సుధాకర్, నవీన్, వెంకన్న పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి

**ప్రజాపక్షం/దేవరకొండ:** సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు తాము పండించిన పత్తి పంటను అమ్మి దాదాపు నెల రోజులు కావస్తున్నా ఇప్పటికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సిసిఐ సంబంధిత అధికారులు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దిన్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతులతో కలిసి కొండమల్లేపల్లి సిసిఐ సంబంధిత కార్యాలయంలో రైతులతో కలిసి అధికారులను నిలదీశారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రభుత్వ కారణమా, అధికారుల నిర్లక్ష్యమా అని హెచ్చరించారు. తక్షణమే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అధికారులకు మైనోద్దిన్ సూచించారు.

## నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం



జిల్లా ఎస్‌పి డి.జానకి, ఐపిఎస్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పోలీస్ అధికారులు నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అవుతారని జిల్లా ఎస్‌పి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పదవీ విరమణ చేసిన పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి మంగళవారం పదవీవిరమణ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ డిసిఆర్‌బి రాములు, చెన్నారెడ్డిలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఎస్‌పి మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి శాంతియుతమైన వాతర ణం కల్పించడంలో మీ చేసిన కృషి ప్రశంసనీయం అని కొనియాడారు. పోలీస్ శాఖలో సేవలందించి ప్రజల భద్రత కోసం పనిచే సిన మీకు జిల్లా పోలీస్ విభాగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రాములు, ఎఆర్ అదనపు ఎస్‌పి సురేష్ కుమార్,డిసిఆర్‌బి,డిఎస్‌పి రమణా రెడ్డి, వర్టికల్ డిఎస్‌పి సుదర్శన్, ఎఒ రుక్మిణి బాయి, 1టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, ఆర్‌ఐ లు కృష్ణయ్య, నగేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 4న సోషల్ టాలెంట్ టెస్ట్

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** సాంఘిక శాస్త్ర ఫోరం మహబూబ్‌నరగ్ జిల్లా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జనవరి 4వ తేదీన జిల్లా స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నాట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లాపరిషత్, కెజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశా లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం వారిగా ఇద్దరి చొప్పున పరీక్షకు హాజరు కావచ్చు.పరీక్ష ఉదయం 10:30 నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నాట్లు పూర్తి వివరాలకు 9441 302084, 9948731533 నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## 3న యుజిసి నెట్ 2024పరీక్ష నిర్వహణ

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జనవరి 3వ తేదీన యుజిసి నెట్ డిసెంబర్ 2024 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జనవరి 3న నిర్వహించి యుజిసి నెట్ డిసెంబర్ 2024 పరీక్ష నిర్వహణకు ఎం.ఎస్ ఏస్ ఇన్ఫోటెక్ సర్వీసెస్, ఫాతిమా విద్యాలయం క్రిస్టియన్ పల్లి, మహబూబ్ నగర్ ను పరీక్ష కేంద్రం గా నేషనల్ టెసింగ్ ఏజెన్సీ ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షకు 185 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు మొదటి షిఫ్ట్ లో 91 మంది, రెండవ షఫ్ట్ లో 94 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ తగిన ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతలు నిర్వహణ కు తగిన బందదో బస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పరీక్ష రోజు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని టిఎస్‌సిడిఎస్‌ఎల్ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, మందులు, అంబులెన్స్, ఓ,ఆర్.పాస్. పాకెట లు, ఆశా, ఎఎన్‌ఎంలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అభ్యర్థులకు పరీక్ష కేంద్రంకు చేరుకునేలా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం కావలసిన బస్‌లు ఏర్పాటు చేయాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు.

## బస్సు ప్రమాదాలకు ప్రభుత్వానిదే బాధ్యత



జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య

**ప్రజాపక్షం/జడ్చర్ల :** కొత్తూరు గ్రామం మి డ్జిల్ మండలం బస్ ప్రమాదంలో గాయపడిన వెంకటయ్యను జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు సౌకర్యం మహిళాలకు శాపంగా మారిందని, గత వారం రోజుల కింద టిఎస్‌ఆర్‌టిసి బస్సు ప్రమాదం జడ్చర్ల నేతాజీ చౌరస్తా వద్ద జరిగిన ప్రమా దంలో చేయికి తీవ్రమైన గాయం అయిందన్నారు. పట్టించుకోని అధికా రులు, బాధితురాలుకు వైద్యంలో మోసం చేసిన గాంధీ సిబ్బంది, హాస్పి టల్ లో వైద్యం ప్లాస్టిక్ సర్జరీ అయినట్లు తెలిపారు. ఆరోగ్య పథకం కింద డ బ్బులు తీసుకొని వైద్యం చేయికుండా, చేయికి మాముల కట్టుకట్టి ఇంటికి పంపారన్నారు. గాంధీ హాస్పిటల్ సిబ్బంది బాధిత ప్రాణాలతో చెలగాటమా డుతున్నారని, దీనికి సంబంధించిన అధికారుల మీద చర్యలు తీసుకోవా లని, అలాగే బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. బాధితురా లను మంగళవారం ఎస్‌విఎస్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న కొమ్ము రెవతమ్మను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొడుగల్ యాదయ్య, మాజీ ఎంపిపి లక్ష్మి శంకర్ నాయక్, కరాటే శ్రీను పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ అడ్డాకుల :** మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం కందూర్ అనుబంధ గ్రామం గౌరీదేవిపల్లిలో పిచ్చిగుంట్ల ఆంజనేయులు అనారోగ్యంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్నా బిజెపి సీనియర్ నాయకులు మున్నూర్ రమేష్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శాంతయ్య,రాజు,పిట్టల రాములు, శ్రీనివాసులు,నారాయణ, కొండన్న బాల రాజు, బురాను, ఎల్ల య్య గ్రామస్తులు కులపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నూతన సంవత్సరంలో జిల్లాప్రజలు అన్నిరంగాల్లోరాణించి సుఖ సంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రారంభానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆంగ్లనూతన సంవ త్సరం 2025లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, ఆశలు ఆశయాలతో ముందుకెళ్లాలని కోరారు. మంగళవారం తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం 2025 జిల్లాప్రజలు అందరికి సంతోషం ఇవ్వాలని కొత్త సంవత్సరంలో ప్రజలందరి కలలు నెరవేరాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం మరింత ఉన్నతాశయాలను ఏర్పర్చుకొని వాటిని సాధించేదిశగా కృషిచేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిబంధనలు పాటిస్తూ కొత్త సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# దరఖాస్తులన్నింటినీ క్రోడీకరించి దానిపై నివేదికనిస్తాం

రాష్ట్ర ఎస్‌సి కులాల ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్







**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడికరించి దాని పై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్,సి కులాల ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్‌కు చేరుకున్న ఆయనకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లు ఆర్,బి అతిథి గృహంలో పుష్ప గుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి మహబూబ్ నరగ్ జిల్లా ఎస్‌సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణపై దరఖాస్తులను సమర్పిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు, ఉద్యోగ, విద్య, రాజకీయ, ఆర్థిక రంగంలో ఎస్.సి.కులాలు ఏవిధంగా లబ్ధి పొందుతున్న అంశాలు,స్థితిగతుల పై క్షుణ్ణంగా పరిశీలన, అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ వ్యక్తిగతంగా గాని, సంఘాలు గాని ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా తమ వినతులు సమర్పించాలని కోరారు. కోర్టు జడ్జిమెంట్ పరిగణనలోకి తీసుకొని వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామన్నారు. ఇది వరకు హైదరాబాద్ , రంగా రెడ్డి, సంగా రెడ్డి, నల్గొండ,వరంగల్, కరీంనగర్ తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన హైదరాబాద్ లో నేరుగా కమిషన్ కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చన్నారు. కాగా ఎస్ సి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్.సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి. సుదర్శన్ లు స్వాగతం పలికారు. వీరి వెంట రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, రాష్ట్ర కార్యాలయం సుపరింటిండెంట్ సజ్జన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్





**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లపై కుట్రలు జరుగుతున్నాయని 42శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఏం, శ్రీనివాససాగర్ అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం సమగ్ర కులగణన సర్వేపై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్వేపై అధికారులు తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముందుకు వెళ్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కుల గణన పై చిత్తశుద్ధి ఉంటే పూర్తిస్థాయిలో నిర్వహించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని సమగ్ర కుటుంబ సర్వే చేపట్టినప్పటికీ అది పూర్తిస్థాయిలో జరగడం లేదని పట్టణ ప్రాంతాలలో, హైదరాబాద్ నగరంలో చాలా మంది ఇండ్లకు సర్వే అధికారులు వెళ్లలేదని అలాంటప్పుడు ఏ విధంగా లెక్క తెలుస్తారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ మేని ఫెస్టోల్ ప్రకటించినట్లుగా 42శాతం బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామన్నారు. అధికారులు 98 శాతం సర్వే జరిగిందని తప్పుడు లెక్కలు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని, వీటి విషయంలో ప్రభుత్వ సరైన జాగ్రత్తలు తీసుకొని నూరు శాతం సర్వేకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ సాగర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీ కాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, కాశికపడి యువజన సంఘం యూత్ క్యాషియర్ కోమల్ కుమార్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ డి.ఆంజనేయులు, బీసీ సమాజ్ సభ్యులు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఒ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మహిళాశిశుసంక్షేమశాఖలో మహిళా శిశు సంక్షేమ అధికారులు (సిడిపిఓ),ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్(సూపర్‌వైజర్) గ్రేడ్–1పోస్టుల ఎంపికకు నిర్వహించే కంప్యూటర్ ఆధారిత పరీక్షలు సజావుగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ఆయన ఛాంబర్ లో జనవరి 3,4 తేదీలో నిర్వహించే సిడిపిఓ పరీక్ష, జనవరి 6,7 తేదీల్లో నిర్వహించే ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణపై పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ కమిషనర్,తహశీల్దార్ ,చీఫ్ సూపరింటెండెంట్ లతో సమా వేశం నిర్వహించి తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నిబంధనలుపై అవగాహన కలిగించారు.ఆఫీసర్ పోస్టులకు నిర్వహించనున్న, పరీక్షలు ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన నిబంధనలు ననుసరించి నిర్వహించాలన్నారు. మహిళా అభ్యర్థుల ను చెకింగ్ చేయుటకు దగిన ఏర్పాట్లు చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్,డిపార్ట్మెంటల్ అధికారి సకాలంలో పరీక్ష కేంద్రంకు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు తీసుకు వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు.శాంతి, భద్రతలు నిర్వహణకు బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష కేంద్రం వద్ద మెటల్ డిజెక్టర్‌ను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.కృష్ణ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు

అదనపు ఎస్‌పి ఎండి. రియాజ్ హుల్ హక్





**ప్రజాపక్షం/నారాయణపేట :** డిసెంబర్ 31 సందర్భంగా జిల్లా కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశా లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అదనపు ఎస్పీ ఎండి. రియాజ్ హుల్ హక్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి అక్రమ రవాణా జరగకుండా జిల్లా కేంద్రంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా పార్సెల్ సర్వీసెస్ లో కొరియర్ సెంటర్లలో, పాన్‌షాప్‌లలో, బస్టాండ్‌లో,బార్స్, లాడ్జిలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అదనపు ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ ఆంజనేయులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెంపకం



**ప్రజాపక్షం/వీపనగండ్ల :** పుట్టగొడుగుల పెంపకం, మామిడి పంటలో నాణ్యత ప్రమాణాలు పెంచడంతో పాటు సస్యరక్షణ చర్యలు తెగుళ్ల నివారణపై ఉద్యాన , పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో రైతులకు అవగా హన సదస్సు ఏర్పాటు చేశారు. ముందుగా మదనపురం ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త సురేష్ మండలంలోని పలు మామిడి తోటలను సందర్శించి రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం రైతు వేదికలో పుట్టగొడుగుల పెంపకం, మామిడి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్ , ఉద్యావన శాఖ శాస్త్రవేత్త సురేష్ , సలహాలు సూచనలు చేశారు. మామిడి ఎగుమతిని పెంచే విధంగా, నాణ్యత ప్రమాణాలు పెంచడానికై రైతులు నెలవారిగా తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులైన కొమ్మ కత్తిరింపులు, కొమ్మ కత్తిరింపులు తర్వాత తీసుకోవాల్సిన జాగ్ర త్తలు, ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణ, నీటి యాజమాన్యం, పూత , పిందె దశలో చేపట్టవాల్సిన సస్యరక్షణ చర్యలు ,పూజ, పిందె రాలాకుండా చేపట్టవాల్సిన చర్యలు, కోతదశలో పాటించవాల్సిన మెలకువలు, పంటకోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మదనపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, సురేష్ అవగాహన కల్పించారు. మామిడి కాయలను అమ్మటంలో రైతులు విస్మరిస్తున్న అంశాలను కూలంకషంగా వివరించి మామిడి పండ్ల దిగుబడి పెరిగే విధంగా, నాణ్యత ప్రమాణాలు పెంచుకొని ఎగుమతి చేసి మంచి ధర పలికి రైతుకు లాభం వచ్చే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. చాలా తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగులను పెంచవచ్చని శాఖారంగా భావించడం వలన దీనికి మార్కెట్‌లో డిమాండ్ కూడా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ , ఉద్యాన అధికారి ఆర్ . కృష్ణయ్య, ఏఈఓ రజిత, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త మరణం బాధాకరం



**ప్రజాపక్షం/వెల్దండ :** కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కీమ్యానాయక్ మరణం చాలా బాధాకరమని ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం అనారోగ్యంతో మృతిచెందిన కీమ్యానాయక్ మృతదేహానికి స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులతోకలిసి ఆయన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మండల కాంగ్రెస్‌పార్టీలో ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవాడని, ఆయన మరణంతో కాంగ్రెస్‌పార్టీకితీరనిలోటు అని అభిప్రాయపడ్డాడు. ఆయన వెంట పిసిబి సభ్యుడు ఠాగూర్‌బాలాజిసింగ్, మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, సింగిల్‌విండోడైరెక్టర్ మట్టవెంకటయ్యగౌడ్, పర్వత్‌రెడ్డి, నారాయణ నాయక్, మీసాల అంజయ్య, మట్టభరత్‌గౌడ్ పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**ప్రజాపక్షం/వీపనగండ్ల:** మండల పరిధిలోని గ్రామాలలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలను ముందు గానే చేసుకుంటున్నారు. గత సంవత్సర స్మృతులను గుర్తు చేసుకుంటూ వచ్చే సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతీ యువకులు, ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలలో కేకులు కట్ చేసి సంబరాలలో మునిగిపోయారు. స్థానిక మహిళా సమైక్య కార్యాలయంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు శాంతమ్మ కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బుచ్చన్న, సిసిలు వీరయ్య, మాధవస్వామి కార్యాలయ సిబ్బంది , బుక్ కీపర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కోల మల్లమ్మకు ఘన నివాళి





**ప్రజాపక్షం/చండూరు :** నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆదర్శంగా నిలిచిన కోల మల్లమ్మ సోమవారం రాత్రి చండూరు మండలం పడమటితాళ్ల గ్రామంలో తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం కోల మల్లమ్మకు 110 సంవత్సరాల వయస్సు. కోల మల్లమ్మ మొదటి నుంచి భారత కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పోరు మార్గంలో సహకరించారు. బిన్‌రెడ్డి, ధర్మభిక్షం, జోగు రంగ నాయకులు, చిలుకరాజు మారయ్య వంటి తదితర సాయుధ రైతాంగ పోరాట దళాలకు సహకరించేవారు. నేటి మావోయిస్టు పోరాటాలకు సైతం కనకల్లు రాచకొండ లాంటి దళాలకు సహకరిస్తూ అందులో పని చేస్తున్న వారికి అన్నం పెట్టి పోరు బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుకున్న వీర వనిత కోల మల్లమ్మ. కోల మల్లమ్మ మరణ వార్తవిన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య ఉడుతలపల్లి గ్రామానికి చేరుకొని మల్లమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, దోటి పాండరి, గాదపాక రమేష్ , బిఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గుర్రం వెంకట్‌రెడ్డి, చిలుకరాజు చెన్నయ్య , మాజీ మావోయిస్టు పార్టీ నాయకుడు కావలి యాదగిరి కోల మల్లక్క భౌతిక కాయంపై అరుణ పతాకాన్ని కప్పి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్ సెల్యూట్ కోట మల్లక్క అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోల మల్లక్క చేసునటువంటి పోరాటాలను గుర్తు చేస్తూ నేటి యువత మల్లక్క ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గౌడకులస్తులు ఐక్యమత్యంతో ముందుకు..



**ప్రజాపక్షం/వెల్దండ :** గౌడకులస్తులు ఐక్యమత్యంతో ముందుకుసాగి ఆర్థిక విద్య ఉపాధిరాజకీయరంగాల్లో రాణించాలని మండలగౌడ సంక్షేమసంఘం అధ్యక్షుడు మట్టవెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంపై చర్చించారు. క్యాలెండర్ ఆవిష్కరణకు ప్రతి ఒక్కరు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు మట్టనిరంజన్‌గౌడ్, పాలశ్రీనుగౌడ్, మహేశ్వర్‌గౌడ్, నాగరాజుగౌడ్,ఉన్నారు.

## మద్యం సేవించి అల్లర్లు చేస్తే చర్యలు



**ప్రజాపక్షం/వెల్దండ :** నూతన సంవత్సరం సందర్భంగా యువత సేవించి అల్లర్లు గొడవలుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ కురుమూర్తి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ జాతీయ రహదారిపై డ్రంక్‌అండ్‌డ్రైవ్ టెస్టులను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి వైభవ్‌రఘునాథ్‌గైక్వాడ్ ఆదేశాలమేరకు జాగ్రత్తగా నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/వెల్దండ :** మండలపరిధిలోని పోతేపల్లి గ్రామానికిచెందిన పచ్చిపాల మల్లమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న వెల్దండ యువజన బిఆర్‌ఎస్ మండల నాయకుడు తగుళ్లకొండల్‌యాదవ్ ఉదయం మృ తుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబసభ్యులకు రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. మల్లమ్మ మృతి ఎంతో బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు శ్రీశైలంయాదవ్, లట్టుయాదవ్, మంత అల్లా జియాదవ్, అనిల్, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట మండల నూతన ఎస్ఐగా వేణు



**ప్రజాపక్షం/మూసాపేట :** మూసాపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ బదిలీపై మహబూబ్‌నగర్ సిసిఎస్‌కు వెళ్లగా అతని స్థానంలో వనపర్తి సిసిఎస్ నుండి బదిలీపై మంగళవారం మూసాపేట నూతన ఎస్ఐగా వేణు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కృషి చేస్తానని తెలిపారు.

# మహిళ

## ఫోకస్

# పురుషాధిక్యతకు సవాల్!

ఎన్నో రంగాల్లో పురుషాధిక్యతను సవాలు చేసిన మహిళలు చాలా మందే ఉన్నారు. అయితే, కేవలం పురుషులకు మాత్రమే పరిమితం అనుకునే టాక్సీ డ్రైవింగ్‌ను మహిళలు ఉపాధి మార్గంగా ఎంచుకోవడం అరుదు. అందునా, 1900 దశకం ప్రారంభంలో అలాంటి విప్లవాత్మక నిర్ణయం తీసుకోవడాన్ని ఊహించలేం. కానీ, మేడమ్ డికోర్సెల్లే టాక్సీ డ్రైవర్‌గా మారి, అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. అప్పట్లో ఎంతటి దారుణ పరిస్థితులు ఉండేవో చరిత్ర మనకు చెప్తున్నది. మహిళలు నాలుగు గోడలకే పరిమితం కావాలన్న రోజుల్లో, అందరినీ ఎదిరించి మరీ ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. 1909లో ఫ్రాన్స్ రాజధాని పారిస్ వీధిలో తీసిన ఫొటో ఇది. ఫ్రాన్స్‌లో తొలి మహిళా టాక్సీ డ్రైవర్‌గా చరిత్ర పుటల్లో నిలిచిన డికోర్సెల్లే, శ్రామిక శక్తిలో మహిళల పాత్రను పరిమితం చేసే ప్రయత్నాలను తిప్పికొట్టింది. సంప్రదాయకంగా పురుషుల ఆధిపత్యం ఉన్న టాక్సీ డ్రైవింగ్ రంగంలోకి ప్రవేశించిడం ద్వారా లింగ సమానత్వ సిద్ధాంతాన్ని వ్యాప్తి చేసింది. ఆమె నిర్ణయం ఫ్రెంచ్ మహిళలకేగాక, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి మహిళకూ స్ఫూర్తిదాయకం. సామాజిక మార్పును నిర్దేశించిన తొలి అడుగు. స్త్రీవాద ఉద్యమం ఊపందుకోవడం, మహిళలు ఇంటి వెలుపల, ప్రత్యేకించి విద్య, నర్సింగ్, వ్యాపారం వంటి రంగాల్లోకి రావడంలో డికోర్సెల్లే ఇచ్చిన స్ఫూర్తి అనన్యసామాన్యం. టాక్సీ నడపాలని తీర్మానించుకోవడానికి కేవలం ఆమె వ్యక్తిగత సాఫల్యం మాత్రమేకాదు.. మహిళలకు విస్తరించే పరిధుల గురించి ఒక ముఖ్యమైన సామాజిక ప్రకటన కూడా. ఆ రోజుల్లో టాక్సీ డ్రైవింగ్ అంటే ఇప్పటి మాదిరి సునాయసమైంది కాదు. యాంత్రికమైన వృత్తి అంతకంటే కాదు. ఎంతో శారీరక శ్రమ అవసరమయ్యేది. యాంత్రిక పరిజ్ఞానం అత్యవసరమయ్యేది. దానితోపాటు పారిస్ వీధుల్లో, వాహనాన్ని నడపించే సామర్థ్యం కూడా అవసరం. మహిళలు డ్రైవింగ్ నేర్చుకోవడమే అత్యంత అరుదైన కాలంలో, ఏకంగా టాక్సీ డ్రైవర్‌గా మారడాన్ని ఊహించం కూడా కష్టమే. అలాంటి ప్రతికూల పరిస్థితుల్లో డికోర్సెల్లే మోటారు వాహనాన్ని నేర్చుకోవడమేకాదు.. ఓ వృత్తిగా స్వీకరించింది. ఆమెను ఒక సాధారణ టాక్సీ డ్రైవర్‌గా పరిగణించడానికి వీల్లేదు. ఎన్నో అడ్డంకులు... మరెన్నో సమస్యలు... అన్నింటినీ ఎదుర్కొని, గెలిచి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించిన డికోర్సెల్లే తర్వాతి కాలంలో ఎంతో మంది మహిళలకు స్ఫూర్తినిచ్చింది. అప్పటి వరకూ కేవలం పురుషులకు మాత్రమే పరిమితం అనుకునే ఎన్నో రకాల వృత్తుల్లో మహిళల ప్రవేశానికి మార్గాన్ని సుగమం చేసింది. మహిళలు ఏం చేయగలరు? అనే ప్రశ్నకు సమాధానంగా 'ఏదైనా సాధించగలరు' అని చాటి చెప్పిన ఘనత ఆమెదే. కాస్మోపాలిటన్ నగరం నడిబొడ్డున డికోర్సెల్లే ఎలాంటి భయం లేకుండా టాక్సీ డ్రైవర్‌గా జయకేతాన్ని ఎగురవేసిన తీరు ప్రశంసనీయం. మహిళల శారీరక, మానసిక దృఢత్వానికి, ధైర్యానికి ఆమె ఓ నిదర్శనం. మహిళా లోకానికే ఆమె మార్గం స్ఫూర్తిదాయకం. సామాజిక రుగ్మతలను ధిక్కరించాలనే ఆమె సంకల్పం ముందు సమస్యలు పటాపంచలయ్యాయి. 20వ శతాబ్దం ప్రారంభంలో, సామాజిక ముఖచిత్రం మరడానికి... మార్చడానికి సాధారణ మహిళలు చేసిన కృషికి డికోర్సెల్లే ప్రస్థానమే తార్కాణం.



# చట్టాల దుర్వినియోగం?




మంచిని ఉద్దేశించి చేసిన చట్టాలను వంద దుర్మార్గులకు ఆయుధాలుగా చేసుకోవడం ఆనవాయితీగా మారింది. చట్టాల్లోని లొసుగులను అడ్డం పెట్టుకొని, ప్రజాధనాన్ని దిగమింగేవారు కొందరైతే, వ్యక్తిగత కక్షలు తీర్చుకునేవారు మరికొందరు. దేశంలో ఎక్కువగా దుర్వినియోగమవుతున్న చట్టాల్లో వరకట్న నిషేధ చట్టం 1961, సెక్షన్ 498ఎ, గృహ హింస చట్టం 2005 వంటికి ఉన్నాయి. ఇటీవల, బెంగళూరులో ఒక టెక్కీ ఆత్మహత్య తర్వాత, వరకట్న, గృహ హింస చట్టాలను సమీక్షించి, సంస్కరించేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతూ సుప్రీం కోర్టులో దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) ఈ అంశంపై చర్చకు తెరలేపింది. మహిళల మీద అత్యాచారాలు, అణచివేతతోపాటు వైవాహిక జీవనం పేరిట జరుగుతున్న హింసకు తెరపడడం లేదు. అయితే, గృహ హింసను నిరోధించడానికి ఉపయోగించి ఐపిసి సెక్షన్ 498ఎ దుర్వినియోగం అవుతున్నదనే విమర్శలు కూడా ఉన్నాయి. సుప్రీం కోర్టు స్వయంగా ఈ అంశాన్ని ప్రస్తావించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వివాహితలపై భర్తలు లేదా వారి బంధువులు చేసే, ముఖ్యంగా వరకట్నం లేదా వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను సెక్షన్ 498ఎ కింద విచారించి, శిక్షలను కోర్టులు ఖరారు చేస్తాయి. భర్త లేదా అత్తింటి వారి క్రూరత్వం... వేధింపుల నుండి మహిళలను ఈ చట్టం రక్షిస్తుంది. వరకట్న పద్ధతులను అరికట్టడం: వరకట్నసంబంధిత వేధింపులను పరిష్కరించడం ద్వారా వరకట్న నిషేధ చట్టానికి మద్దతు ఇస్తుంది. వరకట్న నిషేధ చట్టం 1961 (సెక్షన్లు 3, 4): కట్నం డిమాండ్ చేయడం, ఇవ్వడం లేదా అంగీకరించడం నిషేధిస్తుంది. గృహహింస లేదా క్రూరత్వ కేసుల్లో మహిళలకు సకాలంలో న్యాయం జరిగే అవకాశం ఉంది. ఐపిసి 498ఎ లక్ష్యాలు గొప్పగానే ఉన్నాయి. అయితే, ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ, వ్యక్తిగత కక్ష సాధించడానికి ఆయుధంగా మార్చుకుంటున్న సంఘటనలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతున్నాయి. చాలా ఫిర్యాదుల్లో, ఆరోపించబడిన క్రూరత్వం యొక్క సమయం, ప్రదేశం లేదా స్వభావం వంటి నిర్దిష్ట వివరాలు ఉండడం లేదు. ఆరోపణలతో ఏమాత్రం ప్రమేయం లేని ఇతరులను, దూరపు బంధువులను లక్ష్యంగా చేసుకునే ప్రమాదం ఉంది. వివాహ వివాదాలలో ప్రతీకార చర్యలుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయిస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. అందుకే, అత్యధిక కేసులు కోర్టుల్లో నిలబడడం లేదు. నకిలీ కేసుల నుంచి నిజమైన కేసులను వేరు చేయడం న్యాయస్థానాలకు కష్టమవుతున్నది. ఇలాంటి చట్టాలు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజాహిత సంస్థలపై ఉంది. వీటిపై ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అత్యవసరం.

# వ్యాపార రంగంలో మైనారిటీలుగా మారిన మహిళలు

ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల వివక్ష శతాబ్దాలుగా కొనసాగుతునే ఉంది. అత్యాధునిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిపథంలో దూసుకెళుతున్న నేటి యుగంలోనూ మహిళల పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడం శోచనీయం. అన్ని రంగాల మాదిరిగానే వ్యాపార రంగంలోనూ మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదు. ఒక రకంగా చెప్పాలంటే, ఈ రంగంలో వారిని మైనారిటీలయ్యారు. 'ఫార్చ్యూన్ 500' కంపెనీల జాబితాను పరిశీలిస్తే 90 శాతానికి మించి పురుషులే సిఇఒలుగా కొనసాగుతున్నారు. సాంకేతిక శ్రామిక శక్తిలోనూ మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువ. వివిధ కార్యాలయాలు, కర్మాగారాల్లో మహిళల పట్ల వివక్ష బహిరంగ రహస్యం. టెక్నాలజీ సంబంధిత ఉద్యోగాల్లో మహిళల వాటా కేవలం 26.7 శాతం మాత్రమే. 10,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న టెక్ సంస్థల నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌లో మహిళలు సమాన వేతనాలు పొందడం లేదు. పురుషులతో సమానంగా పని చేస్తున్నప్పటికీ, రాబడి మాత్రం వారి కంటే తక్కువే. సమానావకాశాలను కల్పించే స్టెమ్ సబ్జెక్టులను అభ్యశించే మహిళల సంఖ్య క్రమంగా తగ్గుతున్నది. కొత్త కంప్యూటర సైన్స్ డిగ్రీల్లో 18 శాతం మంది మాత్రమే చేరుతున్నారు. టెక్నికల్ విభాగంలో 50 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు లింగ అసమానత, వివక్ష లేదా లైంగిక వేధింపులకు గురవుతున్నట్టు వివిధ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. సర్వత్రా పురుషాధిక్యత నెలకొందని చెప్పడానికి ఇదో ఉదాహరణ. వివిధ రకాల పెట్టుబడి నిధుల్లో మహిళల వాటా 2 శాతాన్ని మించకపోవడం వివక్ష స్థాయికి నిదర్శనం. గ్లోబర్ వెంచర్ ఫండింగ్‌లోనూ ఇదే పరిస్థితి. కరోనా తర్వాత ఛిన్నాభిన్నమైన వ్యవస్థలు తిరిగి కోలుకుంటున్నాయి. ఉద్యోగాలు కోల్పోయిన చాలా మంది తిరిగి విధుల్లో చేరారు. అయితే, మహిళల విషయంలో మాత్రం ఇది జరగడం లేదు. చాలా మందిని ఇంకా కొవిడ్ మహమ్మారి వెంటాడుతునే ఉంది. టెక్ కంపెనీల్లోనూ మహిళల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతున్నది. గత ఏడాది చివరి నాటికి టెక్ కంపెనీల్లో పని చేస్తున్న ఉద్యోగుల్లో మహిళలు 26.7 శాతం మాత్రమే. వీరిలో ఎక్కువ మంది ఎంట్రీ లెవెల్‌లోనే కొట్టుమిట్టాడుతున్నారు. టీమ్ లీటర్ల నుంచి ఇసిఒ వరకూ వివిధ స్థాయిలో ఉన్నత ఉద్యోగాలన్నీ పురుషులకే పరిమితమయ్యాయి. నిశితంగా పరిశీలిస్తే, టెక్ పరిశ్రమలో పని చేస్తున్న 141,038 మంది మహిళల్లో 56 శాతం లేదా 79,163 మంది మహిళలు తక్కువ స్థాయికే పరిమితమవుతున్నారు. మరో రకంగా



చెప్పాలంటే, చేరిన పోస్టులోనే సంవత్సరాల తరబడి పని చేస్తున్నారు. ఈ పరిశ్రమలోని ప్రముఖ యాజమాన్యాల్లో 53 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు ప్రకటించడమే తప్ప ఆచరించడం లేదు. తాజా డేటాను అనుసరించి సాంకేతిక సంబంధిత ఉద్యోగాల్లో మహిళలు కేవలం 26.7 శాతం మాత్రమే ఉన్నారు. గత కొన్నేళ్లుగా టెక్‌సంబంధిత స్థానాల్లో ఉన్న మొత్తం మహిళల సంఖ్య వాస్తవానికి 2.1 శాతం తగ్గింది. 56 కంపెనీలలో 552,751 మంది టెక్ ఉద్యోగుల నమూనాలో 1,41,038 మంది ఉద్యోగులు మహిళలు. వీరిలో 79,163 (56 శాతం) కొంత మెరుగైన స్థితికి చేరగలిగారు. మొత్తానికి ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక శక్తిని పరిశీలిస్తే మహిళలు 47.7 శాతం ఉన్నారు. అయితే, వేతనాల విషయంలో మాత్రం ఎంతో తేడా ఉంది. సిసూట్ ప్రొఫెషనల్ పోస్టుల్లో కేవలం 10 శాతం మంది మాత్రమే మహిళలు. వారికి కూడా, పనికి తగిన జీతం లభించడం లేదు. బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ ప్రకారం 2026 నాటికి కంప్యూటర్ సైన్స్ ఉద్యోగాలలో 19 శాతం వరకు వృద్ధి సాధ్యమవుతుంది. అయితే, ఈ రంగంలో సంభావ్య ఉద్యోగ వృద్ధి ఉన్నప్పటికీ, మహిళలు కంప్యూటర్ సైన్స్ డిగ్రీలను అభ్యసించడం క్షీణిస్తోంది. అడుగడుగునా కనిపిస్తున్న... అమలవుతున్న వివక్షే ఇందుకు ప్రధాన కారణం. మహిళల అభ్యున్నతిపై పుంఖానుపుంఖంగా ఉపన్యాసాలు ఇచ్చే వారంతా, మాటలు కట్టిపెట్టి, ఆ మాటలను కార్యరూపంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

## నేటి నుంచి సివిల్ సప్లయి హమాలీల సమ్మె

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** సివిల్ సప్లయి హమాలీల కూలీ రేట్లు, సమస్యలను పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నేటి(బుధవారం) నుండి జరిగే నిరధిక సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో నిరదిక సమ్మె నోటీసును జిల్లా సివిల్ సప్లయి పిడి రాంరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం హమాలీల సమస్యలు, కూలీరేట్లపై ప్రభుత్వం చర్చించి హమాలీ యూనిట్లు అంగీరాకానికి వచ్చిన పెంపుదల విషయంలో కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ఒప్పందం జరిగిన జిఒ ప్రకారం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో జనవరి 1 నుండి నిరదిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీల సంఘం జిల్లా కార్యదర్శి బొంకూరి శ్యాంసుందర్, నాయకులు ఎల్లయ్య, కొండలు, ఎస్‌కె మీరా, పాల్గొన్నారు.

### సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

సర్వశిక్ష అభియాన్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెగ్యూలర్ చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సమగ్ర సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల 22వ రోజు దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలో వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే పాలకులు స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎఐటియుసి జిల్లా గౌవర అధ్యక్షులు చామల అశోక్ కుమార్, నాయకులు కొండలు, శ్యాంసుందర్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు రాంపం డు వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన రేట్ల జిఒ విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సివిల్ సప్లై రేట్ల ఒప్పందం కాలపరమితి ముగిసి సంవత్సరం దాటిపోయింది. అక్టోబర్ నెలలో సెవిల్ సప్లై అధికారులకు యూనియన్ నాయకులకు మధ్య చర్చలు జరిగి రేట్లు పెరిగినప్పటికీ నేటికి కూడా జిఒ విడుదల చేయకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నల్లగొండ సివిల్ సప్లై గోదాం పాయింట్ వద్ద జరిగిన హమాలీ కార్మికుల నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్వింటాల్కు 26 రూపాయిలు నుండి 29 రూపాయలకు,ఇతర పెరిగిన రేట్ల జీవో విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు .పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోనందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ఒకటో తేదీ నుంచి సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని అన్నారు కొత్త సంవత్సరంలో ప్రజలను ఇబ్బంది గురిచేస్తున్న సివిల్ సప్లై అధికారుల వైఖరి బాధాకరమని అన్నారు. సివిల్ సప్లై సీనియర్ జిల్లా అధ్యక్షులు దొనకొండ వెంకటేశ్వర్లు బుచ్చయ్య జానయ్య సైదులు శ్రీను సోమయ్య ఎల్లయ్య లింగస్వామి రామస్వామి యాదయ్య సోమయ్య గిరి జానీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాహితమే జర్నలిజం లక్ష్యం కావాలి



ఖమ్మంలో..



మంచిర్యాల టౌన్‌లో..

## 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరణలో పువ్వాడ నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజాహితమే జర్నలిజం లక్ష్యంగా పనిచేయాలని మాజీ శాసన సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు కోరారు. మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలన్నారు. మంగళవారం ప్రజాపక్షం క్యాలెండర్ 2025ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ మీడియా ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడాలని ప్రజా అవసరాలను గుర్తించి పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గానికి కృషి చేయాలన్నారు. ప్రజాపక్షం దినపత్రిక ప్రగతిశీల భావ జాలంతో ప్రజల గొంతుకై పనిచేయడం అభినందనీయమన్నారు. పత్రికను జన బాహుళ్యంలోకి తీసుకెళ్లాలని కోరిన పువ్వాడ మరిన్ని ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాపక్షం ఎడిషన్ ఇంచార్జి ఏనుగు వెంకటేశ్వరరావు, ప్రకటనల విభాగం ఇంచార్జి టికె ప్రసన్నన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, సిపిఎం నాయకులు వై. విక్రం, మాదినేని రమేష్, మాస్‌లైన్ నాయకులు ఆవుల అశోక్, సిపిఐ నాయకులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, ప్రజాపక్షం రిపోర్టర్లు కె. ప్రసాదరావు, పులి కృష్ణార్జునరావు, యాసా నర్సింహారావు, సిపిఐ ప్రజా సంఘాల బాధ్యులు తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సమసమాజ నిర్మాణం పత్రికలతోనే సాధ్యం: కలవేణ శంకర్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** సమాజానికి పత్రికలు, పాత్రికేయులు చేస్తున్న కృషి మరువలేనిదని, అక్షరాలను ఆయుధాలుగా మార్చి ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారులకు, నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపడం మీడియాతోనే సాధ్యం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. మంగళవారం 'ప్రజాపక్షం' దిన పత్రిక 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ చేతుల మీదుగా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, లింగం రవి, జోగుల మల్లయ్య, దేవి పోచం, ప్రజాపక్షం బ్యూరో చొక్కారపు శ్రీనివాస్, జిల్లా ప్రతినిధి పార్వతి సురేశ్, పాత్రికేయులు పురుషోత్తం, సతీష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాల ప్రజలకు చేరువైన 'ప్రజాపక్షం' : డా.వి.నరేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రజాపక్షం దినపత్రిక రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్



కరీంనగర్‌లో..

(కరీంనగర్)ను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వూట్కూరి నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం కరీంనగర్‌లోని కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ టెక్నోస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా ప్రజాపక్షం దినపత్రిక బృందం కలిసి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అత్యాధునిక టెక్నాలజీతో అన్ని వర్గాల ప్రజలకు అర్ధమయ్యే రీతిలో పూర్తి సమాచారంతో రూపొందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, ప్రజాపక్షం కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో పంజాల శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి చేతన్ క్రాంత్, రిపోర్టర్లు బొడిగె సురేష్, తోడేటి తిరుపతి, బొడిగె సాయి (చొప్పదండి), పంజాల వెంకటేష్ (రామడుగు) తదితరులున్నారు.

### 'మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం

**ప్రజాపక్షం/ కాసిపేట:** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సోమగూడెం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం 'ప్రజాపక్షం' దినపత్రిక ఆంగ్ల నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను మాజీ జడ్పిటిసి కారుకూరి రాంచందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల, నాయకుల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి ప్రజాపక్షం దిన పత్రిక, పత్రిక పాత్రికేయులు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోమాస భీమయ్య, మాజీ సర్పంచ్ సపాట్ శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైన శ్రీనివాస్, దుర్గం గోపాల్, ముత్తే భూమయ్య, దూడం మహేష్, వేమూర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక 'ప్రజాపక్షం'

**ప్రజాపక్షం / కోనరావుపేట :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక ప్రజాపక్షం జాతీయ తెలుగు దినపత్రిక అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా చేతుల మీదుగా 2025 ప్రజాపక్షం జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రజాపక్షం విలేఖరి దప్పుల కరుణాకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక ప్రజా పక్షం జాతీయ దినపత్రిక అని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలకు పత్రికలు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, వెంగళి వెంకటేశ్వర్లు, దర్ర రవి, ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు మల్యాల ప్రసాద్, దప్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి అక్షరం ప్రజల పక్షాన

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ప్రజాపక్షం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్‌ను శ్రీరాంపూర్ ఎస్ఐ మేకల సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజాపక్షం తెలుగు దినపత్రిక లోని ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలవడం చాలా సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉపయోగకరమైన వార్తలను, కథనాలను అందించాలని ఆకాంక్షించారు.



కాసిపేట మండలంలో..



కోనరావుపేటలో..



శ్రీరాంపూర్‌లో..

## లక్ష్య సాధనకు కృషి



ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి : సరి కొత్త నిర్ణయాలు, మంచిఆశయాలు, లక్ష్యాలతో ముందుకెళ్లి తామెంచుకొన్న రంగాల్లో రాణించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం కోరారు. జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదిలో ఎదుర్కొన్న సమస్యలను అధిగమిస్తూ లక్ష్య సాధనకు ప్రణాళికాయుక్తంగా కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలివ్వాలని ఆకాంక్షించారు.

# మహానగరి

## ప్రతి కుటుంబంలో వెలుగు నింపాలి

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి: వికారాబాద్ జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ శుభాకాంక్షలు తెలిపారు. 2025 వ సంవత్సరం జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరికి శుభాలు చేకూర్చాలని ,ప్రతి కుటుంబంలో అనందం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు అయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. తనకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు ,పుషప గుచ్చాలు తీసుకురావద్దని తెలిపారు. పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు ,పెన్సిళ్లు బ్లాంకెట్స్, విద్యార్థులకు ఉపయోగపడేలా ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.



## వనం కవితకు ‘నవరస నాట్య మయూరి’ బిరుదు ప్రదానం

ప్రజాపక్షం /ఖైరతాబాద్ : నూతన సంవత్సర స్వాగతం సంబరాల సందర్భంగా శివాని ఆర్ట్స్ అసోసియేషన్–రుద్రశివ సాంస్కృతిక సంస్థ వనం కవితకు ‘నవరస నాట్య మయూరి’ బిరుదు ప్రదానం చేసింది. మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పరమేశ్వర్ ఆధ్వర్యంలో భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్తు ఫౌండర్ వి.శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఎన్ఎస్ఎస్ ప్రధానకార్యదర్శి శ్యామ్ ప్రసాద్, విశిష్ట అతిథిగా పులి కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వనం కవిత, వీరస్వామి దంపతులను శాలువాతో సన్మానించి, అవార్డు అందజేశారు. అనంతరం కవిత శిష్య బృందం చేసిన కూచిపూడి నృత్యాలు వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో టిఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం, పాదం అకాడమీ అధ్యక్షులు అర్చన తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి కృషి



ప్రజాపక్షం/ నిజాంపేట్ : పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియే కార్యాలయంలో మాజీ ఎంపిపి చినంగి వెంకటేశం ముదిరాజ్ ఎమ్మెల్యే వివేక్‌ని కలిసి దుందిగల్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ తరపున సత్కరించి పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో దేవాలయాల అభివృద్ధికి అనేక విధంగా నిధులను కేటాయించడంతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దేవాలయాలకు అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న పురోహితులకు దూప దీప నైవేద్యాల కార్యక్రమం నుండి ఆర్థిక సహాయాన్ని అందించామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో సైతం పెద్దమ తల్లి ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం నిరంతరం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తలారి రాజు, సత్యనారాయణ, ఉప్పరి కృష్ణ, దొంతి మహేశ్, కొరివి సత్యనారాయణ, వెంకటేశ్, పిట్ల శంకర్, నవీన్ పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి ఆలయం కోసం విరాళం



ప్రజాపక్షం/ నిజాంపేట్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురానగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అష్ట లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి దాతలు విరాళాలను అందిస్తున్నారు. మధురానగర్‌కి చెందిన జెట్టి అద్వై ఆలయ నిర్మాణానికి రూ.1,01,116 ల చెక్కుని ఆలయ కమిటీ సభ్యులను అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతిఒక్కరు చల్లగా జీవించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హేమంత్, విష్ణు వర్ధన్ రావు, లింగయ్య, రాంబాబు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## సేవా భావంతో కొనసాగించాలి



ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి : పదవీ విరమణ అయిన అనంతరం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొనేలా తమ విధులను సేవా భావంతో కొనసాగించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా.రఘునాథస్వామి అన్నారు. బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి డా.వినోద్ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ సూపర్‌వైజర్ విక్టోరియా పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్యారోగ్య కుటుంబ శాఖలో విక్టోరియా చేసిన సేవలు కొనియాడదగినవని పేర్కొంటూ శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ చేసిన ఆయన అనుభవాలను వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మల్కాజిగిరి డివిజన్ డిప్యూటి జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా.శోభారాణి, జిల్లా కార్యక్రమాధికారి డా.సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, సూర్‌వైజర్లు రవి ప్రకాష్, బొగె ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

ప్రజాపక్షం/హైదరాబాద్: కొండాపూర్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీ గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగింది. అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులో అగ్ని ప్రమాదం సంభవించడంతో స్థానికులు భయాందోళనకుగురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే అగ్ని ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాద తీవ్రతకు అపార్ట్‌మెంట్ వాసులు భయంతో బయటకు పరుగులు తీశారు.



### నోటీసులిచ్చిన 24 గంటల్లోనే..

# కూల్చివేతలా ?

### హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం



హైదరాబాద్: నగరంలోని ఖాజాగూడ బ్రాహ్మణ కుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి.. 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడంపై అసహనం వ్యక్తం చేసింది. కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే పద్ధతి కొనసాగిస్తున్నారని.. ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని న్యాయస్థానం హెచ్చరించింది. ఎఫ్‌టిఎల్‌లో నిర్మాణాలు చేపట్టారని ఖాజాగూడలో హైడ్రా నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని కొన్ని నిర్మాణాలు ఎఫ్‌టిఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా అధికారులు అక్కడ విచా రించిన తర్వాతనేచర్యలుచేపట్టారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారని జిహెచ్ఎంసితరపున్యాయవాదికోర్టుదృష్టికి తీసుకొచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను ఎలా కూల్చివేస్తారనిప్రశ్నించారు.అయితే,నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా? నోటీసులు జారీ చేసి భాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌టిఎల్‌ను నిర్ధరిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎఫ్‌టిఎల్ పరిధిలోని ఆక్రమణల తొలగింపునకు సంబంధించి చట్టప్రకారమే చర్యలు తీసుకోవాలని హైడ్రా ను ఆదేశించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ వివరణ తీసుకొని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

## న్యూ ఇయర్ సంబరాలు



ప్రజాపక్షం/హైదరాబాద్: విద్యుద్దీపాలంకరణలు.. లేజర్ షోలు.. టపాసుల మోతలు.. యువత కేరింతల నడుమ మధ్య రాష్ట్రంలో కొత్త సంవత్సరం వేడుకలు అంబరాన్నంటాయి. బాణసంచా వెలుగుల్లో నగరాలు శోభాయమానంగా వెలుగులీనుతున్నాయి. కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికేందుకు ఎక్కడికక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు, డిజెలు, నృత్యాలతో యువత హోరెత్తిస్తున్నారు. పలు చోట్ల ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్ తదితర అన్ని నగరాలు, పట్టణాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి సందడి చేస్తున్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా బేకరీలు, మటన్ షాపులు, రెస్టారంట్లు, వైన్ షాపుల వద్ద జనం బారులు తీరారు. మరో వైపు పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.




## గురు గోవింద్ సింగ్ ఊరేగింపునకు ఏర్పాట్లు

### బిఆర్ఎస్ గోషామహల్ సీనియర్ నేత ఆనంద్ కుమార్ గౌడ్



ప్రజాపక్షం/హైదరాబాద్ : సిక్కుల మత గురువు గురుగోవింద్ సింగ్ జయంతి సందర్భంగా నిర్వహించే ఆధ్యాత్మిక ఊరేగింపు (నగర్ కీర్తన్)కు రాష్ట్ర నలుమూలల నుండి కుటుంబ సమేతంగా వేలాదిగా తరలివచ్చే సిక్కులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని బిఆర్ఎస్ గోషామహల్ సీనియర్ నేత ఎం. ఆనంద్ కుమార్ గౌడ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి సర్కిల్ 14, ఎఎంహెచ్‌ఓ వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధికలను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ మేరకు మంగళవారం గౌలిగూడ సెంట్రల్ గురుద్వారా ప్రతినిధులు బిఆర్ఎస్ నేత ఆనంద్ కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురు గోవింద్ సింగ్ జయంతి రోజున నిర్వహించే ఊరేగింపు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులతో చర్చించి, అవసరమైన ఏర్పాట్లు దగ్గరుండి చేయిస్తానని గురుద్వారా ప్రతినిధులకు ఆనంద్‌కుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధిక, ఏఎంహెచ్‌ఓ వెంకట రమణలను కలిసి గురు గోవింద్ సింగ్ జయంతి సందర్భంగా ఊరేగింపు సాగేమార్గంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. అందుకు స్పందించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధిక వెంటనే ఊరేగింపు మార్గన్ని పరిశీలించారు. అవసరమైన చర్యలు చేపట్టేందుకు తమ సిబ్బందిని ఆదేశించారు. ఏఎంహెచ్‌ఓ వెంకట రమణ సిబ్బందిని పంపించి జయంతి ఏర్పాట్లకు చర్యలు చేపట్టారు. ఏఈ తిరుమల రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది ఆనంద్ కుమార్ గౌడ్‌తో కలిసి ఊరేగింపు మార్గాన్ని పరిశీలించారు. ఆనంద్ కుమార్ గౌడ్ సూచన మేరకు రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించారు. పని చేయని స్ట్రీట్ లైట్స్ స్థానంలో కొత్త స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుతో పాటు దోమల మందు ఫాగింగ్ కూడా ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చారని ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు. విన్నవించిన వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధిక, ఏఎంహెచ్‌ఓ వెంకట రమణ, ఏఈ తిరుమల్ రెడ్డిలకు ఆనంద్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అన్మోల్ సింగ్, హర్‌దీప్ సింగ్, గుర్‌దీప్‌సింగ్, రోన్‌రాక్ సింగ్, దల్జింత్ సింగ్, సురేష్ సింగ్, బజాన్ సింగ్‌లు ఉన్నారు.

## 15 శాతం నిధులు కేటాయించాలి

### యుటిఎఫ్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షునిగా చావ రవి



ప్రజాపక్షం/హైదరాబాద్:పాఠశాల విద్యారంగాన్ని బలోపేతానికి రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ సమావేశం తీర్మానించింది. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని ఇటీవల జరిగిన రాష్ట్ర 6వ మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్టు యుటిఎఫ్ తెలిపింది. అలాగే ఈ మహాసభలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీని, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పేర్కొంది. యుటిఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్షునిగా చావ రవి, ప్రధాన కార్యదర్శిగా ఎ. వెంకటి, ఉపాధ్యక్షులుగా కె.జంగయ్య, సిహెచ్. దుర్గాభవాని, కోశాధికారిగా టి. లక్ష్మారెడ్డి తో పాటు 16 మంది కార్యదర్శులు, 21 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, మరో ఏడుగురు రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అలాగే ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర (కుటుంబ సంక్షేమ నిధి ) ఛైర్మన్‌గా ఎం. రాజశేఖర్ రెడ్డి, సెక్రెటరీగా జి.వి. నాగమల్లేశ్వరరావు, కోశాధికారిగా వై. సైదులుతో పాటు 18 మందితో రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు యుటిఎఫ్ మంగళవారం ఒక ప్రక టనలో పేర్కొంది. ఈ మహాసభలో విద్యారంగం,ఉపాధ్యాయ సమస్యలపై పలు తీర్మాణాలను ఆమోదించినట్టు తెలిపింది.

## 2024లో ‘వికారాబాద్’లో కేసులు పెరిగాయి

### జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధిః వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి మీడియ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ,వికారాబాద్ జిల్లావ్యాప్తంగా 2023 సంవత్సరంలో మొత్తం కేసులు 3600 ఉంటే 2024లో 4230కేసులు పెరిగాయి. ముందుగా ఎఫ్ఐఆర్ చేయడంతోనే కేసులు సంఖ్య పెరిగాయన్నారు. ఇందులో ముఖ్యంగా బైక్ 80 తదితర కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. సమాజంలో చిన్న చిన్న విషయాలే తీవ్రమైన నేరాలకు ముఖ్యకారణం. ఎన్‌ఫోర్సుమెంట్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి నేరాలను తగ్గించాలని నిర్ణయించడం జరిగింది అన్నారు. గుట్కా, ఇసుక, కలప, ఎన్‌డిపిఎస్, మట్కా ,పిడిఎఫ్ నకిలీవిత్తనాలు తదితర విషయలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గతం కంటే కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 2023లో 261ఉంటే2024లో 343 పెరిగాయన్నారు. టాస్క్‌ఫోర్స్ మొత్తం 158 కేసులు నమోదు చేశారని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం జరిగిందని తెలిపారు. అత్మహత్య కేసులు తగ్గించడం జరిగిందని వివరించారు. 2023లో 222ఉంటే 2024లో 176 కేసులు నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా 545 సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా లో బాలకార్మికులను 335 మందిని కాపాడటం జరిగిందని తెలిపారు. వికారాబాద్ అదనపు ఎస్‌పి హనుమంతురావు, డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి, సిఐలు అంజనేయులు, బిమ్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## కళాకారులకు ‘అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ’ ప్రోత్సాహం



ప్రజాపక్షం/ఖైరతాబాద్ : తెలుగు రాష్ట్రాల్లోని గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడమేగాకుండా విద్యార్థుల నాట్య ప్రతిభను వెలికితీసేందుకు, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికి అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు ప్రమోద్‌రెడ్డి కృషి అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. అకాడమీ స్థాపించి 20 ఏండ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, తానా బోర్డు కార్యదర్శి లక్ష్మీ దేవినేని, శ్రీకొప్పురాపు కావుల కళాపీఠం ఫౌండర్ మా శర్మ, బాహుబలి ఫేం మూవీ అశ్రిత పాల్గొని, మాట్లాడారు. వందలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, వారిలో చాలా మంది నిష్ణాతులైన నృత్యకారులుగా తీర్చిదిద్దడం గొప్పవిషయమన్నారు. ప్రమోద్ మాట్లాడుతూ బాలగోపాలచరితం, రుక్మిణీ కళ్యాణం, కృష్ణత్వ, గోవిందం భజే, శివోహం, తెలంగాణ పుణ్యక్షేత్రాలు, మైత్రీం భజతే, రామామృతం వంటి గ్రాండ ప్రొడక్షన్‌లతో సహా 500కి పైగా ప్రోగ్రాంలను తమ సంస్థ నిర్వహించిందని తెలిపారు. మరెన్నో ప్రోగ్రాంల ద్వారా భరతనాట్యం వ్యాప్తికి కృషి చేయడానికి మా శాయశక్తులా ప్రయత్నిస్తామని ప్రమోద్ పేర్కొన్నారు.

## సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులు

ప్రజాపక్షం/హైదరాబాద్ : సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజిబిఎస్, జెపిఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బినగర్ క్రాస్ రోడ్స్, కెపిహెచ్‌బి, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడపనుంది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి.

## మేయర్ అజయ్‌యాదవ్‌కు అభినందనల వెల్లువ




ప్రజాపక్షం/శామీర్‌పేట : టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ తనయుడు బోడుప్పల్ కార్పోరేషన్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ జన్మదినం సందర్భంగా శామీర్‌పేట మండలంలోని ప్రధాన చౌరస్తాల్లో ఫ్లెక్సిలు వెలిశాయి. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా, సెలబ్రిటి చౌరస్తా, నారపల్లి, మేడ్చల్ తదితర ప్రాంతాల్లో నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న అజయ్‌యాదవ్ ఫ్లెక్సీలను ఎఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, ప్రజా ప్రతినిధులు భారీగా ఏర్పాటు చేశారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్‌తో సహ పలువురు ప్రజాప్రతినిధులు అజయ్‌యాదవ్‌కు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఫెక్సీలు, కటౌట్‌లు కనిపించాయి.

## వైభవంగా అయ్యప్పస్వామి పూజ



ప్రజాపక్షం/తాండూర్ : తాండూర్ పట్టణం లోనిఅయ్యప్పస్వామి దేవయలయంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహబడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గోని ప్రత్యేక పూజకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రాజకీయనాయకులు ప్రజలు పాల్గోన్నారు. అయ్యప్ప స్వాముల నృత్యాలు భక్తుల ఆటపాటలు ఆకటుకున్నాయి. స్వామి సంకీర్తనలు ,భజనల మధ్య మధ్యఅయ్యప్పస్వామి పల్లకీ సేవ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి అశీస్సులు తాండూర్ నియోజకవర్గం ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

## విశ్వకర్మ మహాసభలకు సహకారం



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కవులే జగన్నాథం మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ అఖిల భారత విశ్వకర్మ మహాసభలకు తన సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి సురేష్ చారి, సలహాదారులు బొడ్డుపల్లి మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/సరూర్ నగర్: బిసి విద్యార్థి సంఘం ఎల్‌బి నగర్ నియోజకవర్గం జనరల్ సెక్రటరీగా చింతల సందీప్ కుమార్ నియమితులయ్యారు. సోమవారం కొత్తపేటలో నిర్వహించిన బిసి విద్యార్థి సంఘం సమావేశంలో ఆ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, చింతల సందీప్ కుమార్ కి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

## మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు





ప్రజాపక్షం/హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఇలంబర్తి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగడం, ప్రజల అవసరాలను తీర్చడం, మనకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడం వంటి లక్ష్యాలతో 2024లో ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. కొత్త సంవత్సరం అందరికి కొత్త ఆశయాలను, అవకాశాలను, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వచ్ఛమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన నగరంగా మన పరిధిని మరింతగా విస్తరించేందుకు అందరూ సహకరించాలని కోరారు. నూతన సంవత్సరంలో నగర ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, విజయాలు కలగాలని కోరుకున్నారు.

## 670 మంది రాష్ట్ర పోలీసులకు పతకాలు : వెల్లడించిన హోంశాఖ

### శౌర్య పథకం దక్కించుకున్న గ్రేహౌండ్స్ హెచ్‌సి రాకేష్




ప్రజాపక్షం/హైదరాబాద్: పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన 670 మంది పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల పతకాలకు ఎంపిక చేసింది.ఈ మేరకు పథకాలకు ఎంపికైన పోలీసు అధికారుల పేర్లను తెలంగాణ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ పోలీసు రాష్ట్ర శౌర్య పథకాన్ని గ్రేహౌండ్స్ విభాగంలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాకేష్ దక్కించుకున్నారు.అలాగే 17 మందికి మంది పోలీసు అధికారులకు మహోన్నత సేవ పతకం, ఉత్తమ సేవా పథకం 93 మందికి, కఠిన సేవా పథకం 46 మందికి, పోలీసు సేవా పతకం 460 మందికి దక్కింది.ఇక అవినీతి నిరోధక శాఖ విభాగంలో ఆరుగురికి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో ఐదుగురికి, అగ్నిమాపక శాఖ విభాగంలో 23 మందికి, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టిఎస్‌పిఎఫ్) విభాగంలో 19 మందికి,,

## బ్యాంక్ రుణాలు సద్వినియోగం

### ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: వ్యవసాయదారులు బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం షాద్‌నగర్ సహకార బ్యాంక్ వందకోట్ల టర్నోవర్ చేసిన నేపథ్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడంతో పాటు అనేక రకాల సేవలు అందిస్తున్నాయని వివరించారు. అర్హులైన అన్నదాతలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్లు మంజులరెడ్డి, బక్కన్న యాదవ్, దామోదర్‌రెడ్డి, గొల్లపల్లి అశోక్, జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్మెన్ పద్మారావు, డైరెక్టర్స్ జితేందర్‌రెడ్డి, చక్రంరెడ్డి పాల్గొన్నారు.

## శివారు కాలనీలకు మౌలిక సదుపాయాలు



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్: బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శివారు కాలనీలకు అన్ని విధాలుగా మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్‌లోని పాపిరెడ్డి కాలనీ ఆర్చ్, క్రిస్టల్ విల్లాస్ వద్ద నూతనంగా వేస్తున్న బిటి రోడ్డు పనులను ఎల్‌బి నగర్ ఎంఎల్‌ఎ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో గాయత్రీ నగర్, వెంకటేశ్వర కాలనీ, పాపిరెడ్డి కాలనీ, బ్యాంక్ కాలనీ గాయత్రీ నగర్, భవాని ఎన్‌క్లేవ్, క్రిస్టల్ విల్లాస్, సౌభాగ్య నగర్ కాలనీల అధ్యక్షులు మనోజ్‌కుమార్, పి. కృష్ణ, శ్రీశైలం, లక్ష్మీపతి, నర్సిరెడ్డి, సత్యనారాయణ, రాము నాయక్, రాజు గౌడ్, సూర్య నగర్, స్వామి గౌడ్, భరద్వాజ్ పాల్గొన్నారు.

## న్యాయవిభాగంలో శ్రీనివాస్‌కు పిహెచ్‌డి



ప్రజాపక్షం/యాచారం : యాచారం మండల పరిధిలోని మంథన్ గౌరెల్లి గ్రామానికి చెందిన సభావట్ శ్రీనివాస్ నాయక్ న్యాయ విభాగంలో పిహెచ్‌డి పట్టా పొందారు. తెలంగాణ యూనివర్శిటి నిజామాబాద్ ప్రొఫెసర్ ప్రసన్నరాణి పర్యవేక్షణలో దేశంలోని మహిళల నివాస స్థలాలపై అంతర్ జాతీయ స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశోధన చేసినందుకు న్యాయ విభాగం తెలంగాణ యూనివర్శిటి నుండి పిహెచ్‌డి పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ న్యాయ విభాగంలో పిహెచ్‌డి పొందినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. న్యాయవృత్తిలో నిరుపేదలకు న్యాయం అందించడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

## భవన నిర్మాణ అనుమతుల జారీలో జిహెచ్‌ఎంసికి ఆదాయం రూ.815.76 కోట్లు

- 14,043 నిర్మాణ అనుమతుల మంజూరు
- సింగిల్ విండో విధానంలో 3,867
- వేగంగా రహదారుల విస్తరణ
- భవిష్యత్ ప్రాజెక్టులకు కార్యాచరణ సిద్ధం
- వార్షిక నివేదిక వెల్లడించిన జిహెచ్‌ఎంసి చీఫ్ సిటీప్లానర్ కె.శ్రీనివాస్




ప్రజాపక్షం/హైదరాబాద్ : మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) 2024 సంవత్సరంలో ప్రణాళిక విభాగం(టౌన్ ప్లానింగ్) 14,043 నిర్మాణ అనుమతులను మంజూరు చేసింది. అందులో టిజిబీపాస్ చట్టం ప్రకారం 10176 అనుమతులను వెంటనే ఆమోదించింది. అనుమతుల జారీలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని, సంబంధిత అధికారులు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, ఆమోదం తెలిపేలా తరచుగా సమీక్షలు చేస్తున్నామని జిహెచ్‌ఎంసి చీఫ్ సిటీప్లానర్ కె.శ్రీనివాస్ వెల్లడించారు. భారీ నిర్మాణాలకు సంబంధించిన 3,867 దరఖాస్తులను సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేశామని టౌన్ ప్లానింగ్ విభాగం వార్షిక నివేదికలో మంగళవారం ఆయన వెల్లడించారు. భవన నిర్మాణ అనుమతుల మంజూరు ద్వారా 2024 సంవత్సరంలో జిహెచ్‌ఎంసికి రూ.815.76 కోట్ల ఆదాయం సమకురింది. రోడ్ల విస్తరణ, వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్‌ఆర్‌డిపి), లింకు రోడ్లు, కూడళ్ల అభివృద్ధి, ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, ఇతరత్రా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేశామని చెప్పారు. 2025 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రూ.7వేల కోట్ల విలువైన ఫ్లైఓవర్, అండర్‌పాస్‌ల వంటి 38 అభివృద్ధి పనుల భూసేకరణను వేగంగా పూర్తి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చీఫ్‌సిటీప్లానర్ శ్రీనివాస్ వెల్లడించారు.

| కమిషనరేట్ | గుర్తించిన కూడళ్లు | భూసేకరణ అంచనా వ్యయం |
|---|---|---|
| హైదరాబాద్ | 29 | 68 |
| సైబరాబాద్ | 25 | 79 |
| రాచకొండ | 36 | 86 |
| మొత్తం | 90 | 233 |

నిర్మాణ అనుమతుల మంజూరు..
సత్వర అనుమతులు 10,176
సింగిల్ విండో 3867
14.048
ఫీజుల రూపంలో జిహెచ్‌ఎంసికి వచ్చిన అదాయం రూ.815.76 కోట్లు.

### రూ.200కోట్లతో రోడ్ల విస్తరణ..

డబీర్ పుర నుంచి నాగబౌలి వరకు, షేక్ ఫైజా కమాన్ నుంచి డబీర్ పుర ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు, బడాబజార్ రోడ్డు, శాస్త్రిపురం చౌరస్తా నుంచి వట్టెపల్లి మీదుగా ఫలక్‌నుమా బస్ డిపో వరకు రహదారి విస్తరణకు అవసరమైన భూసేకరణను రూ.200 కోట్లతో పూర్తి చేసినట్లు తెలిపారు.

### రూ.233 కోట్లతో జంక్షన్‌ల అభివృద్ధి

జంక్షన్‌ల వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం మూడు పోలీస్ కమిషనరేట్‌ల పరిధిలోని ట్రాఫిక్ పోలీసులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్యలను గుర్తించామన్నారు. కమిషనరేట్ల వారీగా మొత్తం 90 కూడళ్లను విస్తరించాలని నిర్ణయించామని, 74 చోట్ల భూసేకరణ పూర్తయిందని, 16 చోట్ల పనులను అమోదించాల్సి ఉందన్నారు. రోడ్డుపై వాహనాలకు అడ్డుగా ఉండే 500ల విద్యుత్తు స్తంభాలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

## యువత నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం

### జయప్రకాశ్ నారాయణ



ప్రజాపక్షం/ఖైరతాబాద్ : ప్రస్తుతం యువత డిగ్రీ పట్టాలు పొందుతున్నారే తప్ప, స్కిల్ డెవలప్‌మెంట్‌ను మెరుగుపరచుకోవడంలో వెనుకబడిపోతున్నారని మాజీ ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ అన్నారు. ఈ క్రమంలో ఎడ్వంచర్ ఇంక్యుబేషన్ ఫౌండేషన్ సంస్థ ముందుకొచ్చి విద్యార్థుల స్టార్టప్‌లు, ఆవిష్కరణకర్తలను, చిన్న వ్యాపారస్థులను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ది హైదరాబాద్ బిజినెస్ చాలెంజ్‌లో భాగంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లో ఫౌండర్స్ ఫెస్ట్ –24 కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ ఫెస్ట్‌లో సాధారణ ప్రజలు, విద్యార్థులు రూపొందించిన టెక్నాలజీ, స్టార్టప్‌లు, ఫుడ్ స్టాళ్లు, పలు వ్యవసాయ సాగు పరికరాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ మీడియాతో మాట్లాడుతూ స్టాళ్ల నిర్వాహకుల గురించి అడిగి వారి ప్రతిభను తెలుసుకొని, ప్రశంసించారు. ప్రభుత్వాలు యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది, తమ సొంత కాళ్లమీద నిలబడేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న వృత్తులు చేసేవారిని పారిశ్రామికవేత్తలుగా రాణించే బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. రాజకీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం పనిచేస్తున్నాయని, ఇది సరైన పద్ధతి కాదని, యువత స్వయంకృషితో ఎదిగేలా నైపుణ్యాఅవకాశాలు కల్పించాలని, అప్పుడే వారికి సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతుందని జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు వికాస్ కాట్రగడ్డ, ప్రతినిధులు సన్య, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

### జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి



ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి అన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో వివిధ విభాగాలలో పనిచేసిన 14 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో మంగళవారం పదవీవిరమణ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ పదవీవిరమణ పొందుతున్న ఉద్యోగులు తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సంస్థకు సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమన్నారు. పదవీ విరమణ అనేది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదన్నారు. పదవీవిరమణ పొందిన ఉద్యోగులు తమ ముందు జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సుఖ సంతోషాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వామ్యులు అయ్యారని, వారి సేవలను కొనియాడారు. పదవీవిరమణ చేసిన ఇంజనీర్ ఇన్ చీఫ్(ఇఎన్‌సి) మాడపాటి దేవానంద్‌ను తన ఛాంబర్‌లో కమిషనర్ ప్రత్యేకంగా సన్మానించి, విడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం జాయింట్ కమిషనర్ ఎస్.వి. జానకి రామ్ సాగర్, సిపిఆర్‌ఓ మహమ్మద్ ముర్తుజా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు జీవన్ కుమార్, శారద తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త కాల్చొద్దు

### నార్సింగి మునిసిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ



ప్రజాపక్షం/నార్సింగి : తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన పోస్టర్లను నార్సింగి పురపాలక సంఘం చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం నిషేద్ధమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం వలన వాతావరణ కాలుష్యం బారిని పడుతుందన్నారు. అందుకని బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం ప్రభుత్వం నిషేధిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఒకవేళ బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాలుస్తే ప్రభుత్వం విడుదల చేసిన నూతన నిబంధనల ప్రకారం రూ.5000 జరినామా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో డిఈ నరేష్ ,టిపిఎస్ మణిహారిక, ఏఈ శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్‌ఒ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు



ప్రజాపక్షం/షాద్‌నగర్: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల వద్ద నుండి డబ్బులు వసూళ్ళు చేస్తే సహించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు. మంగళవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటి ఆసుపత్రిలో ఓపి విభాగంలో పనిచేస్తున్న శ్రీధర్‌రెడ్డి, సంపత్‌లపై విచారణ చేసినట్లు వివరించారు. వీరు ఇరువురు వ్యక్తి చికిత్స కోసం వచ్చాన రోగుల వద్ద ఓపి చీటీలు రాయడానికి 10 రూపాయల చొప్పున వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. మూడు నెలల క్రితం స్టాంపులు వేసి ఐదు రూపాయల వరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సొసైటికి డబ్బులు తీసుకున్న మాట వాస్తవమేనని తెలిపారు. తీసుకున్న ఐదు రూపాయలు ప్రభుత్వానికి చేరుతాయని, గత మూడు నెలల నుండి ఈ ప్రక్రీయను సైతం నిలిపి వేశామని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. అదే విధంగా ఆసుపత్రికి వచ్చిన రోగులను సైతం వైద్య సిబ్బంది డబ్బులు తీసుకుంటున్నారా అనే విషయాలను సైతం అడిగి తెలుసుకున్నామని, అందుకు ఎవరు తీసుకోలేదని వివరించినట్లు తెలిపారు. ఆసుపత్రికి వైద్యాధికారులు వస్తున్నారనే విషయం తెలుసుకొని డబ్బులు తీసుకోవడం లేదని, మిగతా సమయాల్లో మాత్రం డబ్బులు తీసుకుంటున్న మాట వాస్తవమేనని మరికొంతమంది రోగులు వివరించనట్లు అధికారులు తెలిపారు. ఎక్స్‌రే విభాగంలో పని చేస్తున్న శ్రీధర్‌రెడ్డి మరో సిబ్బందికి బదులుగా ఓపి విభాగంలో విధులు నిర్వహిస్తున్నారని డిఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. రోగుల నుండి డబ్బులు తీసుకున్నట్లు తెలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా మాస్ మీడియా ఇన్‌చార్జి కె.శ్రీనివాసులు, షాద్‌నగర్ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటి డిఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ జె.శ్రీనివాసులు, అధికారులు ఉన్నారు.

## రైతుల శ్రేయస్సుకే సహకార బ్యాంకులు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్: అన్నదాతల శ్రేయస్సు కోసమే సహకార బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. మంగళవారం పట్టణంలోని కేశంపేట రోడ్డులోని సహకార బ్యాంక్ రూ.100కోట్లు టర్నోవర్ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసమే సహకార బ్యాంకులను ఏర్పాటు చేశారని, పంట రుణాలతోపాటు వ్యవసాయ పోలంపై ప్రత్యేక రుణాలు సైతం ఇస్తున్నారని గుర్తు చేశారు. అర్హులైన అన్నదాతలు సహకార బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేశంపేట రోడ్డులో ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు షాద్‌నగర్ శాఖ వారి ఆధ్వర్యంలో 100కోట్ల టర్నోవర్ సాధించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. సహకార బ్యాంకులు ఇదే విధంగా అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ సహకార బ్యాంక్ చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డితోపాటు బ్యాంక్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

### షాద్‌నగర్‌కు ఇంజనీరింగ్ కళాశాలను మంజురు చేయండి



షాద్‌నగర్‌కు ఇంజనీరింగ్ కళాశాలను మంజురు చేసేందుకు కృషి చేయాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్, ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. మంగళవారం ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు వినతిపత్రం అందజేశారు. షాద్‌నగర్‌లో చదువుకుంటున్న విద్యార్థులు జడ్చర్ల, పరిగి నియోజకవర్గాలతోపాటు హైదరాబాద్‌కు వెళ్తున్నారని వివరించారు. దాంతో ఇంజనీరింగ్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హైదరాబాద్‌కు అతీ సమీపంలో ఉన్న షాద్‌నగర్‌లో మైక్రోసాఫ్ట్, పివిస్టి లాంటి పెద్ద సంస్థలు కార్యాలయాలు స్థాపించి ఐటీ రంగాన్ని షాద్‌నగర్‌కు విస్తరించిన నేపథ్యంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్దిని దృష్టిలో పెట్టుకొని మంజురీకై సహకరించేందుకు కృషి చేయాలని, ఇందుకు చైర్మెన్ స్పందిస్తూ నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాల కోసం కమిటిని వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

### సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి ఆర్థిక విరాళం



దేవాలాల్ మహారాజ్ పాలరాతి విగ్రహానికి ఆర్థిక విరాళాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా శ్రీనునాయక్ దేవాలయ కమిటీ పెద్దలకు చెక్కును మంగళవారం అందజేశారు. అదే విధంగా సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి గ్రానైట్‌ని ధరమ్‌సోత్ రాజునాయక్ విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీల్లో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ మేరామ మాత గుడి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ పాలరాతి విగ్రహానికి శ్రీనునాయక్ ముందుకు రావడం గొప్పవిషయమని పేర్కొన్నారు. గిరిజన జాతి ఐక్యత కోసం సేవాలాల్ మహారాజ్ మేరామత ఆలయ అభివృద్ధి కోసం ఐక్యమత్యంతో మెలగాలని సూచించారు. దేవాలయ అభివృద్ధిలో పూర్తి సహాయ సహకారాలు అంధించేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు, దాతలు రాంసింగ్ నాయక్, సిపిఐ శ్రీను, ధరంసోత్ రాజు నాయక్, నెహ్రునాయక్, బాలునాయక్, గోపాల్ నాయక్, నారాయణ నాయక్, సోమ్లానాయక్, వినోద్ నాయక్, ఈశ్వర్‌నాయక్, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ




3వన్డేలు, 3 టీ20ల కోసం బంగ్లాదేశ్ పర్యటనకు టీమిండియా (ఆగస్ట్)

## కొత్త ఏడాదిలో.. టీమిండియా కొత్త షెడ్యూల్

ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ టెస్ట్ ఓటమితో ఈ ఏడాది (2024)కి ముగింపు పలికిన టీమిండియా.. సిడ్నీ వేదికగా జరిగే చివరి టెస్ట్‌తో కొత్త ఏడాది(2025)కి స్వాగతం పలకనుంది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా జనవరి 3 నుంచి 7 వరకు ఆఖరి టెస్ట్ జరగనుంది. ఈ సిరీస్ అనంతరం ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది.

మూడు టీ20లు, మూడు వన్డేల కోసం ఇంగ్లండ్ భారత పర్యటనకు రానుంది. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 12 వరకు ఈ పర్యటన సాగనుంది. ఈ సిరీస్ తర్వాత ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. దుబాయ్ వేదికగా భారత్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మార్చి 14 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025 సీజన్ జరగనుంది. ఐపీఎల్ అనంతరం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. భారత్ క్వాలిఫై అయితే ఈ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత జూన్ 20 నుంచి ఇంగ్లండ్ గడ్డపై ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌తోనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025–27 సైకిల్ ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది భారత్ మొత్తం 17 వన్డేలు.. 11 టెస్ట్‌లు ఆడనుంది.

సెమీస్, ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఆ మ్యాచ్‌లు..

మార్చి 14 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025

### టీమిండియా 2025 షెడ్యూల్..

జనవరి 3 నుంచి 7: సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో చివరి టెస్ట్(బీజీటీ)

### ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్

జనవరి 22, తొలి టీ20 (కోల్‌కతా)
జనవరి 22, రెండో టీ20 (చెన్నై)
జనవరి 28, మూడో టీ20 (రాజ్‌కోట్)
జనవరి 31, నాలుగో టీ20(పుణె)
ఫిబ్రవరి, ఐదో టీ20(ముంబై)
ఫిబ్రవరి 6తొలి వన్డే(నాగ్‌పూర్)
ఫిబ్రవరి 9రెండో వన్డే(కటక్)
ఫిబ్రవరి 12మూడో వన్డే(అహ్మదాబాద్)

### ఛాంపియన్స్ ట్రోఫీలో భారత షెడ్యూల్

ఫిబ్రవరి 20 భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ (దుబాయ్)
ఫిబ్రవరి 23 భారత్ వర్సెస్ పాకిస్థాన్ (దుబాయ్)
మార్చి 2 భారత్ వర్సెస్ న్యూజిలాండ్ (దుబాయ్)



### ఐదు టెస్ట్‌ల కోసం ఇంగ్లండ పర్యటనకు భారత్

జూన్ 2024, తొలి టెస్ట్(లీడ్స్)
జూన్ 26, రెండో టెస్ట్(బర్మింగ్‌హామ్)
జూలై 1014, మూడో టెస్ట్(లండన్, లార్డ్స్)
జూలై 2327, నాలుగో టెస్ట్(మాంచెస్టర్)
జూలై 31ఆగస్ట్ 4: ఐదో టెస్ట్ (లండన్, కెన్నింగ్‌స్టన్ ఓవల్)

వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్(అక్టోబర్)
ఆసియా కప్(అక్టోబర్ – నవంబర్)
3వన్డేలు, 5 టీ20ల సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా(నవంబర్)
సౌతాఫ్రికాతో 2 టెస్ట్‌లు, 3 వన్డేలు, 5 టీ20ల సిరీస్(డిసెంబర్)

## ఆకాశమే హద్దుగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ విధ్వంసం!



సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ (96 బంతుల్లో 22 ఫోర్లు, 8 సిక్స్‌లతో 170) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో పంజాబ్ జట్టుకు సారథ్యం వహిస్తున్న అభిషేక్ శర్మ.. సౌరాష్ట్రతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 96 బంతుల్లో 22 ఫోర్లు, 8 సిక్స్‌లతో వీరవిహారం చేశాడు. అతనికి తోడుగా మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(95 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లతో 125) సెంచరీతో రాణించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో పంజాబ్ 57 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 424 పరుగుల భారీ స్కోర్ చేసింది. అన్మోల్ మల్హోత్రా(45 బంతుల్లో 6 ఫోర్లతో 48 నాటౌట్), సన్వీర్ సింగ్(29 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 40 నాటౌట్) దూకుడుగా ఆడారు. సౌరాష్ట్ర బౌలర్లలో ప్రణవ్ కరియా 4 వికెట్లు తీయగా.. ధర్మేంద్ర సిన్హా ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన సౌరాష్ట్ర నిర్ణీత 50 ఓవర్లలో 367 పరుగులకు కుప్పకూలింది. అర్పిత్ వసవడ(88 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 104) సెంచరీతో రాణించగా.. హర్విక్ దేశాయ్(33 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీతో రాణించాడు. సన్వీర్ సింగ్(3/37) మూడు వికెట్లు తీయగా.. బల్తేజ్ సింగ్(2/59), రఘు శర్మ(2/51) రెండేసి వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మ, నమన్ ధీర్ తలో వికెట్ తీసారు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్, అభిషేక్ శర్మ 298 పరుగుల రికార్డ్ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని అందించారు. విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో ఇది రెండో అత్యధిక భాగస్వామ్యం. 2022లో బెంగాల్‌కు చెందిన సుదీప్‌అభిమన్యు ఈశ్వరన్ 298 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.

# రీల్



## డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్?

హీరో ప్రభాస్ న్యూ ఇయర్ సందర్భంగా స్పెషల్ వీడియో విడుదల చేశారు. మాదక ద్రవ్య రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి సహకరించాలని నటుడు ప్రభాస్ పిలుపునిచ్చారు. మనల్ని ప్రేమించే వారు ఉండగా.. డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్? అని ప్రశ్నించారు. ఈ మేరకు స్పెషల్ వీడియో విడుదల చేశారు. తెలిసిన వారు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలైతే 871 267 1111 నెంబరుకు కాల్ చేసి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.




## 'ప్రేమతో.. ఈ కొత్త సంవత్సరం'




యంగ్ అండ్ డైనమిక్ హీరో రామ్ పోతినేని ప్రస్తుతం తన కెరీర్‌లోని 22వ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాను దర్శకుడు పి.మహేష్ బాబు డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాను పూర్తి రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా చిత్ర యూనిట్ రూపొందిస్తుంది. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి తాజాగా మేకర్స్ ఓ సాలిడ్ అప్డేట్ అయితే ఇచ్చారు. నూతన సంవత్సరం కానుకగా ఈ మూవీ నుంచి ఓ రొమాంటిక్ ట్రీట్ ఇవ్వబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ''ప్రేమతో.. ఈ కొత్త సంవత్సరం'' అంటూ వారు ఓ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో హీరోయిన్ చున్నీతో హీరో తన తల తుడుచుకుంటున్నాడు. ఇక ఈ సినిమాలో అందాల భామ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. జనవరి 1న ఉదయం 10.35 గంటలకు ఈ ట్రీట్ ఇవ్వనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ సినిమాలో రామ్ పోతినేని సాగర్ అనే పాత్రలో సరికొత్త లుక్స్‌తో కనిపించనున్నాడు. మరి ఈ సినిమా నుంచి రాబోతున్న ట్రీట్ ఏమై ఉంటుందా అనేది తెలియాలంటే రేపటి వరకు వెయిట్ చేయాల్సిందే. ఇక ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## అంతా సమంత వల్లే..!

తెలుగు, తమిళ భాషల్లో ఎన్నో సినిమాలతో అలరిస్తోన్న కీర్తి సురేశ్ 'బేబీ జాన్'తో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా ఈ చిత్రంలో అవకాశం గురించి కీర్తి మాట్లాడుతూ.. సమంతకు థాంక్స్ చెప్పారు. ఆమె వల్లే ఈ చిత్రంలో తనకు అవకాశం వచ్చిందన్నారు. 'తెరి' సినిమాకు రీమేక్‌గా ఈ చిత్రం రూపొందింది. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సమంత నటించారు.

''బేబీ జాన్' సినిమా హిందీలో రీమేక్ చేయాలని చిత్రబృందం భావించగానే సమంత నా పేరు చెప్పారు. తమిళంలో ఆమె పోషించిన పాత్రను హిందీలో నేను చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి. ఈ విషయంలో సమంతకు కృతజ్ఞతలు. 'తెరి'లో సమంత నటన నాకెంతో ఇష్టం. నిజాయతీగా చెప్పాలంటే ఈ రీమేక్ కోసం సమంత నాపేరు చెప్పగానే భయపడ్డాను. కానీ, ఆమె ఎంతో మద్దతు ఇచ్చారు. చిత్రబృందం నా పేరు వెల్లడించగానే 'నువ్వు తప్ప ఈ పాత్రను మరెవ్వరూ చేయలేరు' అని తన ఇన్‌స్టా స్టోరీలో పెట్టారు. ఆ సందేశం నాలో నమ్మకాన్ని పెంచింది. ఉత్సాహంగా దీని షూటింగ్‌లో పాల్గొన్నా. ఆమె ఇచ్చిన ధైర్యంతోనే చిత్రీకరణ పూర్తి చేశా. ఆమె స్ఫూర్తితోనే ముందుకుసాగుతున్నా'' అని వివరించారు.

గతంలో కీర్తి సురేశ్, సమంత 'మహానటి'లో కలిసి నటించారు. మహానటి సావిత్రి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఆ చిత్రంలో సమంత జర్నలిస్ట్‌గా కనిపించగా.. కీర్తి సావిత్రిగా ఆకట్టుకున్నారు. కీర్తి తన పాత్రకు ఉత్తమ నటిగా జాతీయ అవార్డును కూడా అందుకున్నారు.

## 2024లో రూ.77.66 లక్షలకోట్లు లాభపడిన ఇన్వెస్టర్లు

**ముంబయి :** స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు 2024వ సంవత్సరం మొత్తంలో అసాధారణంగా 77.66 లక్షల కోట్లు లాభపడి సంపన్నులయ్యారు. బోంబే స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్‌లో ఉన్న కంపెనీల మార్కెట్ మూలధనం (ఎంక్యాప్) 2024వ సంవత్సరంలో 77,66,260.19 కోట్ల రూపాయల నుండి రూ.4,41,106.44 కోట్ల మేరకు (అమెరికా డాలరు విలువ ప్రకారం 5.16 ట్రిలియన్లు) ఎదిగాయి. బోంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో చిన్నపాటి మూలధనం ఉన్న కంపెనీలు 12,506.84 పాయింట్లు (29.30 శాతం) మేరకు పైకి ఎగబాకాయి. మధ్య తరహా మూలధనం గల కంపెనీలు కూడా 2024లో 9,605.44 పాయింట్లు (26.07 శాతం) మేరకు ఎదిగాయి. కాగా చిట్టచివరకు 2024 ఆఖరిరోజున ఉదయమమంతా జరిగిన నష్టాల నుండి కొద్దిపాటి లాభాలతో కోలుకుని స్టాక్ మార్కెట్లు ముగిశాయి. 2024వ సంవత్సరం మార్కెట్లకు సవాలుగా నిలిచింది. జనవరి నుండి సెప్టెంబరు నెల వరకూ తొమ్మిదినెలలపాటు నిఫ్టీ చాలా నిలకడగా ఎదుగుతూ వచ్చింది. చివరకు చరిత్రాత్మక స్థాయిలో 26,277.35 పాయింట్లకు చేరుకుంది. ఈ విధంగా నిఫ్టీ వరుసగా తొమ్మిదో సంవత్సరంలో ఎంతో సానుకూలపద్ధతులలో లాభపడింది. ఐతే మధ్యలో ఎఫ్ఐఐల సెల్లింగ్ షేర్లుతో సమస్యలు వచ్చినాగానీ సానుకూలంగా ముగిసిందని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్ విభాగం) ప్రశాంత్ తాప్సే చెప్పారు. విదేశీ వ్యవస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) ధనం బయటకు వెళ్ళడం, ముడిచమురు ధరలు వంటివాటి వల్ల రూపాయి తీవ్రమైన ఒత్తిడికి గురైంది. కానీ మార్కెట్ మాత్రం మూడవ త్రైమాసికంలో బలమైన వృద్ధి ఫలితాలు వస్తాయని మార్కెట్ ఆశాభావంతో ఉంది. దేశీయ స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్, నిఫ్టీ రెండూ 2024వ సంవత్సరం ఆఖరిరోజున తొలుత బాగా క్షీణించినప్పటికీ చివరకు ఎనిమిదీశాతం పైగా స్వల్ప లాభాలతో ముగిశాయి. విదేశీ నిధుల ప్రవా హం ఆగకుండా కొనసాగినప్పటికీ గ్లోబల్ మార్కెట్‌లో బలహీన ధోరణులు కనిపించినప్పటికీ సెన్సె క్స్, నిఫ్టీలు భారీగా నష్టపోలేదు. వరుసగా రెండో రోజున కూడా బోంబే స్టాక్ మార్కెట్‌లో 109.12 పాయింట్ల నష్టం (0.14శాతం)తో స్థిరపడ్డాయి. సెన్సెక్స్ 78,139.01 వద్ద ముగిసింది. మంగళవారంనాడు మొత్తం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సమయంలో 687.34 పాయింట్లు (0.87 శాతం) నష్టపడి చివరకు 77.560.79 పాయింట్లతో ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ స్వల్పంగా 0.10 పాయింట్లతో 23,644.84 పాయింట్లవద్ద కుదురుకుంది. మొత్తం 2024లో సెన్సెక్స్ 5,898.75 పాయింట్లు (8.16 శాతం) పెరిగితే, నిఫ్టీ 1,913.4 పాయింట్లు (8.80 శాతం) పెరిగింది. 2024వ సంవత్సరం సెప్టెంబరు 27వ తేదీన బోంబే స్టాక్ మార్కెట్ సెన్సెక్స్ ప్రామాణికతలను గమనిస్తే ఉచ్ఛస్థాయిలో 85,978.25 పాయింట్లతో ముగిసింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా అదేరోజున జీవిత పర్యంతంలో ఎన్నడూలేనంత అత్యధికంగా 26,277.35 పాయింట్లతో ముగిసింది. మంగళవారంనాడు మార్కెట్‌లో టెక్ మహింద్ర, 30 బ్లూ చిప్ ప్యాక్, జొమాటో, టాటా కన్సల్టెన్సీ సర్వీస్, ఇన్ఫోసిస్, ఐసిఐసిఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటివి బాగా లాభపడ్డాయి. బోంబే స్టాక్ మార్కెట్‌లో చిన్నతరహా మూలధనంగల కంపెనీలు 0.71శాతం మేరకు మధ్యతరహా ఇండెక్స్ 0.13 శాతం మేరకు దూసుకుపోయింది. క్యాపిటల్ గూడ్స్ (1.31శాతం), ఇండస్ట్రీస్ (1.47 శాతం), ఎనర్జీ (1శాతం) మెటల్ (0.85 శాతం), పవర్ (0.47 శాతం) మేరకు పైకి ఎగబాకాయి. మంగళవారంనాడు రూ.4,645.22 కోట్ల విలువైన ఎఫ్ఐఐ ఈక్విటీల విక్రయాలు జరిగాయి.

## దురహంకార దాడులు

(మొదటి పేజీ తరువాయి)

దళిత కుటుంబాలు వలస వెళ్లాల్సి వచ్చింది. అయినప్పటికీ పోలీసులు మౌనంగా ఉన్నారని ఆయన మండిపడ్డారు. మోదీ ప్రభుత్వ 'రాజ్యాంగ వ్యతిరేక పాలన'లో దళితులు, గిరిజనులు, వెనుకబడిన, మైనారిటీ వర్గాలపై దారుణాలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందేనని, పేదలు, అణగారిన వర్గాల వారు మనువాదంభారాన్ని అనుభవిస్తున్నారని ఖర్గే పేర్కొన్నారు. దళితగిరిజన మహిళలు, పిల్లలపై ప్రతి గంటకు ఒక నేరం జరుగుతుందని, జాతీయ నేర నమోదు సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) ప్రకారం, ఈ సంఖ్య 2014 నుంచి రెట్టింపు అయిందన్నారు. 'కాంగ్రెస్ పార్టీ 140కోట్ల మంది భారతీయుల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడానికి అనుమతించదు. బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనను వ్యతిరేకిస్తూనే ఉంటుంది' అని ఖర్గే అన్నారు. డిసెంబరు 26న ఒక మహిళ తనపై చేసిన ఫిర్యాదుపై విచారణ కోసం మధ్య ప్రదేశ్‌లోని సత్వాస్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించబడిన 35 ఏళ్ల దళిత వ్యక్తి ముఖేష్ లాంగ్రే శనివారం మరణించాడు. దీంతో అతని బంధువుల నుంచి నిరసనలు చెలరేగాయి. వారు హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. మహారాష్ట్రలోని పర్భానిలో పోలీసు లాకప్‌లో దళిత వ్యక్తి సోమనాథ్ సూర్యవంశీపై దాడి జరిగిందని, ఫలితంగా అతను మరణించాడని కేంద్రమంత్రి రాందాస్ అథవాలే సోమవారం ఆరోపించారు. బాలాసోర్ జిల్లాలోని కొన్ని గిరిజన కుటుంబాలను మతమార్పిడికి ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలపై ఒడిశా పోలీసులు ఇద్దరు మహిళలపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

## ఇరుపక్షాల మధ్య విశ్వాసలోపం తగ్గేందుకు మాతో చర్చలు జరపండి



నిరసన తెలియజేస్తున్న రైతులు కేంద్రానికి విజ్ఞప్తి

**చండీగఢ్ :** ఇరుపక్షాల మధ్య విశ్వాసలోపం తగ్గి పనులు ముందుకు సాగేందుకు తమతో చర్చలు జరపాలని నిరసన కొనసాగిస్తున్న రైతులు మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టబద్ధమైన హామీ సహా రైతుల డిమాండ్లను నెరవేర్చకపోవడాన్ని వ్యతిరేకిస్తూ రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ డల్లేవాల్ చేపట్టిన నిరవధిక నిరాహారదీక్ష 36రోజులకు చేరుకున్న సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వానికి ఈ విజ్ఞప్తి చేశారు. పంజాబ్ హర్యానా రాష్ట్రాల మధ్య శంభుఖనౌరీ సరిహద్దు పాయింట్ల వద్ద డల్లేవాల్ నిరాహారదీక్ష చేస్తున్నవిషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి నుంచి రైతులు అక్కడ నిరసన కొనసాగిస్తున్నారు. వారి ప్రదర్శన కవాతు దేశ రాజధాని ఢిల్లీ వైపు సాగుతుండగా పంజాబ్‌హర్యానా మధ్య భద్రతా సిబ్బంది నిలిపివేయడంతో రైతులు అక్కడే తమ నిరసన చేస్తున్నారు. రైతుల సమస్యలపై, సుప్రీంకోర్టు విచారణపై రైతునాయకుడు అభిమన్యు కోహర్ మాట్లాడుతూ 'మేము దానిని విశ్లేషిస్తున్నాం. ఈ విషయంపై డల్లేవాల్‌జీతో చర్చిస్తున్నాం. ఆయన ఆమరణ నిరాహారదీక్ష 36రోజులు పూర్తి అయ్యింది. ఆయన ఆరోగ్యం బాగా క్షీణిస్తోంది. రైతుల డిమాండ్లను ఆమోదించడానికి మన రాజ్యాంగసంస్థలు కేంద్రాన్ని ఆదేశిస్తాయని ఆశిస్తున్నాం'అని అభిమన్యు కోహర్ తెలిపారు. కాగా, చర్చలు జరపాలన్న తమ ప్రతిపాదనను కేంద్రం ఆమోదించడంతో డల్లేవాల్ వైద్యసహాయం స్వీకరించేందుకు అంగీకరించారని పంజాబ్ ప్రభుత్వం మంగళవారంనాడు సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు అని రైతునేత కోహర్ చెప్పారు. మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ విదేశాలకు వెళ్లినప్పుడు పెద్ద సమస్యలను చర్చలద్వారా పరిష్కరించుకోవచ్చని, రైతులు ఈ దేశ పౌరులని, చర్చలు జరపాలని చెప్పిన విషయాన్ని అభిమన్యు కొహర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ డైలాగ్‌తో ఏమవుతుందని ఆయన ప్రశ్నించారు. అంటే రైతు సమాజానికి, ప్రభుత్వానికి మధ్య అపనమ్మకం ఏర్పడిందన్నారు. అవిశ్వాసం ముగిసినప్పుడు విషయాలు ముందుకు సాగవచ్చని కోహర్ అన్నారు. మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, సుధాంశు ధులియాతో కూడిన వెకేషన్ బెంచ్ డిసెంబరు 20నాటి సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించడానికి మరో మూడు రోజుల గడువు కావాలని పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ అభ్యర్థనను పరిగణనలోనికి తీసుకుంది. డల్లేవాల్‌ను ఆసుపత్రిలో చేర్చే బాధ్యతను పంజాబ్ ప్రభుత్వ అధికారులు, డాక్టర్లపై ఉందని పేర్కొంది. డిసెంబరు 28న సుప్రీంకోర్టు డల్లేవాల్‌ను హాస్పిటల్‌కు తరలించి వైద్య సహాయం అందజేసే విషయమై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. డల్లేవాల్‌ను ఆసుపత్రికి తరలించని రాష్ట్రప్రభుత్వంపై అత్యున్నత న్యాయస్థానం మండిపడింది. రైతునాయకుడు డల్లేవాల్‌ను ఆసుపత్రికి తరలించకుండా అడ్డుపడుతున్న రైతులు, రైతు నాయకుల ఉద్దేశంపై అనుమానం వ్యక్త ంచేస్తూ రైతు నాయకుడి ఆరోగ్యం పట్ల ఇలా వ్యవహరించే వారు రైతులు, రైతునేతలేనా అని తప్పుపట్టిన విషయం తెలిసిందే. డల్లేవాల్‌ను హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో భారీ సంఖ్యలో ఆయనకు రక్ష ణకవచంగా నిలిచిన నిరసనకారులు ఆయనను హాస్పిటల్‌కు మార్చకుండా అడ్డుకుంటున్నారని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు నివేదించింది. రైతు నాయకుడు డల్లేవాల్‌ను హాస్పిటల్‌కు తీసుకెళ్లేందుకు అనుమతించని రైతునాయకులు ఆత్మహత్యకు ప్రేరేపించే నేరానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వ్యాఖ్యానించింది.

## తీర్పు రిజర్వు

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందం కుదిరిందని, ఇందులో 10వ సీజన్‌కు ప్రమోటర్ వెళ్లిపోవడంతో ప్రభుత్వమే చెల్లింపులు జరిపి రేస్ నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు.. 2023కు చెందిన బకాయిలను చెల్లించిందని తెలిపారు. ఎన్నికల సంఘం ప్రొసీజర్ అమలు చేయలేదన్న ఆరోపణ మీద 14 నెలల తరువాత కేసు నమోదు చేయడం లలిత కుమారి, చరణ్ సింగ్ కేసుల్లో సుప్రీం కోర్టు తీర్పులకు విరుద్ధమన్నారు. 3 నెలల జాప్యానికే సుప్రీం కోర్టు అంగీకరించలేదని, ఇక్కడ 14 నెలలు జాప్యమైందని చెప్పారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 3(1)(ఎ) కింద కేసు నమోదు చేయడానికి దుర్వినియోగం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. నిధులు పొందిన సంస్థను వదిలేసి ఆనాడు మంత్రిగా నిర్ణయాలు తీసుకున్న పిటిషనర్‌పై కేసు నమోదు చేయడం దారుణమన్నారు.

### ఒప్పందానికి ముందే చెల్లింపులు : ఎజి సుదర్శన్‌రెడ్డి

ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి 2023లో ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందే చెల్లింపులు జరిగాయని అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఒప్పందాలు జరుగుతాయని ఊహించి చెల్లింపులు జరిగాయన్నారు. దర్యాప్తునకు ముందే అన్ని అంశాలను పేర్కొనడానికి ఎఫ్ఐఆర్ ఎన్‌సైక్లోపీడియా కాదని తెలిపారు. దర్యాప్తు జరగాక అందుల్లో వెల్లడయ్యే విషయాల ఆధారంగా నిందితులను చేర్చడం, తొలగించడం ఉంటుందన్నారు. కేసు నమోదులో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు లేవని స్పష్టం చేశారు. ఆరోపణలు తీవ్రంగా ఉన్నందునే కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణ జరగలేదన్న వాదన సరికాదన్నారు. ప్రాథమిక విచారణ జరిగిందని, అక్టోబరు 18న దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందిందన్నారు. అనంతరం గవర్నరుకు సమాచారం అందించి ఈనెల 17న కేటీఆర్‌ను విచారించడానికి అనుమతి తీసుకున్నట్లు తెలిపారు. అందువల్ల ప్రాథమిక విచారణ జరగలేదన్న వాదన సరికాదన్నారు. అంతేగాకుండా సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పులు దర్యాప్తు దశలోనివి కావన్నారు. దర్యాప్తు పూర్తయి, అభియోగ పత్రం దాఖలు చేశాక విచారణ దశలోనివన్నారు. ఫార్ములా ఈ రేస్‌కు చెందిన కంపెనీ ఇంగ్లండ్‌కు చెందినదని, అన్ని అంశాలను పరిశీలించడంలో భాగంగా ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం జరిగిందన్నారు. మొదట ఒప్పందం 2022 అక్టోబరు 15న జరగ్గా 2023 అక్టోబరు 27న రద్దయిందని తెలిపారు. తరువాత తాజాగా 2023 అక్టోబరు 30న ఒప్పందం కుదిరిందన్నారు. అయితే చెల్లింపులు మాత్రం అక్టోబరు 3, 11న జరిగాయన్నారు. రెండు విడతలుగా రూ.54.88 కోట్లు హెచ్‌ఎండీయే సాధారణ నిధుల నుంచి చెల్లించారని, దీనికి మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆమోదం తెలిపారన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఐటీ కింద రూ.14 కోట్లు అదనం భారం పడిందన్నారు. రూ.10 కోట్లకు మించి చెల్లింపులు జరపాలంటే ప్రభుత్వం నుంచి హెచ్‌ఎండీయే అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం కూడా ఇంత మొత్తం చెల్లించాలంటూ ఆర్థిక శాఖ ఆమోదం అవసరమన్నారు. ఇవేవీ లేకుండా రిజర్వు బ్యాంకు అనుమతి లేకుండా ఐఓబీ ద్వారా నేరుగా విదేశీ సంస్థలకు సొమ్ము చెల్లించారన్నారు. ఇక్కడ లాభాలు స్పాన్సరర్‌కు వచ్చాయని, ప్రభుత్వానికి కాదన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలైన వెంటనే కేసును కొట్టివేయాలని కోరడం సరికాదని, దీనికి ప్రత్యామ్నాయాలున్నాయని, ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. దీనికి సంబంధించి పలు సుప్రీం కోర్టు తీర్పులను ప్రస్తావించారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ పిటిషనర్‌పై సెక్షన్ 13(1)(ఎ) కింద కేసు పెట్టడానికి కారణాలేవని, అదేవిధంగా చెల్లింపులకు సంబంధించిన నిబంధనలు ఒప్పందంలో ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. దీనిపై ఏజీ సమాధానమిస్తూ ఎంత దుర్వినియోగం జరిగింది, ప్రభుత్వానికి ఎంత నష్టం, ఎవరికి ఎంత ముట్టిందన్నది తేలాల్సింది దర్యాప్తులోనేనని, ఎఫ్ఐఆర్‌లోనే అన్ని అంశాలుండవన్నారు. పిటిషనర్ ఆమోదంతో ఒప్పందానికి ముందే చెల్లింపులు జరిగాయన్నారు. ఇది ఏ ఒక్కరికో చెందిన సొమ్ము కాదని, ప్రభుత్వానిదన్నారు. అరెస్ట్ భయం ఉంటే ముందస్తు బెయిలు పిటిషన్ వేసుకోవచ్చని, క్వాష్ పిటిషన్‌లో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయరాదని తెలిపారు. కౌంటరు దాఖలు చేస్తామని అప్పటివరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయరాదన్నారు. దీనిపై పిటిషనర్ తరఫు న్యాయవాది సమాధానమిస్తూ ప్రాథమిక విచారణ జరిపింది ఫిర్యాదుదారు అయిన ప్రభుత్వమని, దర్యాప్తు అధికారి కాదన్నారు. లలిత కుమారి కేసులో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం ఫిర్యాదు నమోదుకు ముందు ప్రాథమిక విచారణ జరపాల్సింది దర్యాప్తు అధికారి అని తెలిపారు. ఇక్కడ ప్రభుత్వమే ప్రాథమిక విచారణ జరిపి, అదే ఫిర్యాదు చేసిందన్నారు. ఎఫ్ఐఆర్‌లో నేరానికి సంబంధించి సరైన కారణాలు లేవన్నారు.

### చట్టాలన్నీ ఉల్లంఘించారు–దానకిశోర్

మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తరపున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, రెండో ఒప్పందం చేసుకోడానికి ముందే రెండు విడతల్లో నగదు చెల్లింపులు జరిగాయన్నారు. విదేశీ కరెన్సీ చెల్లింపుల నిబంధనలను ఉల్లంఘించిందన్నారు. చట్టాలను గుంపగుత్తగా ఉల్లంఘించారన్నారు. నిధులు ఎవరికి చెల్లించారో, చెల్లించామన్న చెబుతున్న నిధులు ఆ సంస్థకు వెళ్లాయా, అక్కడి నుంచి ఆ నిధులు వేరే వాళ్లకు మళ్లింపు జరిగిందా. అవినీతి ఎక్కడ జరిగింది, పిటిషనర్‌కే తిరిగి నిధులు చేరాయా.. వంటి అంశాలన్నీ దర్యాప్తులో తెలుతుందన్నారు. ఈ దశలో పిటిషనర్ వినతులను ఆమోదించవద్దని కోరారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు, తీర్పును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. తీర్పు వెలువడే వరకు పిటిషనర్‌పై కఠిన చర్యలు తీసుకోవడం లేదా అరెస్టు చేయడం వంటి చర్యలు తీసుకోరాదని ఏసీబీని ఆదేశించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com